Email:prajamantalu@gmail.com www.prajamantalu.com

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి : 4 సంచిక : 116

పేజీలు - 8 వెల - రూ 5:00

ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు

శుక్రవారం 20, అక్టోబర్-2023

## అందరినీ కాక పట్టాల్సిందే..?



2లో..

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri

# కరప్షన్‌కు కేరాఫ్ కాంగ్రెస్

- నమ్మి ఓటేస్తే కర్ణాటక ప్రజలను నట్టేట ముంచారు
- తెలంగాణకు కాంగ్రెస్ గాడ్సెను నమ్ముకుంది
- పదేళ్లుగా గిరిజన యూనివర్సిటీలపై రాహుల్ ఎందుకు నోరెత్తలేదు
- కాంగ్రెస్ మాటలకు బోల్తాకొట్టే వారు తెలంగాణలో లేరు
- వైఫల్యాల కాంగ్రెస్‌ను ఎవరూ విశ్వసించరు
- ట్విట్టర్ వేదికగా కాంగ్రెస్ నిప్పులు చెలరేగిన మంత్రి కెటిఆర్



హైదరాబాద్,అక్టోబర్19 : నమ్మి ఓటేసిన కర్ణాటక ప్రజలను నట్టేట ముంచి తెలంగాణలో నాటకాలకు తెరతీస్తే నమ్మేదెవరని మంత్రి కేటీఆర్ అన్నారు. కరప్షన్‌కు కేరాఫ్ కాంగ్రెస్ పార్టీ అని.. కమిషన్ల కోసం కాంట్రాక్టర్లకు నిత్యం వేధిస్తున్నారని, ఇక్కడికొచ్చి నీతి వాక్యాలు వల్లెవేస్తున్నారా అని రాహుల్ గాంధీపె ఫైర్ అయ్యారు. కాంగ్రెస్ తెలంగాణకు ఎప్పుడూ విలనేనని, గాంధీభవన్‌ను గాడ్సేకు అప్పగించినప్పుడే తెలంగాణ కాంగ్రెస్‌కు కౌంట్‌డౌన్ మొదలైందని సామాజిక మాధ్యమం ఎక్స్ (ట్విట్టర్) వేదికగా దుయ్యబట్టారు. గత పదేండ్లుగా గిరిజన యూనివర్సిటీపై రాహుల్ ఎందుకు నోరెందుకు మెదపలేదని నిలదీశారు. విభజన హామీలపై ఏనాడూ ఎన్డీఏను ప్రశ్నించని రాహుల్‌కు తెలంగాణలో పర్యటించే అర్హత లేదన్నారు. 'కాంగ్రెస్ బస్సుయాత్ర తుస్సుమనడం ఖాయం. సంక్షేమంలో స్వర్ణయుగానికి కేరాఫ్ తెలంగాణ. చీకటి పాలనకు చిరునామా కర్ణాటక. గత పదేళ్ల కాలంలో.. గిరిజన యూనివర్సిటీపై రాహుల్ ఎందుకు నోరుమెదపలేదు. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీపై మిగతా 2లో..

## కేంద్ర ప్రభుత్వోద్యోగులకు 4 శాతం డీఏ

3లో..

## రాహుల్ ఉన్న ఏకైక అర్హత వారసత్వ అర్హతే

- తెలంగాణ గురించి రాహుల్‌కు అవగాహన లేదు
- కెసిఆర్ ఆధ్వర్యంలో తెలంగాణలో స్వర్ణయుగం : మంత్రి జగదీశ్‌రెడ్డి



3లో..

## రాహుల్‌గాంధీ మాటలు విని ప్రజలు నవ్వుకుంటున్నారు



- ఎవరో రాసిన స్క్రిప్టును చదువుతున్న రాహుల్
- రేవంత్‌రెడ్డి పక్కా తెలంగాణ వ్యతిరేకి
- విభజన హామీలపై రాహుల్ ఎనాడైనా మాట్లాడారా..? : ఎంఎల్‌సి కవిత

నిజామాబాద్,అక్టోబర్19 : రాహుల్ గాంధీ మాటలు విని తెలంగాణ ప్రజలు నవ్వుకుంటున్నారని ఎమ్మెల్సీ కవిత ఎద్దేవా చేశారు. ఎవరో రాసిచ్చిన స్క్రిప్ట్‌ను రాహుల్ చదువుతున్నారని విమర్శించారు. కాళేశ్వరం, మిషన్ భగీరథ ప్రాజెక్టుల ఖర్చు రూ.లక్ష కోట్ల లోపే ఉంటుందని, అలాంటప్పుడు లక్ష కోట్ల అవినీతి జరిగిందని రాహుల్ ఎలా అంటారని ప్రశ్నించారు. ఆర్మూర్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి జీవన్ రెడ్డితో కలిసి మీడియాతో మాట్లాడారు. ఆర్మూర్ నియోజకవర్గంలో 365 రోజుల పాటు చెరువులు కళకళలాడుతున్నాయని చెప్పారు. రైతులంటే కాంగ్రెస్ పార్టీకి చిన్నచూపని విమర్శించారు. ధరణిని బంగాళాఖాతంలో పడేస్తే రైతుబంధు ఎలా వస్తుందని ప్రశ్నించారు. ఇది తెలంగాణ ద్రోహులకు తెలంగాణ ప్రేమికులకు మధ్య జరుగుతున్న యుద్ధమని చెప్పారు. రేవంత్ రెడ్డి పక్కా తెలంగాణ వ్యతిరేకి అని విమర్శించారు. ఆయన రేవంత్ రెడ్డి కాదని, రేటెంత రెడ్డి అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ శుష్క వాగ్దానాలతో ప్రజలను మోసం చేస్తున్నదని విమర్శించారు. విభజన హామీలపై కేంద్రాన్ని ఏనాటూ ప్రశ్నించలేదన్నారు. సింగరేణిని నాశనం చేసిందే కాంగ్రెస్ పార్టీ అని, తాడిచర్ల లాంటి గనులను ప్రైవేటు పరం చేసిందే కాంగ్రెస్ పార్టీ అని విమర్శించారు. కేంద్రం కోల్ బ్లాకులను వేలం వేస్తుంటే కాంగ్రెస్ చోద్యం మిగతా 2లో..

## బిజెపికి మేం బీ టీమ్ కాదు..

# రేవంత్ బిజెపి ఏజెంట్

- మీరంతా నెహ్రూ వారసత్వం నుంచా రాలేదే ఏంది?
- మీరంతా నెహ్రూ వారసత్వం నుంచా రాలేదే
- కాళేశ్వరంలో అవినీతి గురించి మీరా మాట్లాడేది
- అవినీతి నేత, గజదొంగ రేవంత ఉన్నది ఎవరి పక్కన
- తెలంగాణభవన్‌లో రాహుల్‌పై నిప్పులు చెరిగిన కెటిఆర్ మిగతా 3లో..





## తెలంగాణలో రాబోయేది

# ప్రజాప్రభుత్వం

- ఇచ్చిన హామీలన్నీ అమలు చేసే బాధ్యత నాది
- తెలంగాణ ఇచ్చి పదేళ్లయినా ప్రజలకు న్యాయం జరగలేదు
- కెసిఆర్ దొరహంకారంతో ప్రజలకు తప్పని పాట్లు
- ధరణితో ప్రజల భూములు లాగేసుకున్నారు
- కాళేవ్వరంతో అవినీతి పరాకాష్టకు చేరింది
- కెసిఆర్,మోడీ ఇద్దరూ ఒక్కటేనన్న రాహుల్
- పెద్దపల్లి సభలో కెసిఆర్ పాలనపై రాహుల్ విమర్శలు



పెద్దపల్లి,అక్టోబర్19 : తెలంగాణ ఇచ్చి పదేళ్లయినా ఇక్కడి ప్రజల్లో మార్పు రాలేదని, దొరల పాలన కారణంగానే ప్రజల స్థితిగతులు మారలేదని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శలు గుప్పించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో లక్ష కోట్ల అవినీతి జరిగిందని, ఇక్కడి భూములు ముంచి, ఇక్కడి భూములను లాక్కున్నారని మండిపడ్డారు. అయినా ఇక్కడి ప్రజలకు ఎలాంటి ప్రయోజనం కలగలేదు. ముఖ్యమంత్రికి, పెద్ద పెద్ద కాంట్రాక్టర్లకు మాత్రమే లాభం కలిగింది. ధరణి పోర్టల్‌తో పేదల భూములను సీఎం కెసిఆర్ లాకున్నారు. ధరణజతో భూముల రికార్డులు మార్చేసి ప్రజలను మోసం చేస్తున్నారని మిగతా 3లో..

## రైతులను నట్టేట


# ముంచిన కేసీఆర్

- సోనియాగాంధీ తెలంగాణ ఇవ్వకపోతే.. మీరు బిచ్చం ఎత్తుకుని బతికేవాళ్ళు
- లక్ష కోట్ల రూపాయల ఆస్తులు పోగు చేసుకున్నది కేసీఆర్ కుటుంబం
- ఏం ఇచ్చినా.. ఏం చేసినా కార్యకర్తల రుణం తీర్చుకోలేను
- టీపీసీసీ చీఫ్ రెవంత్ రెడ్డి తీవ్ర విమర్శలు



హైదరాబాద్,అక్టోబర్19 : కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మంత్రి కేటీఆర్ చేసిన విమర్శలకు టీపీసీసీ చీఫ్ రెవంత్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. కేటీఆర్ సన్నాసి.. తెలంగాణకి.. కాంగ్రెస్ కి ఏం సంబంధం ఉందని అంటున్నాడు.. సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రం ఇవ్వకపోతే.. మీరు బిచ్చం ఎత్తుకు బతికే వాళ్ళు అంటూ ఆయన మండిపడ్డారు. హైదరాబాద్ చుట్టూ లక్ష కోట్ల రూపాయల ఆస్తులు పోగు చేసుకున్నది కేసీఆర్ కుటుంబం అంటూ రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఏం ఇచ్చినా.. ఏం చేసినా కార్యకర్తల రుణం తీర్చుకోలేను అని టీపీసీసీ చీఫ్ రెవంగ్ రెడ్డి అన్నారు. రైతులను నట్టేట ముంచిన కేసీఆర్ మళ్ళీ అధికారంలోకి మిగతా 3లో..

## ప్రజానాడి





## వాస్తవాలను వక్రీకరించి

# మాట్లాడారు

- రాహుల్‌కు జ్ఞాపక శక్తి తగ్గినట్లుంది
- రాహుల్‌కు మతిమరుపు పెరిగింది
- రామప్ప అభివృద్ధి చేసింది మేమే
- రాహుల్, ప్రియాంకలు మోడీకి థ్యాంక్స్ చెప్పాలి
- బీజేపీ అధ్యక్షులు కిషన్ రెడ్డి



హైదరాబాద్,అక్టోబర్19 : రామప్ప అభివృద్ధి చేసింది మోడీ అని బీజేపీ అధ్యక్షులు కిషన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో రాహుల్, ప్రియాంక గాంధీ పర్యటిస్తున్నారు.. రామప్ప దేవాలయాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా పీఎం మోడీకి ధన్యవాదాలు తెలపాలని, రామప్ప దేవాలయాన్ని పీఎం అభివృద్ధి చేశారని మిగతా 3లో..

# డబ్బు, మద్యం ప్రవాహాన్ని అరికట్టండి

- అభ్యర్థుల ఆదాయం విపరీతంగా పెరిగింది
- రాష్ట్రంలో ఎన్నికలను ప్రహసంగా మారుస్తున్నారు
- ఎన్నికల నియమావళి సరిగ్గా పాటించడంలేదు
- ఎన్నికల నిర్వహణపై ఈసీ నిక్కచ్చిగా వ్యవహరించాలి
- కేంద్ర ఎన్నికల సంఘానికి సుప్రీం న్యాయవాదుల ఫిర్యాదు



హైదరాబాద్,అక్టోబర్19 : తెలంగాణ ఎన్నికల నిర్వహణపై కేంద్ర ఎన్నికల సంఘానికి సుప్రీంకోర్టు న్యాయవాదులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సుప్రీం కోర్టు న్యాయవాది జగన్ మాట్లాడుతూ.. తెలంగాణ ఎన్నికలకు సర్వం సిద్ధం అవుతున్న వేళ, కొన్ని విషయాల్లో కేంద్ర ఎన్నికల సంఘం నిక్కచ్చిగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేయడం జరిగింది అని ఆయన తెలిపారు. ముఖ్యంగా 2018లో పోటీ చేసిన అభ్యర్థుల ఆధాయాలు, ఈ ఐదేళ్లలో విపరీతంగా పెరిగిపోయాయని పేర్కొన్నారు. గత అఫిడవిట్, తాజాగా సమర్పించే అఫిడవిట్లను పోల్చి చూడాలి అని చెప్పామని ఆయన వెల్లడించారు. ఈ ఐదేళ్లలో ఆదాయం ఏ విధంగా పెరిగింది.. అక్రమ పద్ధతిలోనే, సరైన మార్గంలోనా అనే విషయాన్ని ముందే పరిశీలించాలి అని సుప్రీంకోర్టు లాయర్ జగన్ అన్నారు. చాలా మంది అభ్యర్థులు ఎన్నికల నియమావళి సరిగ్గా ఫాలో కావడం లేదు.. పైగా డబ్బులు, మద్యం పంచడం తెలంగాణలో నార్మల్ అయింది.. ఎన్నికలను ప్రహసంగా మారుస్తున్నారు అని ఆయన ఆరోపించారు. దయచేసి డబ్బు, మద్యం ప్రవాహాన్ని అరికట్టి ఓటర్లను ప్రభావితం చేయకుండా చూడాల్సిన బాధ్యత ఎన్నికల కమిషన్ దే.. ప్రస్తుత సమయంలో ఎన్నికల అధికారుల నిఘా చాలా కీలకం.. కేంద్ర ఎన్నికల సంఘానికి ఇచ్చిన ఫిర్యాదులోని అంశాలు.. ఓట్ల కోసం ప్రకటనలు చేసే పత్రికలు, టీవీల్లోనే క్రిమినల్ కేసులపై కూడా ప్రకటనలు ఇవ్వాలి అని సుప్రీంకోర్టు న్యాయవాది జగన్ డిమాండ్ చేశారు. మిగతా 3లో..

# అందరినీ కాక పట్టాల్సిందే..?

## గొర్ల కాపరి ముచ్చటించిన మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి



నిర్మల్,అక్టోబర్19 : ఎన్నికల సమయంలో పోటీ చేసే అభ్యర్థులను ఎవరినీ వదలిపెట్టరు. ఓట్లను అభ్యర్థించేందుకు నానా తంటాలు పడుతుంటారు. ఈ నేపథ్యంలో మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్మల్ నియోజకవర్గంలో మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి విస్తృతంగా పర్యటిస్తున్నారు. మామడ మండల వాస్తవాపూర్‌లో ప్రచారానికి వెళ్తుండగా మార్గమధ్యలో గొర్ల మందతో వెళ్తున్న గొర్ల కాపరి మంత్రికి కనిపించారు. వెంటనే కాన్వాయ్‌ని ఆపి గొర్ల కాపరి మహేష్‌తో ముచ్చటించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ఎలా ఉన్నాయి? గొల్ల, కురుమలను ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సబ్సిడీ గొర్రెల పంపిణీ పథకం ద్వారా గొర్లు తీసుకున్నావా? అని మహేష్ ను అడిగి తెలుసుకున్నారు. తెలంగాణ వచ్చినంకా అన్ని కులాల వారికి మంచి లాభం జరుగుతుంది. ఎన్నో కుటుంబాలు గొర్రెలను నమ్ముకుని బతుకుతున్నాయి. మాలాంటోళ్లకు సీఎం కేసీఆర్ సబ్సిడీపై గొర్రెలను పంపిణీ చేస్తూ ఆదుకుంటున్నారు. నాకు కూడా గొర్రెలు వచ్చాయి. తాతముత్తాతల కాలం నుంచే మా కుటుంబం గొర్రెలను మేపుతూ బతుకుతుంది. మాకు మంచి చేస్తున్న కేసీఆర్‌సార్‌కే అండగా ఉంటామని మహేష్ సమాధానం ఇచ్చారు.

# కాంగ్రెస్ మాటలు నమ్మి మోసపోవద్దు : తలసాని శ్రీనివాస్‌యాదవ్



హైదరాబాద్,అక్టోబర్19 : కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో యాభై ఏండ్లు అధికారంలో ఉండి ఏం చేసిందో చెప్పాలి. ఎన్నికలు వచ్చినప్పుడే కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు ప్రజలు గుర్తుకొస్తారని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ విమర్శించారు. గురువారం సనత్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని మొండా మార్కెట్ డివిజన్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మంత్రి ప్రచారానికి స్థానిక ప్రజలు మంగళహారతులు, డప్పు చప్పుళ్లు, బతుకమ్మలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ..గతంలో ఎలాంటి అభివృద్ధి చేయలేదు. 50 సంవత్సరాలలో జరగని అభివృద్ధిని తొమ్మిదిన్నర సంవత్సరాలలో చేసి చూపెట్టామన్నారు. ప్రజల కష్టాల సుఖాల్లో పాలు పంచుకోని కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ఎన్నికల సమయంలో మాయమాటలతో మన మధ్యకు వస్తున్నారు. అలాంటి వారి మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. బీఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. అభివృద్ధిని చూసి ఆశీర్వదించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాహుల్‌గాంధీపై ఫ్లెక్సీల కలకలం

## జగిత్యాలలో 75 ఏండ్లలో బిసి అభ్యర్థిని సిఎం చేయటానికి కరువ్వయారా అని నిలదీత

జగిత్యాల,అక్టోబర్19 : జగిత్యాల జిల్లా కేంద్రంలో ఫ్లెక్సీలు కలకలం రేపాయి. రాష్ట్రంలో బస్సు యాత్ర చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకులు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీకి వ్యతిరేకంగా జగిత్యాల పట్టణంలో ఫ్లెక్సీలు వెలిశాయి. 75 ఏండ్లలో సీఎంను చేయడానికి కాంగ్రెస్‌కు బీసీ అభ్యర్థి కరువయ్యాడా అంటూ బీసీ సంఘాల ఐక్య వేదిక పేరుతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. బీసీలను కరివేపాకులా వాడుకుంటారా అని అందులో నిలదీశారు. ఇరువు అగ్రనేతలు శుక్రవారం జగిత్యాల జిల్లాలో పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో గుర్తుతెలియని వక్తులు పట్టణ వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు.

# హ్యాట్రిక్ సిఎంగా కెసిఆర్ కావటం ఖాయం : దానం నాగేందర్



హైదరాబాద్,అక్టోబర్19 : తెలంగాణలో రాబోయే రోజుల్లో సీఎం కేసీఆర్ నాయకత్వంలో మళ్లీ ప్రభుత్వం ఏర్పడుతుందని, సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ కొట్టాలని అమ్మవారిని వేడుకున్నానని ఎమ్మెల్యే దానం నాగేందం తెలిపారు. దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పంజాగుట్టలోని దుర్గా భవాన్ని ఆలయాన్ని గురువారం ఆయన సందర్శించారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో పేద ప్రజల ప్రభుత్వం మళ్లీ వస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కేసీఆర్‌పై ప్రజలు, భగవంతుడి ఆశీర్వాదం ఉంటుందని ఆశిస్తున్నట్లు చెప్పారు. ఆలయంలో కొలువుదీరిన పంచముఖ లక్ష్మీగణపతికి ఎమ్మెల్యే దానం పూజలు చేశారు. బుధవారం లక్ష్మీదేవి అవతారంలో అమ్మవారు దర్శనం ఇచ్చారు. ఆలయ పూజారి మల్లాది ప్రసాద్ గారు ఎమ్మెల్యేకు శాలువా కప్పి సన్మానించారు.

# ఎసిబికి చిక్కిన జయశంకర్ భూపాలపల్లి జిల్లా పరిశ్రమల అధికారి



జయశంకర్ భూపాలపల్లి,అక్టోబర్19 :జయశంకర్ భూపాలపల్లి జిల్లా పరిశ్రమల అధికారి గంగాధర శ్రీనివాస్ లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డాడు. ములుగు జిల్లా మల్లంపల్లికి చెందిన గుగులోతు లచ్చిరాం గత సంవత్సరం అశోక్ లేలాండ్ వాహనాన్ని రూ. 53 లక్షలకు జిల్లా పరిశ్రమల శాఖ ద్వారా కొనుగోలు చేశారు. ఇందుకు సంబంధించి సబ్సిడీ కోసం జిల్లా పరిశ్రమల శాఖలో దరఖాస్తు చేసుకున్నాడు. ఈ క్రమంలో జిల్లా పరిశ్రమల అధికారి శ్రీనివాస్ లచ్చిరాం నుంచి మొదట రూ. 50 వేలు తీసుకున్నాడు. అనంతరం మళ్లీ రూ. 60,000 కావాలని డిమాండ్ చేయడంతో లచ్చిరం వరంగల్‌లోని ఏసీబీ కార్యాలయంలో సంప్రదించారు. దీంతో లచ్చిరం గురువారం రూ. 15000 జిల్లా పరిశ్రమల అధికారి శ్రీనివాస్‌కు లంచంగా ఇస్తుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. అతన్ని హైదరాబాద్‌లోని ఏసీబీ కోర్టులో హాజరు పరచనున్నట్లు ఏసీబీ డీఎస్పీ సాంబయ్య తెలిపారు.

# బీఆర్ఎస్‌లో చేరనున్న జిట్టా బాలకృష్ణా రెడ్డి

## నేడు హరీశ్‌రావు, కేటీఆర్ సమక్షంలో చేరే అవకాశం

హైదరాబాద్,అక్టోబర్19 : తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. ఆ పార్టీ నాయకులు జిట్టా బాలకృష్ణా రెడ్డి శుక్రవారం బీఆర్ఎస్ పార్టీలో చేరనున్నారు. మంత్రులు హరీశ్‌రావు, కేటీఆర్ సమక్షంలో బాలకృష్ణారెడ్డితో పాటు ఆయన అనుచరులు గులాబీ కండువా కప్పుకోనున్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో రేపు ఉదయం 11 గంటలకు జరగనుంది. హైదరాబాద్‌లో మంత్రులు హరీశ్‌రావు, కేటీఆర్‌తో కాంగ్రెస్ నేత జిట్టా బాలకృష్ణా రెడ్డి గురువారం ఉదయం భేటీ అయిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా ప్రస్తుత రాజకీయ పరిణామాలపై చర్చించారు.

# కేంద్ర ప్రభుత్వోద్యోగులకు 4 శాతం డీఏ




న్యూఢిల్లీ, అక్టోబర్ 19 : పండుగ సీజన్‌లో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు తీపి కబురు. ఉద్యోగులకు డీఏ, పెన్షనర్లకు డీఆర్‌ను 4 శాతం పెంచుతూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. దీంతో ఉద్యోగులకు డీఏ వారి మూలవేతనంలో 46 శాతానికి చేరింది. అలాగే నాన్ గెజిటెడ్ రైల్వే ఉద్యోగులకు 78 రోజుల వేతనాన్ని బోనస్‌గా ప్రకటించింది. ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలో జరిగిన కేంద్ర కేబినెట్ సమా వేశంలో ఈ మేరకు పలు నిర్ణయాలు తీసుకున్నారు. డీఏ, డీఆర్ పెంపుతో 48.67 లక్షల మంది కేంద్ర ప్రభుత్వోద్యోగులు, 67.95 లక్షల మంది పెన్షనర్లు లబ్ది పొందుతారని ఆయన తెలిపారు. వీటి తో ఖజానాపై రూ.2,857 కోట్ల భారం పడనుంది. డీఏ పెంపు 2023 జూలై 1 నుంచి వర్తిస్తుంది. గత మార్చి, 2022 సెప్టెంబర్‌లో డీఏ, డీఆర్ 4 శాతం మేరకు పెరిగాయి. ఇక బోనస్ పెంపుతో లోకో పైలట్లు, గార్డులు, స్టేషన్ మాస్టర్లు, సూపర్‌వైజర్లు, టెక్నీషియన్లు, పాయింట్స్ మెన్, ఇతర గ్రూప్- సి సిబ్బంది సహా 11.07 లక్షల మంది రైల్వే ఉద్యోగులు లబ్ది పొంద నున్నారు. దీని ద్వారా రైల్వేలపై రూ.1,969 కోట్ల ఆర్థిక భారం పడనుంది. మరోవైపు చక్కెర ఎగుమతులపై నిషేధాన్ని అక్టోబర్ నెలాఖరును దాటి నిరవధికంగా కేంద్రం పొడిగించింది. భారత్ ప్రపంచంలో అతి పెద్ద చక్కెర తయా రీదారు. రెండో అతి పెద్ద ఎగుమతిదారు. 2024-25 రబీ మార్కెటింగ్ సీజన్‌కు సంబంధించి గోధుమ లకు మద్దతు ధరను మరో రూ.150 మేర పెంచుతూ కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం క్వింటాల్‌కు మద్దతు ధర రూ.2,125గా ఉంది. దీన్ని రూ.2,275కు పెంచినట్లుగా కేంద్రం ప్రకటించింది. కేంద్రంలో మోడీ ప్రభుత్వం 2014లో అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ స్థాయిలో మద్దతు ధరను పెంచడం ఇదే తొలిసారి. ప్రధాని మోడీ అధ్యక్షతన జరిగిన ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ సమావేశంలో గోధుమలు సహా బార్లీ, ఎర్రపప్పు, శనగలు, కుసుమ, ఆవాల మద్దతు ధరలను పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. ఎర్రపప్పు (మసూర్) ధర రూ.425 మేర పెంచడంతో క్వింటాల్ ధర రూ.6,425కి చేరింది. ఆవాలకు కనీస మద్దతు ధరను రూ.200 పెంచడంతో అది రూ.5,650కి చేరుకుంది. కుసుమలు క్వింటాల్ రూ.5,650గా ఉండగా, రూ.150 చొప్పున పెంచడం తో రూ.5,800లకు చేరింది. బార్లీ మద్దతు ధరను రూ.115 మేర పెంచడంతో ధర 1,735 నుంచి రూ.1,850కి చేరింది. శనగల కనీస మద్దతు ధరను రూ.150 మేర పెంచారు. దీని ధర క్వింటాల్‌కు రూ.5,335 నుంచి రూ.5,440కి చేరింది.

# అదానీపై ఆరోపణాస్త్రాలు సంధించిన రాహుల్



న్యూఢిల్లీ, అక్టోబర్ 19 : అదానీ గ్రూప్ మీద కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ మరోసారి ఆరోపణలు ఎక్కుపెట్టారు. బొగ్గు దిగుమతులను విపరీతంగా పెంచి చూపడం ద్వారా ప్రజల నుంచి అదానీ గ్రూప్ ఏకంగా రూ.12 వేల కోట్లు దోచుకుందని తాజాగా ఆరోపించారు. ఈ మేరకు పలు మీడియా రిపోర్టులను విలేకరుల ముందు ప్రదర్శించారు. ప్రధాని నరేంద్ర మోడీ దీనిపై తక్షణం విచారణకు ఆదేశించి తన నిర్దోష్టిత్వాన్ని రుజువు చేసుకోవాలని సవాల్ విసిరారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో నెగ్గి కాంగ్రెస్ అధికారంలోకి ఈ ఉదంతంపై సమగ్ర విచారణకు ఆదేశిస్తుందని ప్రకటిం చారు. దీనిపై మోడీ మౌనమెందుకని ప్రశ్నించారు. విచారణకు ఆదేశించి తన విశ్వసనీయతను నిరూపించుకోవచ్చు కదా అని నిలదీశారు. 'అదానీ ఇండొనేసియాలో కొనుగోలుచేసిన బొగ్గు ధర భారత్‌కు వచ్చేసరికి రెట్టింపు అవుతోంది! ఈ అడ్డగోలు పెంపు కారణంగా భారత్‌లో కరెంట్ చార్జీలు పెరిగాయి. వినియోగదారుల జేబుకు చిల్లు పడుతోంది. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలపై సబ్సిడీ భారం పెరిగింది' అని రాహుల్ ఆరోపించారు. ఇలాంటివి ఇంకే దేశంలో జరిగినా ప్రభుత్వాలే పడిపోయే వని ఆయన వ్యాఖ్యానించారు. కానీ మన దగ్గర ఇంత జరిగినా కనీస చర్యలు లేదని ఆరోపించారు. .'ఒకే ఒక్క వ్యక్తి చేస్తున్న ఈ దారుణ దోపిడీని ప్రధాని చూసీచూడనట్టు పోతున్నారు. ఆయనను పదేపదే కాపాడుతున్నారు' అని రాహుల్ మండిపడ్డారు. మరోవైపు, గాందీల కుటుంబమే అవినీతిలో కూరుకుపోయిందని బీజేపీ విమర్శించింది. వారిపై అవినీతి కేసులున్నాయని బీజేపీ అధికార ప్రతినిధి గౌరవ్ అన్నారు. అదానీ అంశం సుప్రీంకోర్టులో ఉన్నా రాహుల్ ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారంటే ఆయనకు కోర్టు మీద గౌరవం లేదని స్పష్టమ వుతోందన్నారు. 'రాహులే నేషనల్ హెరాల్డ్ కేసులో బెయిల్ మీద ఉన్నారు. వారిది ప్రపంచంలో కెల్లా అత్యంత అవినీతిమయమైన కుటుంబం' అంటూ మండిపడ్డారు.

# రాహుల్‌గాంధీ మాటలు విని ప్రజలునవ్వు కుంటున్నారు

(మొదటిపేజీ తరువాయి)

చూసిందన్నారు. కుటుంబ రాజకీయాల గురించి ప్రియాంక గాంధీ మాట్లాడటం పెద్ద జోక్ అంటూ మీడియా ప్రతినిధి అడిగిన ప్రశ్నకు బదులిచ్చారు. మోతీలాల్ కొడుకు నెహ్రూ.. జవహర్‌లాల్ కూతురు ఇందిరా.. ఆమె కొడుకు రాజీవ్.. ఆయన కూతురు ప్రియాంక అని విమర్శించారు.

# రేవంత్‌రెడ్డిపై ఈడికి ఫిర్యాదు చేస్తాం

హైదరాబాద్,అక్టోబర్19 : టీ పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి కాంగ్రెస్ టికెట్లను కోట్ల రూపాయలకు అమ్ముకున్నారని గద్వాల్ కాంగ్రెస్ నేత కురువ విజయ్ కుమార్ ఈడీకి ఫిర్యాదు చేశారు. టికెట్లు అమ్ముకున్న డబ్బులతో మనీ ల్యాండరింగ్ జరిగిందని ఫిర్యాదులో పేర్కొన్నారు విజయ్ కుమార్. రేవంత్ రెడ్డిపై సమగ్ర విచారణ జరపాలని ఈడీకి విజ్ఞప్తి చేశారు. ఇతర పార్టీల నుంచి వచ్చిన వారితో రాత్రికి రాత్రి బేరం కుదు ర్చుకొని కాంగ్రెస్ పార్టీ టికెట్ల కేటాయింపులో రేవంత్ రెడ్డి కోట్లాది రూపాయలు తీసుకున్నాడని విజయ్ కుమార్ ఆరోపించారు. ఈ సందర్భంగా వెంటనే విచారణ జరిపించాలంటూ హైదరాబాద్‌లోని ఈడీ జాయింట్ డైరెక్టర్‌కు సాక్షాలతో సహా ఫిర్యాదు చేశారు. గద్వాల చెందిన కురువ విజయ్ కుమార్, బహుదూర్ పురా నియోజకవర్గానికి చెందిన ఖాలిమ్ బాబాలతో పాటు కాంగ్రెస్ పార్టీ బహిష్కృత నేతలు కూడా రేవంత్‌పై ఫిర్యాదు చేసిన వారిలో ఉన్నారు.

# కరప్షన్‌కు కేరాఫ్ కాంగ్రెస్



(మొదటిపేజీ తరువాయి)

ఒక్కసారైనా ఎందుకు బీజేపీని నిలదీయలేదు. విభజన హామీలపై ఏనాడూ ఎన్డీఏను ప్రశ్నించని రాహుల్‌కు తెలంగాణలో పర్యటించే అర్హత లేదు. కర్ణాటకలో ప్రజలకిచ్చిన హామీలన్నీ వందరోజుల్లోనే బొందపెట్టిన పార్టీ మీది. మ్యానిఫెస్టోలో ఇవ్వని హామీలను కూడా నెరవేర్చిన ప్రభుత్వం మాది. కర్ణాటకలో రైతులకు ఐదుగంటల కరెంట్ కూడాఇవ్వలేమని చేతులెత్తేసిన చేతకాని దద్దమ్మలు మీరు. రైతులకు 24 గంటలు నిరంతర ఉచిత విద్యుత్ అందిస్తూ.. తెలంగాణలో సాగును సంబురంగా మార్చిన పాలన మాది. నమ్మి ఓటేసిన కర్ణాటక ప్రజలను నట్టేట ముంచి తెలంగాణలో నాటకాలకు తెరతీస్తే నమ్మేదెవరు..కరప్షన్ కు కేరాఫ్ కాంగ్రెస్. కమిషన్ల కోసం కాంట్రాక్టర్లకు నిత్యం వేధింపులు. ఇక్కడికొచ్చి నీతి వాక్యాలా??. దశాబ్దాలుగా పోడుభూముల సమస్యను కోల్డ్ స్టోరేజీలో పెట్టింది మీరు. ఏకంగా 4.50 లక్షల ఎకరాల భూములు పంచి అడవిబిడ్డలకు పట్టాభిషేకం చేసిన ప్రభుత్వం మాది. శ్రీకాంతాచారిని బలితీసుకున్న కాంగ్రెస్‌కు ఆ అమరుడి పేరెత్తే హక్కు లేదు. తెలంగాణ ఏర్పాటులో పదేళ్ల జాప్యమే వందల మంది బలిదానాలకు కారణం. నిన్నఅయినా.. నేడు అయినా.. రేపు అయినా.. తెలంగాణకు నంబర్ వన్ విలన్ కాంగ్రెస్. గాంధీభవన్‌ను గాడ్సేకు అప్పగించిన నాడే.. తెలంగాణ కాంగ్రెస్‌కు కౌంట్‌డౌన్ మొదలైంది. ల్యాండ్ మాఫియాకు కేరాఫ్ మీ పీసీసీ చీఫ్. టిక్కెట్ల కోసం కోట్ల సొమ్ముతోపాటు భూములు రాయించుకుంటున్న రాబందు.. రేవంతు..రిమోట్ పాలన గురించి మీరా మాట్లాడేది..??, రిమోట్ కంట్రోల్ పాలనకు కేరాఫ్ మీ టెన్ జనపథ్.. మా ప్రభుత్వ రిమోట్ తెలంగాణ ప్రజల చేతిలో పదిలంగా ఉంది.. మీ గాంధీభవన్ రిమోటే గాడ్సే చేతిలో మాడి మసైపోతోంది. మూడు రోజుల పర్యటన చేసినా మూడు వందల రోజులు ముక్కు నేలకు రాసినా.. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ ను నమ్మరు. వైఫల్యాల కాంగ్రెస్‌ను ఎప్పటికీ విశ్వసించరు' అని మంత్రి కేటీఆర్ ట్వీట్ చేశారు.

# రైతులను నట్టేట ముంచిన కేసీఆర్



రావాలని చూస్తున్నారు.. 60 ఏండ్లు దేశాన్ని ఏలిన గాంధీ కుటుంబానికి ఇల్లు లేదు.. కానీ పదేళ్లు ప్రభుత్వంలో ఉండి వందల ఎకరాలు కొన్నది మీరు.. వంద ఎకరాలు.. ఫామ్ హౌస్ కట్టుకున్నది నువ్వు.. కేటీఆర్ అంత బలుపు పనికి రాదు అంటూ ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీని నువ్వేవరు అని అడిగేంత బలుపు అవసరమా.. రాహుల్ గాంధీ కాలి గోటికి కూడా సరిపోవు కేటీఆర్ అంటూ రేవంత్ రెడ్డి మండిపడ్డారు. ఇంత బలుపు ఉన్న నాయకులు అవసరమా? మనకు అని రేవంత్ రెడ్డి అడిగారు. రాష్ట్రంలో సన్యాసి ప్రభుత్వం ఉంది.. రైతులను కేసీఆర్ నట్టేట ముంచారని అన్నారు. తెలంగాణ రాష్టం ఇచ్చింది. రాహుల్ గాంధీ ఎవరు అని అడుగుతున్నారు సన్యాసులు.. రాహుల్ కుటుంబం దేశం కోసం ప్రాణ త్యాగం చేసింది.. 10 ఏళ్ల ముఖ్యమంత్రిగా ఉండి.. రాష్ట్రాన్ని కొల్లగొట్టారు.. మీకు రాహుల్ ఎవరు అనే అర్హత ఎక్కడిది అని రేవంత్ రెడ్డి మండిపడ్డారు.

# తెలంగాణ రాక ముందు.. వచ్చినంక ఎలా ఉందో ప్రజలకు తెలుసు



బిఆర్ఎస్ గెలిచాక హామీలన్నీ అమలు చేస్తాం

మేనిఫెస్టో నిరుపేదలకు వరం : మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి

నిర్మల్, అక్టోబర్19 : సీఎం కేసీఆర్ సారథ్యంలోని బీఆర్ఎస్ సర్కార్ తోనే అభివృద్ధి సాధ్యమని, మూడవ సారి బీఆర్ఎస్‌కే పట్టం కట్టాలని అటవీ, పర్యావరణ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డిఅన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మామడ మండలం వాస్తవాపూర్ గ్రామానికి వచ్చిన మంత్రికి అపూర్వ స్వాగతం లభించింది. గుస్సాడీ నృత్యంతో, మంగళహారతులతో, బతుకమ్మ ఆటపాటలతో మహిళలు మంత్రికి స్వాగతం పలికారు. వృద్ధులు, యువ ఓటర్లను కలుస్తూ..అభివృద్ధి ఆగవద్దు, సంక్షేమ పథకాలు కొనసాగాలంటే.. బీఆర్ఎస్ పార్టీకే ఓటు వేయాలని అభ్యర్థించారు. ఇటీవల ప్రవేశపెట్టిన బీఆర్ఎస్ మేనిఫెస్టో నిరుపేదలకు వరంగా ఉందన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీలన్ని నెరవేరుస్తామని మాటిచ్చారు. అంతకుముందు వాస్తవపూర్ అంజనేయ స్వామిని దర్శించుకుని మంత్రి పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాక ముందు మన బతుకులు ఎట్లుండే.. తెలంగాణ వచ్చినంకా మన బతుకులు ఎట్ల బాగుపడ్డాయో మనమ కళ్ల ముందు కనపడుతున్నది. వాస్తవాపూర్‌కు 25 ఏండ్ల క్రితం వరకు రోడ్ లేకుండే గతంలోనే ఈ ఊరికి రహదారి సౌకర్యం కల్పించాం. ప్రధాన రహదారి నుంచి ఇక్కడికి మూడు నిమిషాల్లోనే వస్తున్నం. గిరిజనులు కల్మషం లేని మనుషులు, కోపతాపాలు ఉండవు. ఎన్నికల సమయంలో మీ ఊరికి వచ్చి మీ ఆశీర్వాదం తీసుకోవడం అనవాయితీగా మారింది. అందుకే మీ ఆశీర్వాదం కోసం మీ ఊరికి వచ్చిన అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు వేసి ఆశీర్వదించండి. ఎల్లవేళలా మీకు అండగా ఉంటానని హామీనిచ్చారు. గిరిజనులు, ఆదివాసీల కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో చేసిందని తెలిపారు. బీఆర్ఎస్ తోనే మరింత అభివృద్ధి సాధ్యమని, అందుకే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ కు ఓటు వేయాలని అభ్యర్థించారు.

# రాహుల్ ఉన్న ఏకైక అర్హత వారసత్వ అర్హతే

- తెలంగాణ గురించి రాహుల్‌కు అవగాహన లేదు
- కెసిఆర్ ఆధ్వర్యంలో తెలంగాణలో స్వర్ణయుగం : మంత్రి జగదీశ్‌రెడ్డి

సూర్యాపేట,అక్టోబర్19 : ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ అసలు అధ్యక్షుడు ఖర్గేను మూలన పడేసిన గాంధీ కుటుంబం కుటుంబ పాలన గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని విద్యుత్ శాఖ మంత్రి జగదీష్ రెడ్డి ఎద్దేవా చేశారు. గురువారం జిల్లా పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడిన మంత్రి నిన్న రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.రాహుల్‌కు ఉన్న ఏకైక అర్హత వారసత్వ అర్హతనే అని పేర్కొన్నారు. కుంభకోణాలకు, అవినీతికి కేరాఫ్ అడ్రస్ కాంగ్రెస్ పార్టీ అని ఆరోపించారు. రాహుల్ గాంధీ మాటలు విని తెలంగాణ ప్రజలు నవ్వుకుంటున్నారన్నారు. పగలు దొంగతనం చేస్తూ దొరికిపోయిన పగటి దొంగ రాసిచ్చిన స్క్రిప్ట్‌ను రాహుల్ చదువుతున్నారని విమర్శించారు. కాళేశ్వరం, మిషన్ భగీరథ ప్రాజెక్టుల ఖర్చు రూ.లక్ష కోట్ల లోపే ఉంటుందని, అలాంటప్పుడు లక్ష కోట్ల అవినీతి జరిగిందని రాహుల్ ఎలా అంటారని ప్రశ్నించారు. ఇంత అవినీతి జరిగితే ఎందుకు ఫిర్యాదు చేయలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ బస్సుయాత్ర తుస్సుమనడం ఖాయం అన్నారు. సంక్షేమంలో స్వర్ణయుగానికి కేరాఫ్ తెలంగాణ అన్నారు. మోదీ దయా దాక్షిణ్యాల మీద బతుకుంది గాంధీ కుటుంబం అన్నారు. బోఫోర్స్ కేసులో పీకలలోతు కూరుకు పోయిన చరిత్ర గాంధీ కుటుంబానిదని పేర్కొన్నారు. తెలంగాణలో బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం ఖాయం అన్నారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో రైతులకు ఐదుగంటల కరెంట్, రైతులు పండించిన ధాన్యం కూడా కొనలేమని చేతులెత్తేసిన చేతకాని దద్దమ్మ ప్రభుత్వం కాంగ్రెస్ కాంగ్రెస్ ప్రభుత్వం అని ఫైర్ అయ్యారు. ఈ సమావేశంలో ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గోపాల వెంకటనారాయణ గౌడ్, జిల్లా గ్రంథాల చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్టా కిశోర్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఒంటెద్దు నరసింహారెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు సవరాల సత్యనారాయణ, గండూరి ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ పర్యటనలో కొండా సురేఖకు తీవ్ర గాయాలు

### ర్యాలీలో స్కూటీ అదుపుతప్పి కిందపడ్డ కొండా సురేఖ

హైదరాబాద్,అక్టోబర్19 : మాజీ మంత్రి కొండా సురేఖ రాహుల్ గాంధీ పర్యటనలో తీవ్ర గాయాలపాలయ్యారు. పెద్ద ప్రమాదం తప్పి ఆసుపత్రిలో గాయాలతో చికిత్స పొందుతున్నారు. పెద్ద ప్రమాదం తప్పి ఆసుపత్రిలో గాయాలతో చికిత్స పొందుతున్నారు. ఈ ప్రమాదం జయశంకర్ భూపాలపల్లిలో జరిగింది. బుధవారం రాత్రి ములుగు నుండి భూపాలపల్లికి చేరుకున్న రాహుల్ గాంధీ భూపాలపల్లి సమీపంలోని జెన్కో గెస్ట్ హౌస్ లో బస చేశారు. గురువారం ఉదయం అక్కడి నుండే భారీ బైక్ ర్యాలీ ద్వారా భూపాలపల్లి మీదుగా కాటారంకు బయలుదేరారు. ఈ ర్యాలీలో సాధారణ కార్యకర్తలతో పాటు పలువురు ముఖ్య నేతలు కూడా పాల్గొన్నారు. అయితే కుండా సురేఖ కూడా ఓ స్కూటీ నడుపుతూ రాహుల్ గాంధీ బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. భూపాలపల్లి నుండి స్కూటీ నడుపుతూ బైక్ ర్యాలీలో పాల్గొన్న కొండా సురేఖ.. మేడిపల్లి సమీపంలోకి చేరుకోగానే ప్రమాదానికి గురయ్యారు.. స్కూటీ అదుపుతప్పి కింద పడడంతో కొండా సురేఖ కు తీవ్ర గాయాలయ్యాయి. అయితే హెల్మెట్ లేకుండా బైక్ నడపడంతో తలకు, మొఖానికి.. రెండు చేతులకు, కాలికి గాయాలయ్యాయి.. అమే అంగరక్షకులు, తోటి కార్యకర్తలు గమనించి ఓ వాహనంలో సురేఖ ను ఆస్పత్రికి తరలించారు.. ప్రాథమిక చికిత్స అనంతరం హనుమకొండలోని ఓ ప్రైవేట్ ఆసపత్రికి తరలించారు. అయితే, ఎన్నికల కు సర్వం సిద్దమవుతున్న వేల కొండా సురేఖ ఇలాంటి ప్రమాదానికి గురి కావడం కొండా దంపతులకు తీవ్రనష్టం గా బావిస్తున్నారు. తన సతీమణి గాయాలతో చికిత్స పొందుతుండడం చూసి భర్త మాజీ కొండా మురళి తీవ్ర భావోద్వగానికి లోనయ్యారు. కొండా సురేఖ అభిమానులు, అనుచరులు, పార్టీ శ్రేణులు తీవ్ర ఆందళన చెందుతున్నారు.

## నేడు తొలి ర్యాపిడ్ ఎక్స్ రైలును ప్రారంభించనున్న ప్రధాని

న్యూఢిల్లీ,అక్టోబర్19 : భారతీయ రైల్వే చరిత్రలో మరో అరుదైన ఘట్టానికి నాంది పడనుంది. దేశంలోనే తొలి ర్యాపిడ్ ఎక్స్ రైలు ప్రారంభం కానుంది. ఈ హైస్పీడ్ ప్రాంతీయ రైలును శుక్రవారం ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించనున్నారు. ఈ తొలి ప్రాంతీయ హైస్పీడ్ రైలు గంటకు 160 కి.మీల వేగంతో దూసుకుపోతుంది. ఢిల్లీ-ఘజియాబాద్ రీజినల్ ర్యాపిడ్ ట్రాన్సిట్ సిస్టమ్ కారిడార్‌లో సాహిబాబాద్-దుహై డిపో మధ్య ఈ రైలు ప్రయాణించనుంది. అక్టోబర్ 20వ తేదీన ప్రధాని ఈ రైలును ప్రారంభిస్తుండగా, అక్టోబర్ 21వ తేదీ నుంచి ప్రయాణికులకు సేవలు అందుబాటులోకి రానున్నాయి. సాహిబాబాద్, దుహై డిపోల మధ్య ఉన్న 17 కి.మీల మార్గంలో ఈ ప్రాంతీయ హైస్పీడ్ రైలు ప్రయాణిస్తుంది. ఈ రైలు సాహిబాబాద్, ఘజియాబాద్, గుల్దర్, దుహై, దుహై డిపోల మీదుగా ప్రయాణిస్తుంది. అత్యాధునిక ఫీచర్లతో ఈ రైలును ప్రయాణి కులకు అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ రైళ్లు పూర్తిగా ఎయిర్ కండిషన్డ్‌తో రూపొందించారు. సీసీటీవీ కెమెరాలు, మర్జెన్సీ డోర్ ఓపెనింగ్ మెకానిజం, మొబైల్ ఛార్జింగ్ పాయింట్, మెట్రో విధంగా రూట్ మ్యాప్‌లు, హీటింగ్ వెంటిలేషన్, ఎయిర్ కండిషనింగ్ సిస్టమ్‌తో పాటు మరెన్నో అత్యాధునిక ఫీచర్లు అందుబాటులో ఉన్నాయి. ఉదయం 6 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు ఈ రైలు సర్వీసులు ఉంటాయి. ప్రతీ 15 నిమిషాలకు ఒక రైలు అందుబాటులో ఉంటుంది. ప్రతీ రైలులో మొత్తం 6 కోచ్‌లు ఉంటాయి. ఈ రైలులో ఒకేసారి కూర్చొని, నిలబడి మొత్తం 1700 మంది ప్రయాణించచ్చు. స్టాండర్డ్ కోచ్‌లో మినిమం టికెట్ ధర రూ. 20, గరిష్ట ధర రూ. 50గా నిర్ణయించారు. ఇక ప్రీమియం కోచ్‌లో మినిమం ధర రూ. 40, మ్యాగ్జిమం ధర రూ. 100గా నిర్ణయించారు. స్టాండర్డ్ కోచ్‌లో మొత్తం 72 సీట్లు, ప్రీమియం కోచ్‌లో 62 సీట్లు ఉంటాయి. ప్రతీ రైలులో మహిళలకు ప్రత్యేకంగా ఒక కోచ్‌ను ఏర్పాటు చేశారు.

## ఇరాన్ యువతి మహ్సా అమినికి ఈయూ ప్రతిష్టాత్మక అవార్డు

న్యూఢిల్లీ,అక్టోబర్19 : మహ్సా అమిని.. ఈ ఒక్క పేరు యావత్ ఇరాన్ దేశాన్ని ఓ కుదుపు కుదిపేసింది. మతరాజ్యంగా ఉన్న ఇరాన్ దేశంలో మహిళలు రోడ్డెక్కి పోరాడారు. హిజాబ్‌కి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఆందోళన, నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. తాజాగా యురోపియన్ యూనియన్(ఈయూ)కి సంబంధించిన ప్రతిష్టాత్మక మానవహక్కుల బహుమతిని 'సఖరోవ్' ప్రైజ్‌ని ప్రధానం చేసింది. సోవియట్ అసమ్మతివాది ఆండ్రీ సఖారోవ్ పేరు మీద ఈయూ ఈ అవార్డును 1988లో మానవహక్కులు, స్వేచ్చను రక్షించే వ్యక్తలుకు అందిస్తోంది. గతేడాది ఖుర్దిష్ యువతి 22 ఏళ్ల మహ్సా అమిని పోలీస్ కస్టడీలో మరణించింది. హిజాబ్ ధరించలేదనే ఆరోపణలపై అక్కడి మోరాలిటీ పోలీసులు మహ్సా అమినిని అరెస్ట్ చేసి, కొట్టారు. దీంతో ఆమె కస్టడీలోనే మరణించారు. ఆమె మరణంతో యావత్ ఇరాన్ ఒక్కసారిగా భగ్గుమంది. ఇరాన్‌లోని అయతుల్లా అలీ ఖమేని ప్రభుత్వం ప్రజల నుంచి తీవ్ర నిరసనను ఎదుర్కొంది. అక్కడి యువత, ముఖ్యంగా మహిళలు పెద్ద ఎత్తున హిజాబ్ వ్యతిరేక ఆందోళనల్లో పాల్గొన్నారు. మహిళలు జుట్టు కత్తరించుకుని, హిజాబ్ విసిరేస్తూ ఆందోళనలు చేశారు. ఈ ఆందోళనల నేపథ్యంలో ఇరాన్ లో పెద్ద ఎత్తున హింస చెలరేగింది. ఇటు ప్రభుత్వ భద్రతా సిబ్బంది, సాధారణ ప్రజలు మరణించారు. అయితే ఈ నిరసనలను అక్కడి మతఛాందసవాద ప్రభుత్వం అణిచివేసింది. ఈ అల్లర్లకు పాల్పడిన కొంతమంది వ్యక్తుల్ని ఉరితీసింది. ఇటీవల అమిని మృతికి వ్యతిరేకంగా పోరాడిన కుర్దిష్ మహిళా హక్కుల కార్యకర్త నార్గిస్ మొహమ్మదీకి నోబెల్ శాంతి బహుమతి లభించింది.

## నేడు హెచ్‌సీఏ ఎన్నికలు

### బీఆర్ఎస్-బీజేపీ మద్దతుదారుల మధ్య తీవ్ర పోటీ

హైదరాబాద్,అక్టోబర్19 : నేడు హెచ్‌సీఏ ఎన్నికలు జరుగనున్నాయి. అయితే, అసెంబ్లీ ఎన్నికలను హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఎన్నికలు తలపిస్తున్నాయి. పోటా పోటీగా ప్రెస్ మీట్ లు, ఒకరిపై ఒకరు ఆరోపణల పర్వం చేసుకుంటున్నారు. దీంతో హెచ్‌సీఏ ఎన్నికలకూ రాజకీయ రంగు పులుముకుంది. బీఆర్ఎస్-బీజేపీ మద్దతుదారుల మధ్య పోటీ కొనసాగుతుంది. యూనైటెడ్ మెంబెర్స్ ఆఫ్ హెచ్‌సీఏ ప్యానెల్ పేరుతో జగన్మోహన్ రావు బరిలోకి దిగుతున్నారు. తమకు ప్రభుత్వ మద్దతు ఉందని ఆయన తెలిపారు. ఇక, అధ్యక్షునిగా పోటీ చేస్తున్న జగన్ మోహన్ రావు.. వైస్ ప్రసిడెంట్ గా శ్రీధర్, సెక్రటరీగా హరి నారాయణ రావు, ట్రెజరర్ గా శ్రీనివాస్ రావు, జాయింట్ సెక్రటరీగా నోయెల్ డేవిడ్, కౌన్సిలర్ గా వినోద్ అన్సార్, హమ్మద్ ఖాన్ పోటీలోకి దిగుతున్నారు. అయితే, గుడ్ గవర్నెన్స్ ప్యానెల్ పేరుతో పోటీలోకి అనిల్ కుమార్ ప్యానల్ దిగుతుంది. బీజేపీ నేతలు, హెచ్‌సీఏ మాజీ అధ్యక్షుడు వివేక్ వెంకటస్వామి, వినోద్ వెంకటస్వామి మద్దతుతో అనిల్ కుమార్ అధ్యక్షునిగా పోటీ చేస్తున్నారు. హెచ్‌సీఏ వైస్ ప్రసిడెంట్ గా దళ్ జీత్ సింగ్.. సెక్రటరీగా ఆగం రావు, ట్రెజరర్ గా మహేంద్ర, జాయింట్ సెక్రటరీగా బసవ రాజు, కౌన్సిలర్ గా వినోద్ ఇంగ్లే బరిలోకి దిగుతున్నారు. మరో వైపు, క్రికెట్ ఫస్ట్ ప్యానెల్ పేరుతో హెచ్‌సీఏ ఎన్నికల బరిలోకి శివలాల్ యాదవ్, అర్షద్ ఆయూబ్ ప్యానల్ అధ్యక్షునిగా అమర్నాథ్ పోటీ చేస్తున్నారు. వైస్ ప్రసిడెంట్ గా జీ.శ్రీనివాస్, ట్రెజరర్ గా సంజీవి రెడ్డి, జాయింట్ సెక్రటరీగా చిట్టి శ్రీధర్, కౌన్సిలర్ గా సునీల్ అగర్వాల్ ఉన్నారు.

## కాంగ్రెస్ సీట్లు సెంచరీ కొట్టిన ఆశ్చర్యపోనవసరం లేదు

### కోమటిరెడ్డి కీలక వ్యాఖ్యలు

హైదరాబాద్,అక్టోబర్19 : 70 సీట్లు అనుకున్నాం కానీ ఎప్పుడైతే కాంగ్రెస్ మేనిఫెస్టోని కేసీఆర్ కాపీ కొట్టారో అప్పుడు 75 అయిందని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. తెలంగాణ ఇచ్చిన సోనియమ్మను తెలంగాణ ప్రజలు ఆదరిస్తారని తెలిపారు. రాహుల్ గాంధీ, ప్రియాంక విజభేరికి కాంగ్రెస్ సీట్లు పెరగడం ఖాయమన్నారు. కాంగ్రెస్ సీట్లు సెంచరీ కొట్టిన ఆశ్చర్యపోనవసరం లేదని అన్నారు. కేసీఆర్ కు సింగిల్ డిజిట్ అవుతుందని పరిషాన్ కావాల్సిన అవసరం లేదని అన్నారు. గ్రూప్2 విద్యార్థిని ప్రవళిక కుటుంబాన్ని కలవలేకపోయానని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రవళిక కుటుంబానికి ఆర్థిక సహాయం చేస్తామని అన్నారు. ప్రవళిక కుటుంబాన్ని ఆదుకుంటామని, రూ.2లక్షల ఆర్థిక సహాయం కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుందని హామీ ఇచ్చారు. ప్రవళిక కుటుంబంలో ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని ప్రకటించాలని ప్రవళిక కుటుంబానికి కలిసేందుకు వెళుతున్నప్పుడు ప్రయాణం మధ్యలో ఆక్సిడెంట్ అయి ఇద్దరు యువకులు చనిపోతే వారిని కాపాడేందుకు నిలిచిపోవాల్సి వచ్చిందని దాని కారణంగా రామన్నకోటకు పోవడం జరిగిందని కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. రుద్యోగులారా 45రోజుల ఆగండి.. తొందరపడొద్దు. ఆత్మహత్యలు కరెక్ట్ కాదని మీడియా ద్వారా నిరుద్యోగులకు కోమటి రెడ్డి సూచించారు. పదిఏళ్లు నిరుద్యోగ నరకాన్ని అనుభవించారు.. ఒక్క 45 రోజులు ఆగాలని సూచించారు. ఫీజు రీయంబెర్స్ మెంట్ లేదు. ఉద్యోగ నోటిఫికేషన్ లేదు. ఒక్క డిఎస్ సీ నోటిఫికేషన్ లేదు. సుమారు 70వేల మంది టీచర్లు రిటైర్ అయ్యారు. ఆరువేల స్కూల్లు మూత పడ్డా యని గుర్తుచేశారు. ఇవాళ టీఎస్‌పీసీ ఎగ్జామ్ కండెక్ట్ చేయలేనివారు లేరని అన్నారు. ఇలాంటి వారు రాష్ట్రాన్ని పాలించే హక్కువుందా? అని ప్రశ్నించారు. ప్రవళిక ఐదు పరీక్షలు రాసింది. పోలీసు ఆఫీసర్లుతో ఏం మాటలు చెప్పించారు? అని మండిపడ్డారు. ప్రేమ వ్యవహారంతోనే ఆత్మహత్య అని చెప్పించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేటీఆర్ ఏమో రాజకీయం చేస్తున్నారు అందతా వేరే అంటున్నారు. ఉద్యోగం కాదు.. నీ మూలంగా చనిపోయిన ప్రవళిక మాక్కావాలి.. తెచ్చిస్తావా? అని ప్రశ్నించారు. ప్రవళికనే కాదు 32 మంది సర్పంచులు కూడా ఆత్మహత్యలు చేసుకున్నారు. దేశంలో ఎక్కడైనా సర్పంచులు ఆత్మహత్యలు చేసుకున్నారా? మొదటి రాష్ట్రం తెలంగాణ అని కోమటిరెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ క్యాడర్ బాగా ఉత్సాహంగా ఉన్నారు.

# బిజెపికి మేం బీ టీమ్ కాదు..రేవంత్ బిజెపి ఏజెంట్

### బిజెపికి మేం బీ టీమ్ కాదు..రేవంత్ బిజెపి ఏజెంట్

### మీరంతా నెహ్రూ వారసత్వం నుంచా రాలేదే ఏంది?

### మీరంతా నెహ్రూ వారసత్వం నుంచా రాలేదే

### కాళేశ్వరంలో అవినీతి గురించి మీరా మాట్లాడేది

### అవినీతి నేత, గజదొంగ రేవంత ఉన్నది ఎవరి పక్కన

### తెలంగాణభవన్‌లో రాహుల్‌పై నిప్పులు చెరిగిన కెటిఆర్



హైదరాబాద్,అక్టోబర్19 : కెసిఆర్‌ది కుటుంబ పాలన అంటున్న రాహుల్ తమదేంటో గుర్తు చేసుకోవాలని మంత్రి కెటిఆర్ అన్నారు. వారది కుటుంబ పాలన కాదా అన్ని ప్రశ్నించుకోవాలని అన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టును రూ. 80 వేల కోట్లతో నిర్మించారు. కానీ రాహుల్ గాంధీ లక్ష కోట్ల అవినీతి జరిగిందని అంటున్నడు. అమెరికాలో ఉండే ప్రపంచ పర్యావరణ కాంగ్రెస్ వాళ్లు పిలిచి కాళేశ్వరానికి అవార్డులు ఇస్తున్నారు. కానీ ఇక్కడున్న కాంగ్రెసోళ్లకు అయితే అర్థమైత లేదు. 80 వేల కోట్ల ప్రాజెక్టులో లక్ష కోట్ల అవినీతి ఎట్ల జరుగుతది. కొంచెం బుర్రతో ఆలోచించి మాట్లాడాలి. జవహర్ లాల్ నెహ్రూ బిడ్డ ఇందిరా గాంధీ కొడుకు రాజీవ్ గాంధీ భార్య సోనియా గాంధీ కొడుకు రాహుల్ గాంధీ వచ్చి.. తెలంగాణలో కుటుంబ పాలన గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ ధ్వజమెత్తారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన వికలాంగుల పెన్షన్ లబ్ధిదారుల కృతజ్ఞత సభలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. కేసీఆర్‌ది కుటుంబ పాలన అని అంటున్న రాహుల్ గాంధీ ఎవరని కేటీఆర్ ప్రశ్నించారు. ప్రియాంక గాంధీ, రాహుల్ గాంధీ ఒకే వేదిక మీద నిలబడొచ్చు. సోనియా గాంధీ అదే వేదిక మీద ఉండొచ్చు. అప్పుడప్పుడు చనిపోయిన ఇందిరా గాంధీని, రాజీవ్ గాంధీని, నెహ్రూని యాది చేసుకోవచ్చు. కానీ కేసీఆర్‌ది మాత్రం కుటుంబ పాలన అంటరు. ఇదెక్కడి నీతి నాకర్థం కాదు. గొంగడిలో కూర్చొని ఎవడన్న వెంట్రుకలు ఏరుతాడా..? అని కేటీఆర్ ప్రశ్నించారు. కేసీఆర్ ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోయిందని రాహుల్ మాట్లాడుతున్నారని కేటీఆర్ నిప్పులు చెరిగారు. రాహుల్ గాంధీతో వచ్చిన బాధ ఏంటంటే.. ఆయన లీడర్ కాదు.. రీడర్. ఏం రాసిస్తే అది చదువుతాడు పాపం. ఆయనకేం తెల్వదు.. తెల్లకాగితం. తెలుసుకునే ప్రయత్నం కూడా చేయడు అని రాహుల్‌పై కేటీఆర్ మండిపడ్డారు.కేసీఆర్ అవినీతి పరుడు అని రాహుల్ అంటున్నడు.. మరి రాహుల్ పక్కకు గజదొంగ రేవంత్ ఉన్నాడనే విషయాన్ని మరిచిపోవద్దని కేటీఆర్ సూచించారు. అంతకంటే పెద్ద గజదొంగ ఈ దేశంలో ఎవడైనా ఉన్నాడా..? ఆయన ముందు దావూద్ ఇబ్రహీం, చార్లెస్ శోభరాజు కూడా చిన్నోళ్లు. ఆనాడు ఓటుకు నోటు.. ఇప్పుడు సీటుకు రేటు. ఓటుకు నోటు.. సీటుకు రేటు.. రేపు రాష్ట్రమంతా అమ్ముతడు. బీజేపీకి కాంగ్రెస్ పార్టీని అమ్మిపారేస్తడు. అలాంటి వ్యక్తిని పక్కన కూర్చొబెట్టుకుని ఇవాళ రాహుల్ అవినీతి గురించి మాట్లాడుతున్నాడు. పీసీసీ అధ్యక్షుడే పైసలు పంచుకుంటూ దొరికిపోయిన దగుల్బాజీ. రూ. 50 కోట్లు మీ ఇంచార్జికి లంచం ఇచ్చి పీసీసీ అధ్యక్ష పదవి తెచ్చుకున్న దొంగ రేవంత్. ఇది వాస్తవమో కాదో తెలుసుకోవాలంటే.. మీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని పక్కకు పిలిచి అడిగినా చెప్తడు. ఇక్కడ సీట్లు ఎక్కడ అమ్ముతున్నడు. ఎక్కడ విల్లాలు రాయించుకుంటున్నడు. ఎక్కడ ఎ÷-లాట్లు రాయించుకుంటున్నడు. కొద్దిగా ఎంక్వైరీ చేయించుకో రాహుల్ గాంధీ. ఓ పది మంది కాంగ్రెస్ నాయకులను పక్కకు తీసుకెళ్లి మాట్లాడి వాస్తవాలు తెలుసుకో. నీ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులను పిలిచి మాట్లాడు రేవంత్ బండారం బయటపడ్తది. దొంగను పక్కన కూర్చోబెట్టుకుని మాట్లాడుతుంటే.. గురివింద గింజ తన నలుపు ఎరుగదు అన్నట్లు ఉన్నది.కథ అని కేటీఆర్ విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ ఎవరికి బీ టీమ్ కాదని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ తేల్చిచెప్పారు. బీఆర్ఎస్ బీజేపీకి బీ టీమ్ అని మాట్లాడిన రాహుల్ గాంధీపై కేటీఆర్ నిప్పులు చెరిగారు. బీజేపీకి బీ టీమ్ అని రాహుల్ గాంధీ మాట్లాడుతున్నారు.. మేం బీజేపీ బీ టీమ్ కాదు.. మీరు ఈ దేశానికి సీ టీమ్. సీ టీమ్ అంటే ఏంది.. చోర్ టీమ్ మీరు.. చోర్ టీమ్ అని కేటీఆర్ విమర్శించారు. ఏ టు జడ్ కుంభకోణాలు చేసిన దగుల్బాజీ పార్టీ కాంగ్రెస్ పార్టీ అని నిప్పులు చెరిగారు. ఏ అంటే ఆదర్శ్, బీ అంటే భోఫోర్స్, సీ అంటే కామన్వెల్త్.. ఇలా చెప్పుకుంటూ పోతే జడ్ దాకా ఉన్నాయి. ఆకాశం నుంచి పాతాళం దాకా దోచుకున్న పార్టీ, దగుల్బాజీ పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ధ్వజమెత్తారు. ఆకాశంలో ఎగిరే అగస్త్య హెలికాప్టర్ నుంచి పాతాళంలో ఉండే బొగ్గు దాకా దేన్ని వదలకుండా దోచుకున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ. కుంభకోణాల్లో స్వయంగా మీ కేంద్ర మంత్రులు జైళ్లకు పోయారు. ఇవాళ ఆఖరికి నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ మీద ఈడీ విచారణ జరుగుతోంది. మేం బీ టీమ్ కాదు.. ఈ దేశానికి మీరే సీ టీమ్. రేపటి రోజున అల్టిమేట్‌గా.. ఇక్కడ పది మంది గెలిచినా, పన్నెండు మంది గెలిచినా.. వారిని రేవంత్ రెడ్డి తీసుకెళ్లి బీజేపీలో గంపగుత్తగా చేరుతాడు. ఇవాళ రాసిపెట్టుకోండి.. మీడియా ముఖంగానే చెబుతున్నాను. రేవంత్ రెడ్డి సంగతి మీకు తెలియదు రాహుల్ గాంధీ. రేవంత్ బీజేపీ కోవర్ట్. కాంగ్రెస్‌లో బీజేపీ ఏజెంట్ ఆయన. బీజేపీ తెచ్చి మీ కాంగ్రెస్ పార్టీలో ఇరికించింది. మీకు తెలియక గాడ్సేకు గాంధీ భవన్‌ను అప్పజెప్పారని రాహుల్ గాంధీపై కేటీఆర్ ధ్వజమెత్తారు.

# తెలంగాణలో రాబోయేది ప్రజాప్రభుత్వం

(మొదటిపేజీ తరువాయి)

విమర్శలు గుప్పించారు. పెద్దపల్లిలో జరిగిన కాంగ్రెస్ సభలో కాంగ్రెస్ యువనేత రాహుల్ గాంధీ మాట్లాడుతూ తెలంగాణ సీఎం కేసీఆర్, ప్రధాని మోదీపై విమర్శలు గుప్పించారు. కేసీఆర్ అబద్దాల కోరు, మోదీ మోసగాడు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. 'ఇప్పుడు దొరల తెలంగాణ -ప్రజల తెలంగాణ మధ్య యుద్ధం జరుగుతోంది. కీలక శాఖలన్నీ ముఖ్యమంత్రి కుటుంబ సభ్యుల ఆధీనంలో ఉన్నాయి. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు, రుణ మాఫీ అమలు కాలేదు. పెద్ద పెద్ద రైతులకే రైతుబంధు లాభం జరిగింది. తెలంగాణకు వస్తే నాకు ఎంతో సంతోషంగా ఉంది. నాకు తెలంగాణతో ఉన్న సంబంధం... రాజకీయ సంబంధం కాదు. కుటుంబంతో ఉన్న అనుబంధం నాది. 2004లోనే తెలంగాణ ఏర్పాటుకు సానుకూలంగా ప్రకటన చేసింది. ఆ తర్వాత రాష్ట్ర ఏర్పాటుకు సోనియా నిర్ణయం తీసుకున్నారు. సింగరేణి గనులను ప్రైవేటు పరం కానివ్వం. ఇక్కడి గనులను అదానికి అమ్మే ప్రయత్నాన్ని మేమే అడ్డుకున్నాం. దేశవ్యాప్తంగా అన్ని వనరులను అదానికే మోడీ అప్పగిస్తున్నారు. కార్మికులు, రైతులకు కాంగ్రెస్ అండగా ఉంటుంది. దళితులకు మూడేకరాలని కేసీఆర్, 15 లక్షలు ఖాతాల్లో వేస్తామని మోదీ మోసం చేశారు. కాంగ్రెస్ ఇచ్చిన మాట తప్పదు. కర్ణాటక, ఛత్తీస్‌గడ్‌లో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నాం. కర్ణాటకలో మీరు ఎవరినైనా అడిగి తెలుసుకోండి.' అని రాహుల్ గాంధీ అన్నారు.తెలంగాణలోనూ ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటాం. 6 గ్యారెంటీలను ఖచ్చితంగా అమలు చేస్తాం. ఎన్నికల తర్వాత మొదటి కేబినెట్ మీటింగ్ లోనే వీటిని అమలు చేస్తాం. అధికారంలోకి వచ్చిన మొదటి రోజే అమలు చేస్తాం అని హామీ ఇచ్చారు. కేసీఆర్ ఇక మీ ప్రభుత్వం ఉండదు. ప్రజల ప్రభుత్వం రాబోతోంది. బీజేపీ, బీఆర్ఎస్, ఎంఐఎం ఒక్కటే. ఈ మూడు పార్టీలు కలిసి పని చేస్తున్నాయి. బీజేపీకి ఓటు వేసినా, ఎంఐఎంకు వేసినా బీఆర్ఎస్ కు వేసినట్టే. నేను బీజేపీపై పోరాటం చేస్తున్నాను. నాపై 26 కేసులు పెట్టారు. లోక్‌సభ సభ్యత్వం రద్దు చేశారు.



ఢిల్లీలో ఇంటిని లాక్కున్నారు. సభలో మాట్లాడితే మైక్ కట్ చేస్తున్నారు. అవినీతి కేసీఆర్‌పై మాత్రం ఎలాంటి కేసులు ఉండవు. అన్ని విషయాల్లో బీజేపీకి బీఆర్ఎస్ మద్దత్తు ఇచ్చింది. ఇక్కడ బీఆర్ఎస్‌ను, ఢిల్లీలో బీజేపీని ఓడించాలి. కాంగ్రెస్ తుఫాన్ రాబోతుంది. కాంగ్రెస్ కార్యకర్తలే మా పులులు. ఎవరికి భయపడొద్దు, రాబోయేది తెలంగాణ ప్రజల ప్రభుత్వం. కాంగ్రెస్ సర్కారులో కార్యకర్తల భాగస్వామ్యం ఉంటుందని రాహుల్ గాంధీ అన్నారు. రాజకీయంగా పార్టీకి నష్టమని తెలిసినా, కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చారని, పదేళ్లు గడిచినా ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదని అన్నారు. ఒక కుటుంబంతో ఉండే అనుబంధం తనకు తెలంగాణతో ఉందన్న రాహుల్, నెహ్రూ, రాజీవ్ గాంధీ, ఇందిరా గాంధీలకు తెలంగాణతో మంచి అనుబంధం ఉందని గుర్తు చేశారు.తెలంగాణ సీఎం కేసీఆర్ ముఖ్యమంత్రిలా కాకుండా రాజులా వ్యవహరిస్తున్నారని రాహుల్ విమర్శించారు. రాష్ట్రంలో ముఖ్య శాఖలన్నీ తమ ఆధీనంలోనే ఉంచుకున్నారని మండిపడ్డారు. పదేళ్లలో కేసీఆర్ ఏ ఒక్క హామీనైనా నెరవేర్చారా అంటూ ప్రశ్నించారు. డబుల్ బెడ్ రూం ఇళ్లు ఎంతమందికి ఇచ్చారని, రూ.లక్ష రుణ మాఫీ ఎంతమందికి చేశారో ప్రజలు ఆలోచించుకోవా లని అన్నారు. భూస్వాములు, ధనవంతులకు మేలు చేసేందుకే రైతు బంధు తెచ్చారని ధ్వజమెత్తారు. 'ధరణి' పేరుతో భూములు కంప్యూటరైజ్డ్ చేస్తున్నామని చెప్పి పేదల భూములను లాక్కున్నారని రాహుల్ ఆరోపించారు. ఈ సభలో రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, మకాన్ సింగ్ రాజ్ ఠాకూర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి విజయ రమణారావు పాల్గొన్నారు.పెద్దపల్లి కాంగ్రెస్ సభలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సీఎం కేసీఆర్‌పై విమర్శలు గుప్పించారు. 'ఏమిచ్చినా, ఎంత చేసినా కాంగ్రెస్ కార్యకర్తల రుణం తీర్చు కోలేనిది. ప్రజలను నట్టేట ముంచిన కేసీఆర్. మూడో సారి ముఖ్యమంత్రి కావాలని చూస్తున్నారు. ఉద్యోగాలు రాక ఆడ బిడ్డలు ఆత్మహత్యలు చేసుకుంటే అవహేళన చేస్తున్నారు. కేసీఆర్ మరోసారి మోసం చేయాలని ప్రయత్నం చేస్తున్నారు. సోనియా గాంధీ తెలంగాణ ఇవ్వకుంటే కేసీఆర్ కుటుంబం నాంపల్లి దర్గానో, బిర్లా మందిర్ వద్దో బిచ్చము అడుక్కునేదన్నారు. ఇవాళ లక్ష కోట్లు, వేలాది ఎకరాల భూములు ఎక్కడి నుంచి వచ్చాయో కేసీఆర్ చెప్పాలి. రాహుల్ గాంధీ ఎవరూ అడుగుతున్న సన్నాసి కేటీఆర్. ఆ కుటుంబ త్యాగం ఏమిటో తెలుసుకోవాలి. గాంధీ కుటుంబానికి ఉండటానికి ఇళ్ళు లేని పరిస్థితి ఉంటే, పదేళ్లలో ఫామ్ హౌజ్ లు కట్టుకున్న చరిత్ర..ఇంత బలుపు ఎందుకు కేటీఆర్, తెలంగాణ రాకుంటే అమెరికాలో బాత్ రూమ్‌లు కడుక్కుని బతికేవాడివి.' అని రేవంత్ రెడ్డి విమర్శించారు. పెద్ద పల్లి కాంగ్రెస్ సభలో సీఎల్పీ నేత భట్టి విక్రమార్క మాట్లాడుతూ కాంగ్రెస్ కట్టిన ప్రాజెక్టులతోనే కరీంనగర్ సస్యశ్యామలం అయిందని తెలిపారు. బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి కుంటుపడిందని విమర్శించారు.

# వాస్తవాలను వక్రీకరించి మాట్లాడారు



కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. రాహుల్, ప్రియాంక లు వాస్తవాలను వక్రీకరించి మాట్లాడారని మండిపడ్డారు. రాహుల్ కు జ్ఞాపక శక్తి తగ్గినట్లు ఉందని, రాహుల్ కు మతిమరుపు పెరిగిందని అన్నారు. వాస్తవాలు మర్చి పోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్ కు కొన్ని ప్రశ్నలు అడుగుతున్న.. రాహుల్ కు దమ్ము ధైర్యం ఉంటే నా ప్రశ్నలకు సమాధానం చెప్పాలని సవాల్ విసిరారు. 2004లో టీఆర్ఎస్ తో కాంగ్రెస్ పొత్తు పెట్టు కాలేదా? అధికారం పంచుకోలేదా? మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉంటే కేసీఆర్ కేంద్ర మంత్రిగా లేరా? రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కార్ లో టీఆర్ఎస్ వాళ్ళు మంత్రులు కాలేదా? 2014 లో కాంగ్రెస్ లో గెలిచిన ఎమ్మెల్యేలు.. ఏ పార్టీలోకి వెళ్లి చేరారు? ఎవరికి ఓటు వేస్తే ఎవరికి లాభం జరిగింది? కాంగ్రెస్ లో గెలిచిన ఎమ్మెల్యేలు టీఆర్ఎస్ లో చేరి కేసీఆర్ కు మడుగులు వత్త లేదా? అంటూ ప్రశ్నించారు. బీజేపీ జాబితా సిద్దం కాగానే చెప్తామని అన్నారు. రాజాసింగ్ వ్యవహారం మా అంతర్గతం అన్నారు. సస్పెన్స్ ఎత్తివేస్తే రాజాసింగ్ పోటీలో ఉంటారని స్పష్టం చేశారు.రేపు బీజేపీ జాతీయ అధ్యక్షుడు నడ్డాతో సమావేశమవుతామని తెలిపారు. అభ్యర్థుల కసరత్తు ప్రారంభం చేశామన్నారు. ఎవరికి ఎవరు బిటిమ్.. కాంగ్రెస్ కు బీఆర్ఎస్ బిటీమ్ అన్నారు. 2013 లో టీఆర్ఎస్ ను కాంగ్రెస్ లో మెర్జ్ చేసేందుకు చర్చలు జరగలేదా? అని ప్రశ్నించారు. ఎవరికి ఎవరు బిటిమో రాహుల్ చెప్పాలి? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ అధ్యక్షుడు రేవంత్ పై ఓటుకు నోటు కేసు ఏమయింది? ఎందుకు తొక్కి పెట్టారు? అని ప్రశ్నించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ లకు మధ్యవర్తిగా మజ్లిస్ ను పెట్టుకున్నారని మండిపడ్డారు. మూడు పార్టీలు కలిసి అట ఆడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మూడు పార్టీల ఒక్కటే అంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. పూర్తి అవగాహనతో మూడు పార్టీలు పని చేస్తున్నాయని సంచలన వ్యాఖ్యాలు చేశారు. రాహుల్ చర్చలు సిద్దమా? అని సవాల్ విసిరారు. డిల్లీ ఐనా, హైదరాబాద్ అయినా రాహుల్ తో నేను చర్చకు సిద్దం అని అన్నారు.

## రాహుల్ గాంధీని విమర్శించే హక్కు బీఆర్ఎస్ కు లేదు

### కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

హైదరాబాద్,అక్టోబర్19 : జగిత్యాల పట్టణంలోని 22 వార్డ్ అరవింద్ నగర్ లో కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ప్రచారం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ..బీఆర్ఎస్ మళ్ళీ అధికారంలోకి వస్తే లిక్కర్ రాణి బతుకమ్మ మీద గౌరమ్మకు బదులు విస్కీ బాటిల్ పెట్టి బతుకమ్మ ఆడుతాదని కవిత ఉద్దేశించి వ్యంగంగా మాట్లాడారు. ఎంపీగా కవితకు ముత్యంపేట, భోధన్ చక్కెర ఫ్యాక్టరీలు మూసివేయించిన ఘనత దక్కింది అని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే పెదల కోసం జగిత్యాలలో సూపర్ స్పెషలిటీ వైద్య సేవలు అందుబాటులోకి తీసుకు వస్తాను అని జీవన్ రెడ్డి చెప్పుకొచ్చారు. జగిత్యాల మున్సిపాలటీల్లో అమలు చేస్తున్న మాదిరిగానే తెలంగాణాలో చిరు వ్యాపారులకు తై బజార్ పన్ను రద్దు చేస్తామని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి చెప్పుకొచ్చారు. రాహుల్ గాంధీ కాంగ్రెస్ పార్టీకి మార్గదర్శకుడు.. దేశ వ్యాప్తంగా హిందూ, ముస్లిం, క్రైస్తవ అన్ని మతాలను ఏకం చేయడం కోసం భారత్ జోడో యాత్ర చేపట్టిన మహానేత రాహుల్ అంటూ ఆయన కొనియాడరు. రాహుల్ గాంధీని విమర్శించే హక్కు ఎమ్మెల్సీ కవితకు లేదు.. కవిత ఎంపీగా ఉండి జగిత్యాలకు ఏం చేశావని జీవన్ రెడ్డి ప్రశ్నించారు. జగిత్యాలలో నేను చేసిన అభివృద్ధిని చూసి మంత్రి కేటీఆర్ నన్ను అనుసరించి సిరిసిల్లలో అభివృద్ధి చేస్తున్నారు అంటూ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పేర్కొన్నారు. జగిత్యాలలో జీవన్ రెడ్డి ఏం చేశారాని బీఆర్ఎస్ నాయకులు అడుగుతున్నారు.. కదా ఇక్కడ జరిగిన అభివృద్ధి సిద్ధిపేట, సిరిసిల్లలో జరిగిందా అని జీవన్ రెడ్డి సవాల్ విసిరారు. శతాబ్దానికి ఒకడు వస్తడు కేసీఆర్ లాంటి నాయకుడు

## అలాంటి నాయకుడిని పొరపాటున కూడా వదులుకోవద్దు

### వికలాంగుల పెన్షన్ లబ్ధిదారుల కృతజ్ఞత సభలో కేటీఆర్

హైదరాబాద్,అక్టోబర్19 : శతాబ్దానికి ఒకడు వస్తడు కేసీఆర్ లాంటి నాయకుడు.. అలాంటి నాయకుడిని పొరపాటున కూడా వదులుకోవద్దు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. కేసీఆర్, ప్రజలు మంచిగానే ఉన్నారని, మధ్యలో ఉన్న తెల్ల అంగీలు వేసుకునే రాజకీయ నాయకులతోనే సమస్య ఉందని ఓ పెద్దాయన చెప్పినట్లు కేటీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన వికలాంగుల పెన్షన్ లబ్ధిదారుల కృతజ్ఞత సభలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. కేటీఆర్ ఏం చెప్పారంటే.. సిరిసిల్లలో శంకరయ్య అని ఓ పెద్ద మనిషి ఉంటడు. ఆయనను మొన్న అడిగిన.. ఎట్లున్నది సర్.. ఎలక్షన్లు వచ్చినవి కదా అని అడిగిన. ఆయన నవ్వుకుంటూ ఇట్ల చెప్పిండు. మీరు ఏం అనుకోరు కదా నేను చెప్తే అన్నడు.. నేనేం అనుకోనని చెప్పిన. సర్ నిజంగా చెప్తున్నా.. పైన కేసీఆర్ మంచిగనే ఉన్నడు.. కింద ప్రజలు మంచిగనే ఉన్నరు. ఆయనకు, వాళ్లకు లింకుంది. మధ్యల మీ తెల్ల అంగిలు వేసుకున్నోళ్లతోనే సమస్య ఉంది సర్ అని చెప్పిండు.

# బిఆర్ఎస్ టార్గెట్ కాంగ్రెస్

తెలంగాణలో ఇక కాంగ్రెస్ బిఆర్ఎస్ మధ్యనే పోటీ అన్నట్లుగా ఎన్నికల ప్రచారం సాగుతోంది. సిఎం కెసిఆర్ మొదలు మంత్రులు, నేతలు అంతా కూడా కాంగ్రెస్‌నే టార్గెట్ చేస్తున్నారు. దీనికితోడు కాంగ్రెస్ అధికారం లోకి వస్తే మళ్లీ అంధకారమే అని బిఆర్ఎస్ తన ప్రచారాన్ని ఉధృతం చేసింది. ఈ క్రమంలో కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్, ప్రియాంకల రాకతో తెలంగాణలో మళ్లీ కాంగ్రెస్‌లో జోష్ వచ్చింది. ఈ ఎన్నికలు దొరలకు, ప్రజలకు మధ్య జరుగుతున్న పోరుగా రాహుల్ అభివర్ణించారు. ప్రజల తెలంగాణ తెస్తామని హామీ ఇచ్చారు. తాము ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇచ్చిందని రాహుల్ అన్నారు. ఇది నష్టమైనా ప్రజల కోణంలో ఆలోచించి నిర్ణయం తీసుకున్నామని రాహుల్ చెప్పారు. రాష్ట్రంలో దొరల తెలంగాణ.. ప్రజల తెలంగాణ మధ్య ఎన్నికలు జరుగుతున్నాయని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. భారాసా ఇచ్చిన హామీలను అమలు చేయలేదని, కానీ కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు తెలంగాణ ఇచ్చిందని అన్నారు. భారాసాకు ఓటేస్తే..బిజెపికి వేసినట్లేనని అన్నారు. 2004లో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇస్తామని హామీ ఇచ్చింది.. ఆ హామీని కాంగ్రెస్ ఎలా సాకారం చేసిందో ప్రపంచమంతా చూసిందన్నారు. సాధారణంగా తమకు నష్టం కలిగించే నిర్ణయాలు పార్టీలు తీసుకోవని, కాంగ్రెస్ మాత్రం తనకు నష్టం కలుగుతుందని తెలిసినా తెలంగాణ ఇచ్చిందన్నారు. కేసీఆర్ గతంలో ఎన్నో హామీలు ఇచ్చారు. దళితులకు 3 ఎకరాల భూమి ఇస్తామన్నారు.. ఇచ్చారా? ఇంటికో ఉద్యోగం ఇస్తామన్నారు.. ఇచ్చారా? డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కట్టిస్తామన్నారు.. ఎంత మందికి ఇచ్చారు. లక్ష రూపాయలు రుణమాఫీ చేస్తామన్నారు.. ఎంత మందికి చేశారని అంటూ ప్రశ్నించారు. ఇప్పుడు పోరాటం ఈ రెండు పార్టీల మధ్య అన్నంతగా ప్రచారం సాగుతోంది. మొన్నటి వరకు బిజెపికి కూడా ఉన్నా ఇప్పుడా పార్టీ సోదిలో కూడా ఉందా అన్న అనుమానం కలుగుతోంది. బిజెపి ఇప్పటి వరకు ఒక్క అభ్యర్థిని కూడా ప్రకటించలేదు. వారికి అభ్యర్థులే లేరని బిఆర్ఎస్ ప్రచారం చేస్తోంది. ఈ క్రమంలో రాహుల్ రాకతో కొంత కాక పెరిగింది. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఇచ్చిన హామీలన్నీ మేం నెరవేర్చాం. రాజస్థాన్‌లో అందరికీ ఉచిత వైద్యం ఇస్తామన్నాం.. అమలు చేసి చూపాం. రూ.25 లక్షల వరకు ఉచితంగానే వైద్యం అందిస్తున్నాం. రాజస్థాన్‌లో ఉచిత వైద్యం పథకం దేశంలోనే అద్భుతంగా ఉంది. ఛత్తీస్‌గఢ్‌లో ధాన్యం క్వింటాల్ రూ.2,500కు కొంటున్నాం. దేశంలోనే వరిధాన్యం కొనుగోలు ధర ఛత్తీస్‌గఢ్‌లోనే ఎక్కువన్నారు. కర్ణాటక వెళ్లి చూడండి.. ఆర్టీసీ బస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణిస్తున్నారు. ప్రతి నెలా మహిళలకు వారి అకౌంట్‌లోకి ఉచితంగా డబ్బు పడుతోంది. ఇచ్చిన మాటను కాంగ్రెస్ తప్పకుండా నిలబెట్టుకుంటుందని రాహుల్ గాంధీ చెబుతూనే.. బిఆర్ఎస్ ఇచ్చిన హామీలు అమలు చేయలేదని దెప్పిపొడచడం ద్వారా దానిని ఆత్మరక్షణలో పడేశారు.

తెలంగాణ లో భాజపా చిరునామా కోల్పోయింది. ఇక్కడ భారాస గెలవాలని భాజపా కోరుకుంటోంది. భాజపా, భారాస కలిసి పనిచేస్తున్నాయి. వాటితో ఎంఐఎం కూడా కలిసే ఉంది. పార్లమెంట్‌లో భాజపా ప్రవేశపెట్టిన అన్ని బిల్లులకు భారాస మద్దతు తెలిపింది. కాంగ్రెస్‌ను ఓడించేందుకు భారాస, భాజపా, ఎంఐఎం మిలాఖత్ అయ్యాయన్న వాదనతో కూడా రాహుల్ ఎదురుదాడికి దిగారు. కేసీఆర్‌పై సీబీఐ, ఈడీ, ఐటీ కేసులు ఏమీ ఉండవన్న విషయం ప్రస్తావించడం ద్వారా ఈ రెండు పార్టీల మధ్య బంధం ఉందని ప్రజల్లో ఆలోచనను రేకెత్తించారు. ఇదే భారాస, భాజపా మిలాఖత్‌కు నిదర్శనం అన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చి మీ ఆశలు నెరవేరకుండా చేసిందని, మీ ఆశలు, ఆశయాలు నెరవేరాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలని అన్నారు. ఇదే సమయంలో తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలకు సమయం తక్కువగా ఉండటంతో రాజకీయ పరిణామాలు మారిపోతున్నాయి. నేతలు ఎవరు ఎప్పుడు ఏ పార్టీలో ఉంటారో.. ఎక్కడికి జంప్ అవుతారో తెలియని పరిస్థితి. ఇటువారు అటు..అటువారు ఇటు అన్నట్లుగా పార్టీలు మారుతున్నారు. ఈసారైనా టికెట్ దక్కుతుందేమో.. అధినేత కనికరిస్తారేమో అని ఎదురుచూసిన నేతలు పార్టీ హైకమాండ్ కనీసం పట్టించుకోకపోవడంతో ఇక చేసేదేమీ లేక పక్కచూపులు చూస్తున్నారు. ఎన్నికల ముందు అధికార పార్టీలోకి భారీగానే చేరికలు ఉంటాయన్నది జగమెరిగిన సత్యమే. అయితే.. ఇక్కడ గమ్మత్తు ఏంటంటే అధికార బీఆర్ఎస్ నుంచి, ప్రతిపక్ష బీజేపీ పార్టీల నుంచి ఊహించని రీతిలో నేతలంతా కాంగ్రెస్‌లోకి క్యూ కట్టేస్తున్నారు. ఇప్పటికే ఈ రెండు పార్టీలకు చెందిన ముఖ్య నేతలు ఢిల్లీ వేదికగా కండువాలు కప్పుకోగా.. తాజాగా బీజేపీ నుంచి బీఆర్ఎస్ నుంచి కొందరు హస్తం గూటికి చేరడానికి రంగం సిద్ధం చేసుకున్నారు. ఇకపోతే కాంగ్రెస్‌పై అభాండాలు వేయడం ద్వారా లబ్ది పొందాలన్నది బిఆర్ఎస్, బిజెపిల ప్లాన్‌గా ఉంది. రాష్ట్రకాంగ్రెస్‌లో జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే తెలంగాణ ఏర్పడినప్పటి నుంచీ కాంగ్రెస్ పార్టీ సమైక్యవాదుల కుట్రలకు బలవుతున్నట్టుగా అర్థమవుతుంది. ఎన్నికల ప్రచారాల్లో భాగంగా ప్రజలకు ఇవ్వాల్సిన హామీలు, కేసీఆర్ పాలనా వైఫల్యాలు చర్చకు రావాల్సిన సమయంలో, షర్మిల, కేవీపీ అంశాలు కాంగ్రెస్ చుట్టూ తిరుగుతున్నాయి. ఎన్నికల సమయంలోనే షర్మిల, కేవీపీ ఎందుకు చర్చకొస్తున్నారన్నది గమనిస్తే తెలంగాణ కాంగ్రెస్‌పై ఓ పథకం ప్రకారం కుట్ర జరుగుతున్న విషయం గమనించవచ్చు. కాంగ్రెస్ ముసుగులో సమైక్యవాదులు వస్తున్నారని బిఆర్ఎస్ పల్లవి అందుకుంది. గత ఎన్నికల్లో చంద్రబాబు బొడ్లో కత్తి పెట్టుకుని తిరుగుతున్నాడని చెప్పింది. ఇప్పుడు ఇలా ఎన్ని ప్రచారాలు చేసినా గతంలో ఉన్న ఊపు బిఆర్ఎస్‌కు లేదన్నది వాస్తవం. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాబోతున్నదంటూ పెద్ద ఎత్తున చర్చ జరుగుతున్న నేపథ్యంలో ఇలా కాంగ్రెస్‌పై బురద జల్లడం ద్వారా లబ్ది పొందే ప్రయత్నాలను బిఆర్ఎస్, బిజెపిలు ముమ్మరం చేశాయి.

# పౌష్టకాహారంతో ఎముకలకు పటుత్వం

## అక్టోబర్ 20... బోలు ఎముకల వ్యాధి దినం



(రామ కిష్టయ్య సంగన భట్ల)
94405 95494

ఆధునిక సమాజంలో ఎన్నో వ్యాధులు మానవుల మనుగడకు ప్రశ్నార్థకంగా మారాయి. బలవర్ధక మైన ఆహారం తీసుకోక పోవడంతో శరీరంలో శక్తి క్షీణించడమే కాకుండా, ఎముకల పటుత్వం కూడా కోల్పోయే పరిస్థితి వస్తుంది. దీని వల్ల అనేక సమస్యలు తలెత్తు తున్నాయి. ముఖ్యంగా అస్టియో పొరోసిస్ (బోలు ఎముకలు) వ్యాధి సంక్రమిస్తుంది. ఆహారపు అలవాట్లు, చెడు వ్యసనాల కారణంగా శరీరంలోని ఎముకలు పెళుసుగా మారి పలువురు ప్రమాదానికి లోనవు తున్నారు. ఎక్కువగా వృద్ధులకు వచ్చే ఈ వ్యాధి ప్రస్తుతం యువకుల్లోనూ కనిపిస్తున్నది. ప్రత్యేకించి మహిళల్లో ఈ వ్యాధిగ్రస్థులు ఎక్కువగా ఉండటం ఆందోళన కలిగిస్తున్నది. ఒక్కోసారి ఈ వ్యాధి మరణానికి కూడా దారి తీస్తుంది.

ఈ నేపథ్యంతో ఆస్టియో పొరోసిస్ వ్యాధిపై ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ వ్యాధిపై అవగాహన కలిగించేలా ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌వో) ప్రతిఏటా అక్టోబరు 20వ తేదీన ప్రపంచ ఆస్టియో పొరోసిస్ నివారణ దినోత్సవాన్ని నిర్వహిం చాలని తీర్మానించింది. గ్రామీణ ప్రాంతాల్లో సైతం ఆధునిక పనిముట్లు అందుబాటు లోకి రావటంతో శారీరక శ్రమ తగ్గింది. దీనికితోడు బలవర్ధకమైన ఆహారం తీసుకునే పరిస్థితి లేదు. వ్యాధిపై అవగాహన లేక పోవడంతో వ్యాధిగ్రస్థుల సంఖ్య నానాటికీ పెరుగు తున్నది. ఈ వ్యాధిపై ముందస్తు జాగ్రత్తలు లేకపోవడంతో కొందరు మంచానికే పరిమితం అవుతున్నారు. 80 శాతం మహిళలు, 20 శాతం పురుషుల్లో కనిపిస్తున్న ఈ బోలు వ్యాధి (ఆస్టియో పొరోసిస్) అందరినీ ఆందోళనకు గురిచేస్తోంది. గతంలో 50%--%60 ఏళ్లల్లో కనిపించే బోలు వ్యాధి ఇప్పుడు 30 ఏళ్ల వారిలోనూ ఉండటం గమనార్హం.


వృద్ధుల్లో ప్రధాన సమస్యగా ఉన్న ఈ వ్యాధిపై అవగాహన లేకపోవడమే దీనికి ప్రధాన కారణం. చిన్నతనం నుంచి కాల్షియంతో కూడిన ఆహార పదార్థాలు తరచుగా తీసుకోవడం ద్వారా ఈ వ్యాధి నుంచి ఉపశ మనం పొందవచ్చని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఈ వ్యాధి ప్రభావం ఎక్కువగా మహిళల్లో వస్తుంది. 45 ఏళ్లు పైబడిన మహిళలు ఈ వ్యాధికి ఎక్కువగా గురవుతున్నారు. విటమిన్ డీ లోపం, కాల్షియం తక్కువగా తీసుకోవడం, రుతు స్రావం తొందరగా ఆగిపోవడం, జన్యు పరమైన కారణాలు, రోగ నిర్ధారణ నియమాలు లేకపోవడం, ఎముకల ఆరోగ్యంపై అవగాహన లేకపోవడం వంటి కారణాల వల్ల మహిళల్లో ఈ సమస్య ఎక్కువగా వస్తుంది. థైరాయిడ్ కారణంగా కూడా దీని ప్రభావం ఎముకల సాంద్రతపై కూడా పడుతోంది. సూర్యరశ్మి తగలక పోవడం, జంక్ ఫుడ్ అధికంగా తీసుకోవడం, విటమిన్ 'డి'కొరత, స్టెరాయిడ్స్ వాడటం తదితర కారణాలతో ఇది వస్తుంది.

సూర్యకాంతిలో గడిపే సమయం తక్కువగా ఉండడంతో మహిళలు ఈ సమస్యలు ఎదుర్కొంటున్నారు. ప్రస్తుతం సాఫ్ట్‌వేర్ రంగంలో పనిచేస్తున్న వారికి సూర్యరశ్మి తగలక పోవటం, ఏసీలోనే ఎక్కువ సేపు గడపటం వల్ల కూడా ఆస్టియో పొరోసిస్ వస్తుంది. గ్రామీణ ప్రాంతాల్లో కూడా గతంలో లాగా శారీరక శ్రమ తగ్గింది. ఇందువల్ల గ్రామీణ ప్రాంతాల వారు కూడా ఈ వ్యాధికి ఎక్కువగా గురవు తున్నారు. ఉదర సంబంధమైన వ్యాధులు ఉన్న వారిలో బోలు వ్యాధి ఎక్కువగా కనిపిస్తుంది. సరైన పోషకాహారం తీసుకోక పోవడం, హైపో థైరాయి డిజం, హైపర్ థైరాయిడిజం, చిన్న వయసులోనే గర్భసంచి ఆపరేషన్ చేయించు కోవడం, కేన్సర్ చికిత్సలో భాగంగా కీమోథెరపి చేయించడం, బక్కపలుచగా ఉండటం, శారీరక శ్రమ లేక పోవడం, రొమటాయిడ్ ఆర్థరైటిస్ ఉన్న వారిలోనూ బోలు వ్యాధి కనిపిస్తుంది. బోలు వ్యాధి ఉంటే తుంటి ఎముక, వెన్నుపూస, మణికట్టులు చిన్నచిన్న దెబ్బలకే విరిగి పోతుంటాయి.

గతుకుల రోడ్లలో వేగంగా వెళ్లడం, సడన్‌గా బ్రేక్ వేసినప్పుడు ఎముకలు విరిగి పోతుంటాయి. బోలు ఎముకలు వల్ల తీవ్రంగా నీరసం వస్తుంది. విరిగిన వెన్నుపూస, ఎముకల వల్ల తీవ్ర నొప్పి, పెరుగుదల తగ్గడం, శరీరం వంగిపోవడం, నడవలేని పరిస్థితి, మనిషి కదలిక మందగించడం తదితరాలు. ఎముకల పటిష్టతకు కాల్షియం ఉండే ఆహార పదార్థాలతో పాటు మీగడ తీసిన పాలు, జున్ను తీసుకుంటే ఎంతో మేలు. ఉడక బెట్టిన బచ్చలికూర, బీన్స్, పచ్చి క్యాబేజీ, పచ్చి క్యారెట్, ఉడకబెట్టిన క్యాలీఫ్లవర్ తీసు కోవాలి. ఉడకబెట్టిన బెండ, బటానీలు, సోయాబీన్స్, ఉడక బెట్టిన పాలకూర, స్వీట్ పొటాటో తరచూ తీసుకోవాలి. ఖర్జూరం, కమలాలు, బొప్పాయి, బ్లాక్ బెర్రీలు తరచూ తీసుకోవాలి. బాదం పప్పు, ఎండబెట్టిన నువ్వులు, గుడ్లు తీసుకుంటే ఎముకల పటిష్టత పెరుగుతుంది.

ప్రధానంగా జీవనశైలిలో తప్పనిసరిగా మార్పులు చేసుకోవాలి. వ్యాధిపై అవగాహన పెంచుకుని జాగ్రత్త పడాలి. వ్యాధికి గురి కాకుండా మంచి పౌష్టికా హారాన్ని తీసుకోవాలి. యువతీ యువకులు మద్యపానం, ధూమ పానానికి దూరంగా ఉండాలి. తక్కువ కొవ్వు పదార్థాలు ఉండే ఆహార పదార్థాలు తీసుకోవాలి. వ్యాధిగ్రస్థులు దృఢమైన ఎముకల కోసం, పగుళ్ల నివారణ కోసం కాల్షియం ఎక్కువగా ఉండే ఆహార పదార్థాలు తీసుకోవాలి. తృణ ధాన్యాలు కూడా ఎక్కువగా తీసుకోవాలి. ఎముకల సాంద్రత తగ్గిపోవడాన్ని నివారించే మందులు ప్రస్తుతం ఎన్నో అందుబాటులో ఉన్నాయి. ఈస్ట్రోజన్, హార్మోన్ చికిత్సలు కూడా ప్రస్తుతం అందుబాటు లోకి వచ్చాయి. ఇంజక్షన్లతో పాటు మందులు ప్రస్తుతం అందుబాటులో ఉన్నాయి.

45 ఏళ్లపైబడ్డ వారు తప్పని సరిగా ఎముకల పరీక్ష చేయించు కోవాలి. చిన్నతనం నుంచే కాల్షియంతో కూడిన ఆహార పదార్థాలు తీసుకుంటే భవిష్యత్తులో సమస్యలు రావు. ఆహార నియమాలు తప్పని సరిగా పాటించాలి. వ్యాధిపై నిర్లక్ష్యం వద్దు. వ్యాధిపై అవగాహన పెంచుకుని తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రత్యేకించి మహిళలు, వృద్ధులు ఎముకల పటుత్వ పరీక్షలు చేయించుకుంటే వ్యాధిని త్వరగా గుర్తించి, చికిత్స చేయించు కోవాలి.



# కాంగ్రెస్‌ను నమ్మితే మళ్లీ కరెంట్ కోతలు

## పాతపద్ధతిలోనే పంటలు ఎండబెట్టాల్సిందే
## కాలిన ట్రాన్స్‌ఫార్మర్లు దర్శనమిస్తాయి
## విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్ రెడ్డి హెచ్చరిక

సూర్యాపేట,అక్టోబర్19 : కాంగ్రెస్ వస్తే కరెంట్ కష్టాలు ముమ్మాటికీ నిజం అవుతాయని, మళ్లీ కోతలు, వాతలు తప్పవని విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్ రెడ్డి హెచ్చరించారు. కాంగ్రెస్ మాటలు నమ్మితే నట్టేల మునగాల్సిందేనని హెచ్చరించారు. కల్లబొల్లి కబుర్లు చెప్తున్న కాంగ్రెస్‌ను నమ్మి ఓట్లేస్తే, వాళ్లు అధికారంలోని రాగానే కరెంటుపైనే పడతారని హెచ్చ రించారు. వ్యవసాయానికి మూడు గంటలే కరెంటు సరిపోతుందని కాంగ్రెస్ రాష్ట్ర నేతల మాటలే ఇందుకు ఉదాహరణ అన్నారు. అభివృద్ధిని ముందుకు తీసుకుని వెళ్లే సత్తా ఉన్న నాయకుడు కెసిఆర్ మాత్రమేనని అన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ వ్యాఖ్యల్లో నిజం లేదన్నారు. దొరలంటూ హేళన చేయడం ఆయనకే చెల్లిందన్నారు. వాళ్లని నమ్మితే అధికారం కోసం కొట్టుకోవడం నిజం చేస్తారని అన్నారు. తెలంగాణ ప్రజలను ముంచిందెవరో ప్రజలు గమనించాలని విజ్ఞప్తి చేశారు. 50 ఏండ్లు మనల్ని రాచి రంపాన పెట్టిందెవరో.. న్యాయం కోసం పోరాటం చేస్తే తెలంగాణ బిడ్డలను కాల్చి చంపిందెవరో గుర్తుకు తెచ్చుకోవాలని సూచించారు. మళ్లీ అదే పార్టీకి ఓటేస్తే కరెంట్ బంద్ అవుతుందని, పరిశ్రమలు మూసివేసుకొనే పరిస్థితి వస్తుందని చెప్పారు. రాష్ట్రం మళ్లీ విపక్షాల చేతిలో పడితే కరెంట్ కోతల బాధలు తప్పవు.. పరిశ్రమలు బంద్ అవుతాయి. అన్ని ప్రాంతాల ప్రజలు ఇబ్బందులు పడతారని, కావున అంతా ఆలోచన చేసి బీఆర్ఎస్ పార్టీని మరోమారు ఆదరించాలని కోరారు. ఎన్నికల సమయంలో ఆపద మొక్కులు మొక్కేవాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రాంతంలో కరెంట్ ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోయి రైతులు ఏడ్చినా నాటి కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోలేదని మంత్రి విమర్శించారు.

# సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం




'ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో రేపటి నుండి ప్రతి రోజు, "నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.com కు పంపవచ్చు...

-ఎడిటర్

# ముందుచూపు



సమీరరాజ్యంలో రాముడు,రంగడు అనే రాజభటులున్నారు.వాళ్ళు చాలా కాలంగా పనిచేస్తున్నారు. అయినా పదోన్నతి లభించలేదు. ఆ విషయం పట్ల వారికి అసంతృప్తి ఉండేది. అర్ధరాత్రి ఒక గజదొంగ ఒక ధనవంతుడి ఇంటిలో నగలు దొంగిలించిమూటగట్టుకుని పారిపోతూ గస్తీ తిరుగుతున్న రాముడి, రంగడి కంటపడ్డాడు. వాళ్ళు దొంగ వెంటపడ్డారు. దారిలోపర్యవేక్షణ అధికారి కనిపిస్తే విషయం చెప్పి, దొంగవెంట పరుగెత్తారు. నగలమూట ఎక్కడ జారిపోతుందోనని గట్టిగా పట్టుకుని దొంగ పరుగెడుతున్నాడు.ఓ పాడుబడిన ఆలయంవైపు వెళ్ళి దొంగ కనిపించకుండా పోయాడు. అక్కడ భటులు దొంగకోసం వెదుకుతుండగా అధికారి వచ్చాడు. "దొంగకనిపించకుండాపోయాడు.చుట్టుపక్కలవెదికాము.చెట్లచాటునచూశాము.దొంగజాడలేదు."అన్నారు అధికారితో."నగలమూట పట్టుకొని వాడు ఎంతోదూరం వెళ్ళలేదు.దారిలో భటులకంట పడితే ప్రమాదమని తెలుసు.ఇక్కడే ఎక్కడో నగలమూటపడేసివుంటా డు.వెదకండి. "అన్నాడు అధికారి. ఆలయం బయట గోడకు ఆనుకునివున్న ఒక బండచాటున మసకవెలుగులో నగలమూట కనిపించింది. "హమ్మయ్యా!నగలు దొరికాయి.పరుగెత్తిన శ్రమ వృధా పోలేదు."అన్నారు రాముడు, రంగడు."మీరు ఆచెట్టు ఎక్కి కూర్చోండి. నేను నగలు తీసుకుని వెడతాను."అన్నాడు అధికారి.ఆ మాటలకు వాళ్ళు అయోమయంగా చూసి"అయ్యా!నగలు దొరికాయి కదా!మేము ఇక్కడ వుండి చేసేదేమున్నది?"అన్నారు."నగలు దొరికినంత మాత్రాన బాధ్యత తీరిపోలేదు. నగలకంటే ముందు దొంగను పట్టుకోవడం ముఖ్యం. వాడు పట్టుబడకుంటే మళ్ళీ దొంగతనాలు చేస్తాడు.వాడు నగల కోసం ఇక్కడకు తప్పకుండా వస్తాడు. మీకు తోడు మరిఒకరిని పంపిస్తాను.దొంగ వచ్చేవరకూ వుండి రాగానే బంధించండి.అప్పుడేమీశ్రమకు ఫలితం. మీ ఉద్యోగ బాధ్యతకు సార్థకత. సమస్యకు తాత్కాలికంగా నగలు దొరకడం పరిష్కారం కావచ్చు. దొంగను బంధించటం శాశ్వత పరిష్కారం"అనిచెప్పి వెళ్ళిపోయాడు అధికారి. అధికారి చూపుకూ, ఆలోచనా విధానానికి నివ్వెరపోయారు. ఏసమస్యకైనా మూలాన్ని గుర్తించి, శాశ్వత పరిష్కారంకొరకు ప్రయత్నించాలని,జీవితంలో అభివృద్ధి చెందాలంటే చేస్తున్న పనిలోశ్రద్ధను, నైపుణ్యాన్ని,లోకజ్ఞానాన్ని,ముందుచూపును కల్గి వుండాలని గుర్తించారు.

-డి.కె.చదువులబాబు

ప్రొద్దుటూరు,

9440703716

# బాబు అరెస్ట్‌తో టిడిపిలో స్తబ్దత

## బాబు అరెస్ట్‌తో టిడిపిలో స్తబ్దత
## ఎక్కడా కానరాని ఉత్సాహం
## ప్రజల్లోకి వెళ్లే కార్యక్రమాలకు బ్రేక్
## వైసిపి ఎత్తుగడ ఫలించిందన్న ప్రచారం




విజయవాడ,అక్టోబర్19 : ఒకప్పుడు విజనరీ సిఎంగా పేరు తెచ్చుకున్న చంద్రబాబు ఓ మామూలు కేసులో అరెస్టయి..నలభై రోజులుగా జైల్లో ఉన్నా ఏమీ చేయలేని దుస్థితిలో పడ్డారు. పెద్దపెద్ద లాయర్లు కూడా ఏమీ చేయలేక పోతున్నారు. ఆయన ఎప్పుడు బయటకు వస్తారన్న పరిస్తితి కనిపిస్తోంది. దీంతో వచ్చే ఎన్నికల్లో పరిస్థితి ఎలా ఉంటుందన్న చర్చా సాగుతోంది. చంద్రబాబు నలభై రోజులుగా జైల్లో ఉన్నారు. క్వాష్ పిటిషన్ తీర్పు ఎలా వస్తుందో తెలియదు. అనుకూలంగా వస్తే ఆయన వెంటనే బయటకు వస్తారు. వ్యతిరేకంగా వస్తే.. మళ్లీ బెయిల్ పిటిషన్లు వేసుకుని పోరాడాలి. ప్రస్తుత పరిస్థితి చూస్తే దేనికైనా సుప్రీంకోర్టు వరకూ ప్రయత్నించాల్సి ఉంటుందని పరిస్తితులను బట్టి అంచనా వేయవచ్చు. క్వాష్ పిటిషన్ వ్యతిరేకంగా వస్తే చంద్రబాబు బయటకు రావడానికి మరింత సమయం పడుతుంది. ఈ నలభై రోజులుగా టీడీపీ చంద్రబాబు అరెస్టులు, కేసుల వ్యవహారలతోనే సమయం గడిపేసింది. లోకేష్ కూడా ఎక్కువగా ఢిల్లీలోనే కాలం గడిపారు. కానీ చంద్రబాబు అరెస్టు ముందు వరకూ ఏపీలో ఎటు చూసినా టీడీపీ కనిపించేది. విస్తృతంగా నేతలు పర్యటించేవారు. ఇప్పుడు కూడా టీడీపీ నేతలు విస్తృతంగా కార్యక్రమాలు

చేపడుతున్నారు కానీ ఎక్కడా పెద్దగా స్పందన కానరావడం లేదు. తెలుగుదేశం పార్టీ అధినేతను జైల్లో పెట్టడం ద్వారా విస్తృతంగా ప్రజల్లోకి వెళ్తున్న విపక్ష నేతలను కట్టడి చేయడంలో ఏపీ సీఎం జగన్ మోహన్ రెడ్డి సక్సెస్ అయ్యారన్న అభిప్రాయం వినిపిస్తోంది. ఆ తర్వతా పవన్ కల్యాణ్ కూడా కృష్ణా జిల్లాలో మాత్రమే యాత్ర నిర్వహించారు. లోకేష్ పాదయాత్ర ఊహించని విధంగా సక్సెస్ అయిందని టీడీపీ నేతలు అనుకుంటున్నారు. మొదట్లో పాదయాత్రలో జనాలు లేరని.. లోకేష్ పాదయాత్ర చేయలేరని వైఎస్ఆర్‌సీపీ సోషల్ మీడియా ఎటాక్ చేసినా.. పోలీసులు అనేక రకాల ఇబ్బందులు పెట్టినా పాదయాత్ర కొనసాగించారు. చంద్రబాబు అరెస్టు తర్వాత లోకేష్ పాదయాత్ర ఆపేశారు. మధ్యలో ఓ సారి ప్రారంభించడానికి సన్నాహాలు చేశారు కానీ.. న్యాయపోరాటం కోసం ఆపక తప్పలేదు. నారా లోకేష్ చంద్రబాబు విషయంలో న్యాయపోరాటం కోసం పాదయాత్ర నిలిపివేశారు. చంద్రబాబు అరెస్టుకు ముందు ఎటు చూసినా టీడీపీ కార్యక్రమాలు జోరుగా సాగాయి. ఇప్పుడు తండ్రీ కొడుకులు అందుబాటులో లేకపోవడం, వారిద్దరూ కేసులతోనే గడపడంతో టిడిపిలో స్తబ్దత ఏర్పడిందనే చెప్పాలి. చంద్రబాబు అరెస్టుకు ముందు తెలుగుదేశం పార్టీ విస్తృత కార్యాచరణ ప్రకటించుకుంది. దసరాకు మేనిఫెస్టో విడుదల చేయడానికి ఏర్పాట్లు చేసుకున్నారు. ఇప్పటికే గ్యారంటీ హామీలను కూడా ప్రకటించారు. అయితే కర్నూలులోల చంద్రబాబును రాజకీయ పర్యటనలో ఉన్నప్పుడే అరెస్టు చేశారు. ఎన్నికలకు ఆరేడు నెలల ముందే ఏపీలో ఎటు వైపు చూసినా తెలుగుదేశం పార్టీ జెండాలు కనిపించేలా ప్రచార ప్రణాళికను చంద్రబాబు ఎ÷-లాన్ చేసుకుని అమలు చేస్తున్నారు. మినీ మేనిపెస్టోను ప్రకటించి.. పార్టీ నేతలందర్నీ ఇంటింటికి పంపారు. అయితే ఇది ఆరంభమేనని.. ముందు ముందు అసలు ప్రచార భేరీ ఉందని చెబుతున్నారు. వచ్చే ఎనిమిది నెలల పాటు టీడీపీ క్యాడర్ అంతా.. ఓటర్లను అంటిపెట్టుకుని ఉండేలా కార్యక్రమాలను ఖరారు చేసి.. నిర్వహణ కోసం ప్రత్యేక వ్యవస్థనూ ఏర్పాటు చేసుకున్నారు. బాబు ష్యూరిటీ- భవిష్యత్తుకు గ్యారెంటీ , ఇదేం ఖర్మ రాష్ట్రానికి అంటూ.. . ఒక దాని తర్వాత ఒకటి కాకుండా.. ఒకటి కొనసాగుతూండాగనే మరో ప్రచార కార్యక్రమం ఎ÷-లాన్ చేసుకున్నారు. అయితే చంద్రబాబును అరెస్టు చేయడంతో అన్ని ఆగిపోయాయి. అయితే తెలుగుదేశం పార్టీ కార్యక్రమాలు ఎక్కడా తగ్గలేదని టీడీపీ నేతలు గుర్తు చేస్తున్నరు. ప్రతి నియోజకవర్గంలో టీడీపీ గతం కంటే ఎక్కువగా ఇప్పుడే పోరాటం చేస్తోందని గుర్తు చేస్తున్నారు. ఏదైనా ప్రభుత్వంపై పోరాటమేనని గుర్తు చేస్తున్నారు. ఇ?లాంటి అరెస్టుల ద్వారా వచ్చే ఇంపాక్ట్ వేరే ఉంటుందని టీడీపీ నేతలు అంటున్నారు. చంద్రబాబును అరెస్టు చేయడం ద్వారా టీడీపీకి మేలు చేశారని.. రాజకీయవర్గాలు అంచనా వేస్తున్నాయి. గత ఎన్నికల్లో ఓటమి.. ఆ తర్వాత ప్రభుత్వ వేధింపుల కారణంగా క్యాడర్,లీడర్ చాలా వరకూ సైలెంట్ గా ఉండిపోయారు. వారందర్నీ పూర్తి స్థాయిలో యాక్టివ్ అయ్యేలా చివరికి వృద్ధులు సైతం రోడ్డు మీదకు వచ్చేలా చేశారని.. ఇది టీడీపీకి ఆయన చేసిన మేలు అంటున్నారు.

# కాంగ్రెస్, బీజేపీ నాయకులు మాటలు నమ్మరాదు

## ఎన్నికల ప్రచారంలో మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి







**నిర్మల్ అక్టోబర్ 19 (ప్రజామంటలు):** సియం కేసీఆర్ సారధ్యంలోని బీఆర్ఎస్ సర్కార్ తోనే అభివృద్ధి సాధ్యమని, మూడవ సారి బీఆర్ఎస్ కే పట్టం కట్టాలని అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయ శాఖ మంత్రి, నిర్మల్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి కోరారు. గురువారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మామడ మండలం వాస్తవపూర్ గ్రామానికి వచ్చిన మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి అపూర్వ స్వాగతం లభించింది. గుస్సాడీ నృత్యంతో, మంగళహారతులతో, బతుకమ్మ ఆటపాటలతో మహిళలు మంత్రికి స్వాగతం పలికారు. వృద్ధులు, యువ ఓటర్‌ను కలుస్తూ... అభివృద్ధి ఆగవద్దు, సంక్షేమ పథకాలు కొనసాగాలంటే.. బీఆర్ఎస్ పార్టీకే ఓటు వేయాలని అభ్యర్థించారు. ఇటీవల ప్రవేశపెట్టిన బీఆర్ఎస్ మేనిఫెస్టో నిరుపేదలకు వరంగా ఉందన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీలన్ని నెరవేరుస్తామని మాటిచ్చారు. అంతకుముందు వాస్తవపూర్ అంజనేయ స్వామిని దర్శించుకుని మంత్రి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి మాట్లాడుతూ.... తెలంగాణ రాక ముందు మన బతుకులు ఎట్లుండే.. తెలంగాణ వచ్చినంకా మన బతుకులు ఎట్ల బాగుపడ్డాయో మనమ కళ్ల ముందు కనపడుతుంది. వాస్తవపూర్ కు 25 ఏండ్ల క్రితం వరకు రోడ్ లేకుండే. ఒకప్పుడు ఈ ఊరుకు రావాలంటే ఒక రోజు పడుతుండే. గతంలోనే ఈ ఊరికి రహదారి సౌకర్యం కల్పించాం. ప్రధాన రహదారి నుంచి ఇక్కడికి మూడు నిమిషాల్లోనే వస్తున్నం. గిరిజనులు లేని కల్మషం లేని మనుషులు, కోపతాపాలు ఉండవు. ఎన్నికల సమయంలో మీ ఊరికి వచ్చి మీ ఆశీర్వాదం తీసుకోవం అనవాయితీగా మారింది. అందుకే మీ ఆశీర్వాదం కోసం మీ ఊరికి వచ్చిన. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు వేసి ఆశీర్వదించండి. ఎల్లవేళలా మీకు అండగా ఉంటాను. తెలంగాణ వచ్చినంకా తండాలను గ్రామపంచాతీయలుగా చేసినం. అన్ని సౌకర్యాలు కల్పించాం. సీసీ రోడ్లు, డ్రైనేజీ, 24 గంటల కరెంట్, ఇంటింటికి తాగు నీరు, వ్యవసాయానికి ఉచిత కరెంట్ పల్లెలు, తండాలు ఎంతో అభివృద్ధి చెందినాయి. అనేక సంక్షేమ పథకాలు అందుతున్నాయి. రైతుబంధు, రైతుబీమా, రుణమాఫీ, ఆసరా ఫించన్లు, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, గిజనులకు పోడు పట్టాల పంపిణీ, వాటికి రైతుబంధుతో పాటు గిరివికాసం క్రింద బోర్లకు సబ్సిడి ద్వారా మోటర్లు ఇలా అన్ని పథకాలను ఇస్తున్నం. తెలంగాణలో సంక్షేమ పథకాలు అందని ఇళు లేదు. ఇలా బీఆర్ఎస్ ప్రభుత్వం హయంలో ఈ తొమ్మిదన్నర ఏళ్లలో ఊరువాడలో అన్ని సౌలత్ లు కల్పిచాము. సబ్బండ వర్గాలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయి. ఇగ ఎన్నికల ఎప్పుడూ మీ ఊరి ముఖం చూడని బీజేపీ, కాంగ్రెస్ నాయకులు ఓట్ల కోసం మీ ఇంటికి వస్తున్నారు. వారిని ఒకటే మాట అడగండి... బీజేపీ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో తెలంగాణ ఉన్న ఒక్క సంక్షేమ పథకమైనా అమలవుతుందా అని. మరి అక్కడ ఇవ్వనోళ్ళు ఇక్కడ ఎలా ఇస్తారో నిలదీయాలా వద్దా వారు చెప్పే మాటల్ని మనం నమ్మదామా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ తోనే మరింత అభివృద్ధి సాధ్యమని, అందుకే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ కు ఓటు వేయాలని అభ్యర్థించారు.

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు కెపిఎస్ విద్యార్థి ఎంపిక




**కోరుట్ల అక్టోబర్ 19 (ప్రజామంటలు):** అక్టోబర్ 18 బుధవారం రోజున మెట్ పల్లి స్టేడియం యందు నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో కోరుట్ల పబ్లిక్ స్కూల్ (కెపిఎస్ ) విద్యార్థులు వివిధ విభాగాలలో పాల్గొని ప్రథమ ద్వితీయ స్థానాలు సాధించడం జరిగింది. 2 కి.మీ. రన్నింగ్ విభాగంలో వై. వనజ (8వ తరగతి ) మొదటి స్థానం, జి. సారిక (9 వ తరగతి) రెండవ స్థానం సాధించడం జరిగింది. 2 కి.మీ. రన్నింగ్ విభాగంలో పి. హరిణి (9 వ తరగతి) రెండవ స్థానం, కె. విశ్వని (9 వ తరగతి) మూడవ స్థానం సాధించింది. 200మీ. రన్నింగ్ విభాగంలో హర్షవర్ధిని రెండవ స్థానం సాధించింది. వీరిలో వై. వనజ రెండు కిలోమీటర్ల విభాగంలో మొదటి స్థానం సాధించి రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక కావడం గర్వంగా ఉందని స్కూల్ కరెస్పాండెంట్ గుజ్జేటి వెంకటేష్ తెలియజేశారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థిని అధ్యాపక బృందం కోరుట్ల పబ్లిక్ స్కూల్ యాజమాన్యం అభినందించారు.

## స్థానికున్ని గెలిపించుకుందాం

### స్థానికేతరుడిని తరిమికొడదాం



**జనగామ అక్టోబర్ 19 (ప్రజామంటలు):** జనగామలో (పొన్నాల వర్గం) గాయత్రి గార్డెన్లో సమావేశం ఏర్పాటు చేసి జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి నాయకత్వంలో పనిచేయడానికి ఏకగ్రీవంగా అందరూ తీర్మానం చేశారు. అనంతరం జనగామ జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజల్లోకి విస్తతంగా తీసుకొని పోవాలని తెలిపారు. శ్రీమతి సోనియా గాంధీ తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు చేసిందని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఉన్న ప్రజలని ఆంధ్రుడు అని సంబోధించిన కేసీఆర్, ఇప్పుడు పల్లా రాజేశ్వర్ రెడ్డి కూడా మనకు ఆంధ్రుడు కిందనే లెక్క అని తెలిపారు. స్థానికున్ని గెలిపించి స్థానికేతురుని మన ప్రాంతం నుంచి తలిమి కొట్టాలని ప్రజలకు పిలుపు ఇచ్చారు .ఏ ఆకాంక్షతో అయితే నీళ్ల కోసం నిధుల కోసం ఉద్యోగాల కోసం పోరాటం చేసినామో, ఇప్పుడు అదే కేసీఆర్ మన జనగామ ప్రాంతానికి సంబంధించిన నీళ్లను పక్క జిల్లాలకు దోచుకొని పోతుండు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనగామ నియోజకవర్గ అబ్జర్వర్ శారద, జనగామ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బడికె ఇందిర, కొన్నే మహేందర్ రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ వడ్లకొండ వంగాల మల్లారెడ్డి, జనగామ మండల సీనియర్ నాయకులు బడికే కృష్ణ స్వామి, కట్ట కృష్ణ, కాముని శ్రీనివాస్, జనగామ మున్సిపల్ కౌన్సిలర్ వంగల కళ్యాణి, ఈర్ల లక్ష్మణ్, కాముని జయ, యండి యాసిన్, రాజీరెడ్డి, కురకుల నాగరాజు, గుజ్జుల మధు, సుదాగని కృష్ణ, యండి సర్వర్, కాముని శ్రీనివాస్ కురేముల రవి, యసారపు పరుశురాములు, యూత్ కాంగ్రెస్ జనగామ మండల బల్నే నరేష్, బత్తిని నిఖిల్ పాల్గొన్నారు.




అనంతపురం జిల్లా బిజెపి అధ్యక్షులు సంధిరెడ్డి శ్రీనివాసులు సమక్షంలో జరిగిన అనంతపురం జిల్లా బిజెపి పదాధికారుల సమావేశంలో జిల్లా రాష్ట్ర కమిటీలో నూతనంగా బాధ్యతలు తీసుకున్న బిజెపి నాయకులకు బిజెపి సిద్ధాంతాలు మరియు రాబోయే కార్యక్రమాల గురించి దిశా నిర్దేశనం చేస్తూ వారందరినీ అభినందించారని బిజెపి రాష్ట్ర మహిళ మోర్చా ఉపాధ్యక్షురాలు వనగొంది విజయలక్ష్మి తెలిపారు.

## ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్



**జగిత్యాల అక్టోబర్ 19 (ప్రజామంటలు):** శాసన సభ ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో స్ట్రాంగ్ రూం లను ఎన్నికల కమీషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారిణి, కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. ఎన్నికల ఏర్పాట్లలో భాగంగా గురువారం రోజున జగిత్యాల నియోజక వర్గము నకు సంబంధించిన వి.ఆర్.కే. కళాశాలలో ప్రతిపాదిత ఓట్ల లెక్కింపు కేంద్రం, మినీ స్టేడియంలో ఏర్పాటు చేస్తున్న స్ట్రాంగ్ రూం, ధర్మపురి నియోజక వర్గము నకు సంబంధించి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేస్తున్న స్ట్రాంగ్ రూం ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. ఆయా స్ట్రాంగ్ రూంలలో అవసరమైన పనులు చేపట్టాలని, స్ట్రాంగ్ రూం ల ముందు సిసి కెమెరాలు, విద్యుత్ లైట్స్, తదితర ఏర్పాట్లు చేపట్టాలని తెలిపారు. అవసరమైన బారికేడింగ్ చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ సన్ ప్రీత్ సింగ్, అదనపు కలెక్టర్లు బి.ఎస్. లత, దివాకర, ఆర్డీవోలు నరసింహ మూర్తి, రాజేశ్వర్, పోలీసు, రెవిన్యూ, పంచాయతీ రాజ్, రోడ్లు భవనాల శాఖ ఇంజనీర్లు, మునిసిపల్ కమిషనర్ లు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీలో భారీగా చేరికలు



**ఎల్కతుర్తి అక్టోబర్ 19 (ప్రజామంటలు):** ఎల్కతుర్తి మండల పార్టీ ఆధ్వర్యంలో తరలి వెళ్లిన నాయకులు, యువకులు హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ సమక్షంలో సూరారం గ్రామం నుండి 150 మంది కాంగ్రెస్ బిజెపి పార్టీల నుండి యువకులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. యువకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. చేరిన వారిలో తక్కలపల్లి వినయ్ రావు, పోలాటి వేణు, గోపాల్ రావు, బచ్చు ప్రశాంత్, బచ్చు అరుణ్, మేకల కృష్ణ, సాయి భాష బోయిన ప్రశాంత్, వి. రమేష్, గణేష్, ప్రశాంత్, మధు, వికాస్, విష్ణు, కిరణ్, నవీన్, వెంకటేష్, రాకేష్, జీవన్, పవన్, వంశీ, అనిల్, మహేష్, సాయికిరణ్, ప్రవీణ్, ఆనంద్, శ్రీనివాస్, రాంగోపాల్ రావు, మన్విత రావు, దిలీప్, అఖిల్, ప్రకాష్, శ్యాం కుమార్, సిద్ధూ, తిరుమలేష్, శ్రవణ్ రావు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల బూత్ కమిటీలు నియామకం



**చిల్పూర్ అక్టోబర్ 19 (ప్రజామంటలు):** బిఆర్ఎస్ పార్టీ స్టేషన్ ఘనపూర్ నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం ఆదేశాల మేరకు ఈరోజు చిల్పూర్ మండలము క్లస్టర్ 1 లోని మల్కాపూర్, కొండాపూర్ గ్రామాలలో క్లస్టర్ ఇంచార్జ్ ల అధ్వర్యంలో బూత్ కమిటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యదర్శి, జనగామ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎడవెల్లి కృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎడవెల్లి కృష్ణారెడ్డి మాట్లాడుతూ.... స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గౌరవనీయులు కడియం శ్రీహరిని భారీ మెజారిటీతో గెలిపించడమే లక్ష్యంగా మల్కాపూర్, కొండాపూర్ బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు అందరూ కలిసి పని చేయాలనీ అన్నారు. మల్కాపూర్, కొండాపూర్ గ్రామాలలో వేసిన బూత్ కమిటీల సభ్యులు అందరూ మన బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్ విడుదల చేసిన మేనిఫెస్టోని మరియు ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్ళి వివరించాలని అన్నారు. బూత్ కమిటీ సభ్యులు గ్రామంలోని టిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు అందరినీ సమన్వయం చేస్తూ మల్కాపూర్, కొండాపూర్ గ్రామాల నుండి అత్యధిక మెజారిటీని ఇచ్చే విధంగా కృషి చేయాలని అన్నారు. ఈనెల 27వ తేదిన స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంలో జరుగనున్న ప్రజా ఆశీర్వాద సభకు బిఆర్ఎస్ పార్టీ అధినేత ముఖ్యమంత్రి కేసిఆర్ వస్తున్నందున మల్కాపూర్, కొండాపూర్ గ్రామాల నుండి అధిక సంఖ్యలో తరలి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ లు పోలేపల్లి రంజిత్ రెడ్డి, కొంగరి రవి, ఎంపీటీసి సుధాకర్, బబ్బుల వంశీ, మారబోయిన ఎల్లయ్య, లోడెం రవీందర్, గంగుల సంపత్ రెడ్డి, ఏదునూరి రవీందర్,వెన్నం రవీందర్ రెడ్డి, కొయ్యడ రామదాసు గౌడ్, గొంగిడి కృష్ణ మూర్తి, రంగు రమేష్ గౌడ్, మండల ఉపాధ్యక్షుడు కొండ కనుకయ్య, గ్రామశాఖ అద్యక్షులు వెన్నం మాధవ రెడ్డి, గాలి ప్రవీణ్, రైతు కో ఆర్డినేటర్ రాజాభూపతి,పెనుకుల రాజు, గూళ్ల ప్రకాష్, ఉప సర్పంచ్ కౌడ సంపత్, పసుల వెంకటేష్, నామాల మల్లేష్, శివరాత్రి రవి, పొన్న లింగం, కొండ తిరుపతి, పోతన రాజబాబు, కృష్ణమూర్తి, కూరపాటి దేవేందర్, లోడెం అశోక్, శంకర్ లింగం, అలుగు అశోక్, ద్రాక్షపల్లి వరప్రసాద్, మోతే రాములు, మోతె కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## బహుజన గర్జన సభ విజయవంతం చేయాలి



**కోరుట్ల అక్టోబర్ 19 (ప్రజామంటలు):** 21న జరిగే బహుజన రాజ్యాధికారం గర్జన బహిరంగ సభను విజయవంతం చేయాలి బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి కోరారు. ఈ సందర్భంగా కోరుట్ల పట్టణంలో పత్రిక సమావేశం ఏర్పాటు చేసి ఈ నెల 21వ శనివారం బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సాయంత్రం ఐదు గంటలకు కోరుట్ల పట్టణము నుండి ర్యాలీగా తరలి వెళ్లి మెట్ పల్లి లోని మినీ స్టేడియంలో బహిరంగ సభకు హాజరు అవుతారని జిల్లా అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి తెలిపారు ఇట్టి బహిరంగ సభకు బీసీ ఎస్సీ, ఎస్టీ మత మైనార్టీ మరియు అగ్రవర్ణ పేదలు యువకులు, విద్యార్థులు నిరుద్యోగులు మేధావులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయగలరని కోరుచున్నాము ఈ పత్రిక సమావేశంలో జిల్లా మహిళా కన్వీనర్ న్యాయవాది జాగర్ల రోజా రాణి. కార్మిక విభాగం అధ్యక్షులు తెడ్డు శేఖర్, కోరుట్ల పట్టణ అధ్యక్షుడు ముహమ్మద్ ముజాహిద్. కోరుట్ల మండల అధ్యక్షుడు మారంపల్లి శ్రీధర్. బుడుత నవీన్, కిరణ్, చిరంజీవి, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో ఈసారి బిజెపి ప్రభుత్వమే



**నర్మెట్ట అక్టోబర్ 19 (ప్రజామంటలు):** బిజెపి మండల అధ్యక్షుడు ధరావత్ రాజు నాయక్ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.... తెలంగాణ వస్తే నీళ్లు, నియామకాలు, ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు వస్తాయని సకలజనులు ఉద్యమం చేసి 1200 మంది విద్యార్థులు బలిదానం చేస్తే తెలంగాణ వచ్చింది. కానీ ఈరోజు కెసిఆర్ ఒక్క కుటుంబం మాత్రమే రాజభోగాలు అనుభవిస్తుదని అన్నారు. ఈ ప్రభుత్వం నిరుపేదలు చదువుకునే పాఠశాలలో కళాశాలలో చదువుని నిర్వీర్యం చేసి అందని ద్రాక్షలా చేశారని అన్నారు. ప్రతి కార్యకర్త బూత్ లో సైనికునిల పనిచేసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించి.. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి కమలం పువ్వు గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించాలని అన్నారు. డబ్బు సంచులతో జనగాం నియోజకవర్గానికి విచ్చేసిన బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి ఎమ్మెల్సీ గా ఉండి ఏం చేశారో సమాధానం చెప్పి ఓట్లు అడగాలని అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అవసరాన్ని బట్టి పార్టీ మార్చి ఎలక్షన్ ఉన్నప్పుడే ప్రజలు గుర్తుకొస్తారని కొమ్మూరి ప్రతాప్ రెడ్డికి ఓటు అడిగే హక్కు లేదని అన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కచ్చితంగా వస్తుంది తెలంగాణలో బిజెపి ప్రభుత్వం వస్తే కచ్చితంగా ఏ లక్ష్యంతో అయితే మనం తెలంగాణ తెచ్చుకున్నామో ఆ లక్ష్యాన్ని చేరుకోవచ్చని అన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరూ తెలంగాణలో బిజెపి అభ్యర్థులకు కమలం పువ్వు గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించి తెలంగాణను అభివృద్ధి చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి సోక్కం అనిల్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు షాతెల్లి రాజు, మండల ఉపాధ్యక్షుడు రాజబోయిన జహంగీర్, బీజేవైఎం మండల అధ్యక్షుడు పోలురాజు, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు జంగిటి నాగేశ్వర్, స్పోర్ట్స్ కన్వీనర్ సంపత్, దళిత మోర్చ మండల అధ్యక్షుడు కొమురవెల్లి, బీజేవైఎం మండల ఉపాధ్యక్షులు శ్రీనివాస్, అవినాష్, మండల ప్రధాన కార్యదర్శి రంజిత్, నాయకులు కరుణాకర్, వివిధ గ్రామాల భూత్ అధ్యక్షులు కిరణ్, రాజు, ఆంజనేయులు, భూమయ్య, మరియు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మూలబావి పోచమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు

### ఘనంగా కుమారీ బాల పూజ"



**జనగామ అక్టోబర్ 19 (ప్రజామంటలు):** శ్రీదేవీ శరన్నవరాత్రోత్సవాలను పురస్కరించుకొని, స్థానిక మూలబావి కాలనీ పోచమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. విశేషంగా కుమారీ బాల పూజలు జరిపారు. ఉదయం అమ్మవారికి పంచామృత విశేష అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక అలంకరణ, అష్టోత్తర శతనామార్చనలు జరిపారు. అనంతరం తొమ్మిది మంది బాలికలను అలంకరించి, అమ్మ వారిని ఆవాహనించి వారికి పాదప్రక్షాలన, గంధ పుష్ప తాంబూలాదల సమర్పణ, గాజులు, వాయిన దానాలతో కుమారి బాల పూజ వైభవంగా జరిపారు. ఈ ప్రత్యేక కుమారి బాల పూజలో పురోహిత సార్వభౌమ, జ్యోతిష మహర్షి డాక్టర్ మోహనకృష్ణ భార్గవ పాల్గొని స్వయంగా కుమారీ పాదప్రక్షాలన జరిపి భక్తులతో మాట్లాడుతూ వైదిక సాంప్రదాయంలో శరన్నవరాత్రోత్సవాలలో బాలికలను సాక్షాత్తు అమ్మవారి స్వరూపంగా భావించి, తొమ్మిది మంది బాలికలను నవదుర్గా స్వరూపాలుగా ఆరాధిస్తారని తెలియజేసారు. కుల, వర్ణ, వర్గ, జాతి బేధాలు లేకుండా ప్రతీ స్త్రీ అమ్మవారి స్వరూపమే అని శక్తి, ప్రకృతి స్వరూపమే అని తెలియజేయడానికి మన ఇంటి ఆడపడుచులను గౌరవించడానికి ఇటువంటి పూజలు దోహదపడతాయన్నారు. సనాతన సాంప్రదాయాలను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ పూజా కార్యక్రమాల్లో సాయితేజ భార్గవ, జక్కా నర్సిరెడ్డి, ఉపేందర్, రమేష్, జక్కా జ్యోతి రెడ్డి, పక్కీరు ప్రమీల, లక్ష్మి, ఇందిర, దీప్తి, పిన్నింటి స్వాతి, మేకల కవిత, దేవేంద్ర, తులసీ, సంగీత, రాములమ్మ పాల్గొన్నారు.

prajamantalau daily pages (20-10)_times of varha main (13-2).qxd 10/20/2023 5:18 AM Page 5



# ఐక్యత చాటుతున్న మున్నూరు కాపు నేతలు

## మున్నూరు కాపులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

### రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య



**కథలాపూర్ అక్టోబర్ 19 (ప్రజామంటలు):** మున్నూరు కాపు కార్పోరేషన్ 50 వేల కోట్లతో ఏర్పాటు కోసం తమ పోరాటం కొనసాగుతుందని తెలంగాణ మున్నూరు కాపు సంఘము రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య అన్నారు.గురువారం కథలాపూర్ మండల కేంద్రం లో అప్పటి మెట్ పల్లి ఎమ్మెల్యే కొమొరెడ్డి రాములు 2005 లో మంజూరు చేయించిన స్థలంలో మున్నూరు కాపు సంఘ భవన నిర్మాణం కోసం భూమి పూజ నిర్వహించారు. మండల మున్నూరు కాపు సంఘ అధ్యక్షుడు చెదలు సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొని దేవయ్య మాట్లాడారు. రాష్ట్రంలో ఉన్న 60 లక్షల మున్నూరు కాపులు వచ్చే ఎన్నికలలో తమ సత్తా చూపాలన్నారు. మెట్ పల్లి మాజీ ఎమ్మెల్యే కొమొరెడ్డి జ్యోతక్క మాట్లాడుతూ... తమ కుమారుడు కొమొరెడ్డి కరం కు కోరుట్ల కాంగ్రెస్ టిక్కెట్ ఖాయమని, అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. తమ భర్త కొమొరెడ్డి రాములు మంజూరు చేయించిన స్థలం లో భూమి పూజ తాను చేయడం ఎంతో సంతోషంను ఇచ్చిందన్నారు. తెలంగాణ మున్నూరు కాపు సంగం రాష్ట్ర కార్యదర్శి, టీ బీసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ మున్నూరు కాపు కులాన్ని బీసీ ఏ గ్రూప్ లో చేర్చాలని, రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగాల్లో రాణించుటకు ప్రజా ప్రతినిధులు రాజకీయాల కతీతంగా కృషి చేయాలని కోరారు. వేములవాడ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.... తనకు మద్దతు ఇవ్వాలని కోరారు.జిల్లా అధ్యక్షుడు బాదినేని రాజేందర్ మాట్లాడుతూ మున్నూరు కాపులు రాజకీయాల్లో ఇంకా ఎదుగాలన్నారు.ఈ కార్యక్రమంలో టీ బీసీ జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చిలుక రమేష్, ఎం.పి.పి. రేవతి, నాయకులు కోమోరెడ్డి విజయ్ ఆజాద్, ఆద్య సంస్థ అధ్యక్షుడు మోహన్, జిల్లా కార్యదర్శి బండారి రాజ్ కుమార్, కూరగాయల కొమురయ్య, ఎర్రం నర్సయ్య, మార్గం నర్సా రెడ్డి, న్యాయవాది సురభి అశోక్, జిల్లా, నియోజకవర్గ, మండల, మున్నూరు కాపు సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## శ్రీ భక్త మార్కండేయ దేవాలయ ఆవరణలో

# శ్రీ గాయత్రీ దుర్గాదేవి శరన్నవరాత్రోత్సవాలు

### అన్నపూర్ణ దేవిగా అలంకరణ, దీపోత్సవం, బోనాల పండుగ



**జగిత్యాల అక్టోబర్ 19 (ప్రజామంటలు):** పట్టణంలోని శ్రీ భక్త మార్కండేయ దేవాలయ ఆవరణలోని శ్రీశ్రీశ్రీ చక్ర సమేత గాయత్రీ మాతకు, అలాగే ప్రతిష్ఠించిన శ్రీ గాయత్రీ దుర్గాదేవి శరన్న వరాత్రోత్సవాలు కొనసాగుతున్నాయి. అమ్మవారిని గురువారం నిత్య పూజ, మంత్రపుష్పం, నిర్వహించారు. ఉదయం అన్నపూర్ణ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. సాయంత్రం దీపోత్సవం, బోనాల పండుగ సందర్భంగా మహిళలు బోనాలు సమర్పించారు. దేవి శరన్నవరాత్రోత్స వాలలో భాగంగా అమ్మవారి చుట్టూ దీపాలతో ప్రత్యేకంగా అలంకరించారు. ఉదయం మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ఓడి బియ్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో వేద బ్రాహ్మణుల మంత్రోత్సరణల మద్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సేవా సంఘం కార్యనిర్వాహక సభ్యులు, ఉత్సవ కమిటీ సభ్యులు, మహిళలు, భక్తులు, పాల్గొన్నారు.





# ఆసరా పెన్షన్‌లు పంపిణీ చేయాలి



**జనగామ అక్టోబర్ 17 (ప్రజామంటలు):** ఆసరా పెన్షన్లు రాక వృద్ధులు వితంతువులు వికలాంగులు దసరా పండుగ పూట ఉపవాసం ఉండే పరిస్థితి వచ్చిందని జాతీయ మానవ హక్కుల కమిటీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి యాసారపు కరుణాకర్ అన్నారు. కెసిఆర్ మేనిఫెస్టోలో 5016 లు, 6016 పెన్షన్ ఇస్తా అని పెట్టారు. కానీ 2016, 4016 పెన్షన్ సమయానికి ఇవ్వక పెన్షన్ దారుల ఉసురుపోసుకుంటున్నారని అన్నారు. ఇప్పటికే కొత్త రేషన్ కార్డులు, కొత్త పెన్షన్లు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు.

# చిత్తశుద్ధితో ఆలయాల అభివృద్ధి

### రాష్ట్ర మంత్రి తలసాని



**సనత్ నగర్ అక్టోబర్ 19 (ప్రజామంటలు):** మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడేందుకు, ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని రాష్ట్ర మంత్రి, సనత్ నగర్ బీఆర్ఎస్ అభ్యర్థి తలసాని శ్రీనివాసయాదవ్ అన్నారు. గురువారం బన్సీలాల్ పేట డివిజన్ లోని ఐడీహెచ్ కాలనీలో శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి మంత్రి హాజరై, ప్రత్యేక పూజలు నిర్వహించారు. మూడోసారి ప్రజల అండతో గెలుపును ప్రసాదించాలని అమ్మవారిని ప్రార్థించారు. పురాతన ఆలయాన్ని తన సొంత నిధులతో పున: ప్రతిష్టాపన చేసిన మంత్రికి స్థానిక కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో డివిజన్ బీఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్ ఎల్.వెంకటేశన్ రాజు, పార్టీ ఇంచార్జీ గుర్రం పవన్ కుమార్ గౌడ్, నాయకులు గజ్జల శ్రీను, శివకుమార్, శ్రీనివాస్, దక్షిణామూర్తి, ప్రేమ్ కుమార్, ఆలయ కమిటీ సభ్యులు చిన్న, భరత్, మహేందర్, శివకుమార్ పాల్గొన్నారు.

# దుర్గాదేవిని దర్శించుకున్న బొమ్మ శ్రీరామ్



**ఎల్కతుర్తి అక్టోబర్ 19 (ప్రజామంటలు):** దుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఎల్కతుర్తి మండల కేంద్రంలో మహాలక్ష్మి దేవి రూపంలో ఉన్న అమ్మవారికి పూజాకార్యక్రమాలు, కుంకుమ పూజలు ఘనంగ భక్తజన కమిటి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ పూజ కార్యక్రమానికి హుస్నాబాద్ బిజెపి బొమ్మశ్రీరాం చక్రవర్తి, బిజెపి మండల పార్టీ అధ్యక్షులు కుడితాడు చిరంజీవి, కమిటి అధ్యక్షుడు గొడిశాల శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు ముద్రబోయిన శ్రీకాంత్ యాదవ్, పైడిపల్లి కిరణ్, అఖిల్, అర్జున్, ఫణికుమార్ మాలదారణలో సాయి గౌడ్, అనిల్, మహేందర్, రత్నకుమారి, కవిత, రుక్మిణి, అరుణ, భక్తజన కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి పూజలు చేసారు.

# ఓటర్ ఎపిక్ కార్డ్స్ ప్రింట్ త్వరగా పూర్తి చేయుటకు చర్యలు తీసుకోవాలి



**జనగామ అక్టోబర్ 19 (ప్రజామంటలు):** హైదరాబాద్ రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రధాన కార్యాలయం నుండి జాయింట్ సెక్రటరీ సర్ఫరాజ్ అహ్మద్, అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో ఓటర్ ఎపిక్ కార్డ్స్, ఎలక్షన్ సంబంధిత అంశాలపై గూగుల్ మీట్ సమావేశం నిర్వహించారు. జనగామ జిల్లా నుండి ఎన్నికల అధికారి కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య సహాయ ఎన్నికల అధికారి సుహాసిని, సంబంధిత ఎన్నికల విభాగం సిబ్బందితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ సెక్రటరీ మాట్లాడుతూ ఓటర్ ఎపిక్ కార్డ్స్ ప్రింట్ త్వరగా పూర్తి చేయుటకు చర్యలు తీసుకోవాలని ఎన్నికలకు సంబంధించిన అన్ని విషయాలు వెంట వెంటనే పూర్తి చేసి నివేదికను సమర్పించాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య మాట్లాడుతూ జిల్లాలో ఓటర్ ఎపిక్ కార్డ్స్ ప్రింట్ త్వరగా పూర్తి చేయుటకు చర్యలు తీసుకుంటున్నామని, ఎన్నికలకు సంబంధించిన అన్ని విభాగాల సిబ్బందిని అప్రమత్తం చేస్తూ పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నట్లు నిత్యం శిక్షణ తరగతులు, తనిఖీలు నిర్వహించి అప్రమత్తం చేసి అన్ని విధాల సిద్ధంగా ఉన్నామని జాయింట్ సెక్రెటరీకి ఆయన వివరించారు. ఈ గూగుల్ మీట్లో స్వీఫ్ నోడల్ ఆఫీసర్ వినోద్ కుమార్, ఎన్నికల తాహసిల్దార్ శ్రీనివాస్, కలెక్టరేట్ పరిపాలన అధికారి రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రచారం షురూ చేసిన హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్





**హుస్నాబాద్ 19 అక్టోబర్ (ప్రజామంటలు):** అక్కన్నపేట మండలంలో ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సతీష్ కుమార్. మంచి నీళ్లబండ, దాని అనుబంధ గ్రామం యాటకర్లపల్లె, టేకులతండా, గొల్లపల్లి, మల్లంపల్లి, మోత్కులపల్లి, పెద్దతండ, చౌటపల్లి గ్రామాలలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... హుస్నాబాద్ నియోజక వర్గాన్ని వేలకోట్లతో అభివృద్ధి చేశానని ప్రతి గ్రామంలో అభివృద్ధి పరుగులు పెడుతుందని, రైతు బంధు, అసర పింఛన్లు, రుణమాఫీ దళిత బంధు, గృహలక్ష్మి తో పాటు కొత్తగా సౌభాగ్య లక్ష్మి ,కే సిర్ బీమా, అన్నపూర్ణ గ్యాస్ సిలిండర్ 400 రూపాయలకే పథకాలు అమలు కు హామీ ఇస్తున్నాను అని మూడోసారి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్న ఆశీర్వదించండి అని కోరారు.

# అర్హత కలిగిన ప్రతీ ఒక్కరూ నైతిక బాధ్యతతో ఓటు హక్కును వినియోగించుకోవాలి

### స్వీప్ జిల్లా నోడల్ అధికారి లక్ష్మినారాయణ




**జగిత్యాల అక్టోబర్ 19 (ప్రజామంటలు):** ప్రజాస్వామ్యంలో అర్హత కలిగిన ప్రతీ ఒక్కరూ తమ పేరును ఓటరుగా నమోదు చేసుకోవడంతో పాటు నైతిక బాధ్యతతో ఓటు హక్కును వినియోగించుకోవాలని స్వీప్ జిల్లా నోడల్ అధికారి లక్ష్మి నారాయణ అన్నారు. గురువారం స్థానిక ఎస్ సి స్టడీ సర్కిల్ లో స్వీప్ కార్యక్రమం లో భాగంగా ఓటుహక్కు వినియోగం, ఓటు నమోదు, ఎన్నికలలో యువతీ యువకుల పాత్రపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో స్వీప్ జిల్లా నోడల్ అధికారి కె. లక్ష్మినారాయణ, ఎస్ సి సంక్షేమశాఖ అధికారి రాజ్ కుమార్, స్వీప్ కమిటీ సభ్యులు సిరిసిల్ల శ్రీనివాస్, స్టడీ సర్కిల్ డైరెక్టర్ నరేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... భారత ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు స్వీప్ కార్యకలాపాలలో భాగంగా భవిష్యత్ ఓటర్లు, యంగ్ ఓటర్లకు ఓటుహక్కు వినియోగం, ఓటు నమోదు, ఎన్నికలలో యువతీ యువకుల పాత్రపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

# ర్యాగింగ్‌కు పాల్పడిన గాంధీ మెడికల్ కాలేజీ మెడికో ఒక ఏడాది పాటు సస్పెన్షన్



**సికింద్రాబాద్ అక్టోబర్ 19 (ప్రజామంటలు):** గాంధీ మెడికల్ కాలేజీలో ర్యాగింగ్‌కు పాల్పడిన ఓ మెడికల్ స్టూడెంట్ ను ఒక ఏడాది పాటు సస్పెండ్ చేస్తూ యాంటీ ర్యాగింగ్ కమిటీ ఏకగ్రీవంగా తీర్మానించింది. మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్, గాంధీ ప్రిన్సిపాల్ డాక్టర్ రమేష్‌రెడ్డి అద్యక్షతన గురువారం గాంధీ మెడికల్ కాలేజీ యాంటీ ర్యాగింగ్ కమిటీ సమావేశమై పలు అంశాలను చర్చించి, తీర్మాణాలను చేశారు. ఓ సీనియర్ తమను ర్యాగింగ్ చేస్తున్నాడని పలువురు బాధిత విద్యార్థులు కాలేజీలోని అనాటమీ డిపార్ట్ మెంట్ లోని కంప్లైంట్ బాక్స్ లో ఫిర్యాదు లేఖను వేశారు. దాంతో విచారణ జరిపిన యాంటీ ర్యాగింగ్ కమిటీ, 2020 ఎంబీబీఎస్ బ్యాచ్ కు చెందిన సీనియర్ స్టూడెంట్ ను ఒక ఏడాది పాటు కాలేజీతో పాటు హాస్టల్ నుంచి సస్పెండ్ చేస్తూ ఏకగ్రీవంగా తీర్మానించింది.

### 10 మంది సస్పెన్షన్ రద్దుకు నో...

### తెలిసి చేసిన తప్పుకు శిక్ష అనుభవించాల్సిందే...

గతంలో ర్యాగింగ్ కు పాల్పడి ఒక ఏడాది పాటు సస్పెన్షన్ కు గురైన 10 మంది స్టూడెంట్ పేరేంట్స్ ఈ సందర్బంగా యాంటీ ర్యాగింగ్ కమిటీని కలసి తమ వాళ్ళు మరోసారి ర్యాగింగ్ కు పాల్పడరని, సస్పెన్షన్ ను ఎత్తివేయాలని ప్రాధేయపడ్డారు. కమిటీ సస్పెన్షన్ ఎత్తివేయడానికి ఒప్పుకోలేదు. తెలిసి చేసిన తప్పుకు ఎవరైన సరే శిక్ష అనుభవించాల్సిందేనని డీఎంఈ డా. కే. రమేశ్ రెడ్డి స్పష్టం చేశారు. సమావేశంలో వైస్ ప్రిన్సిపాల్ కృష్ణమోహన్, గాంధీ సూపరింటెండెంట్ ప్రొ. రాజారావు, ఆయా డిపార్ట్ మెంట్ హెచ్.వో.డీ లు, కమిటీ మెంబర్స్ పాల్గొన్నారు.

# అలరించిన చిన్నారుల సాంస్కృతిక నృత్య ప్రదర్శన



**జగిత్యాల అక్టోబర్ 19 (ప్రజామంటలు):** స్థానిక విద్యానగర్‌లోని రామాలయం ప్రాంగణంలో నారాయణి దుర్గా సేవా సమితి ఆధ్వర్యంలో చిన్నారులతో ఏర్పాటు చేసిన భరతనాట్య, కూచిపూడి కళా ప్రదర్శన వీక్షకులను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో సేవాసమితి సభ్యులు కచ్చు హరీష్, ఠాకూర్ ప్రభాత్ సింగ్, కటారి వంశీకృష్ణ, భారతపు రమేష్ మరియు ఆలయ ప్రధాన అర్చకులు రంజిత్ ఆచార్య, నాట్య గురువు బొమ్మిడి నరేష్‌లు తదితరులు పాల్గొన్నారు.

# నేడు జగిత్యాల టౌన్‌లో విద్యుత్ అంతరాయం

**జగిత్యాల అక్టోబర్ 19 (ప్రజామంటలు):** నేడు శుక్రవారం ఉదయం 09.00 గంటల నుండి 10:30 గంటల వరకు 33/11 కేవి జగిత్యాల టౌన్ సబస్టేషన్ మెయింటనెన్స్ దృష్ట్యా జగిత్యాల పట్టణం లో గల జగిత్యాల టౌన్-1 సెక్షన్ పరధిలో గల కరీంనగర్ రోడ్, రాంబజార్, పురాణిపేట, అంగడి బజార్, యావర్ రోడ్డు, మార్కెట్ బ్యాక్ సైడ్, కృష్ణనగర్, అరవిందనగర్, మార్కండేయ టెంపుల్ ఏరియా, టాక సంధి, సాయిరాం నగర్, గోవింద్ పల్లి, శ్రీరాం నగర్, వెంకటాద్రి నగర్, బైపాస్ రోడ్ , గణేష్ టెంపుల్ ఏరియా లలో సప్లై నిలిపి వేయబడును కావునా వినియోగదారులు సహకరించగలరు అని కె. అశోక్ రెడ్డి, ఏఏఈ. ఆపరేషన్స్ - టౌన్-1 తెలియజేశారు.

# హుస్నాబాద్‌కు కాంగ్రెస్ ఎమ్మెల్యేగా పొన్నం ప్రభాకర్ గౌడ్‌కు టికెట్ కేటాయించాలి



**ఎల్కతుర్తి అక్టోబర్ 19 (ప్రజామంటలు):** హుస్నాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ టికెట్ బీసీ బిడ్డ కరీంనగర్, మాజీ పార్లమెంట్ సభ్యులు పొన్నం ప్రభాకర్, గౌడ్ ఇవ్వాలని కోరిన ఎల్కతుర్తి మండల ప్రధాన కార్యదర్శి గొర్రె మహేందర్, ఈ కార్యక్రమంలో గొర్రె మహేందర్ మాట్లాడుతూ.... తెలంగాణ ఏర్పాటు ఉద్యమ సమయం లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కరీంనగర్ పార్లమెంట్ సభ్యునిగా పొన్నం ప్రభాకర్ గౌడ్.... తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు అహర్నిశలు కృషి చేసి పార్లమెంట్లో పెప్పర్ స్ప్రే దాడిని సైతం తట్టుకొని. స్వరాష్ట్రం కోసం కొట్లాడిన వ్యక్తి పొన్నం ప్రభాకర్ అన్న గత తొమ్మిది సంవత్సరాలుగా. హుస్నాబాద్ నియోజక వర్గం ప్రజలకు మరియు కార్యకర్తలకు అన్న అంటే నేనున్నానని భరోసా కల్పిస్తూ నియోజకవర్గ టికెట్ కోసం అప్లై చేయడం జరిగింది కావున టిపిసిసి సిడబ్ల్యూసి దీని దృష్టిలో ఉంచుకొని బీసీ బిడ్డ అయిన. పొన్నం ప్రభాకర్ అన్న కి టికెట్ ఇస్తే అత్యధిక మెజారిటీతో గెలిపిస్తామని ఈ సందర్భంగా తెలిపారు.

# పోలీసుల తనిఖీలో రూ. 3 లక్షలు పట్టివేత



**ఇబ్రహీంపట్నం 19 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని వర్షకొండ గ్రామ శివారులో సీఐ మెట్పల్లి మరియు ఇబ్రహీంపట్నం ఎస్ఐ తమ సిబ్బందితో తనిఖీ చేస్తు%శీ%డగా ఒక మోటార్ సైకిల్ లో 3 లక్షల రూపాయలు నగదును సరైన ధ్రువపత్రాలు లేనందువలన సీజ్ చేసి సంబంధిత జిల్లా అధికారులకు అప్పగించడం జరిగినది.

## బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు





**తరిగొప్పుల అక్టోబరు19 (ప్రజామంటలు):** మండలం కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ నుండి 200 మంది కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. తమ ప్రాంతానికి స్థానికేతర నాయకుడు వద్దని స్థానిక నాయకుడైన కొమ్మూరి ప్రతాప్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ సిద్ధాంతాలు నచ్చి కాంగ్రెస్ పార్టీ లో చేరారు.

## కోరుట్లలో రూ. 5 లక్షల నగదు పట్టివేత



**కోరుట్ల అక్టోబర్ 19 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో ఒక ద్విచక్ర వాహనంలో 5 లక్షల నగదు పట్టుకున్నారు. వివరాల్లోకి వెళితే ఎన్నికల కోడు ఉన్న సందర్భంగా ఎవరు కూడా 50 వేల కంటే ఎక్కువ నగదు తీసుకువెళ్ళారాదనీ ఎన్నికల నిబంధన ఉన్నా ఒక వ్యక్తి గురువారం పట్టణంలోని పోచమ్మ దేవాలయ ప్రాంతంలో ద్విచక్ర వాహనంలో 5 లక్షల నగదు తరలిస్తు ఉండగా వాహన తనికీల్లో భాగంగా నగదు పట్టుకున్నట్లు కోరుట్ల సీఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు. స్వాదీనం చేసుకొన్న నగదు కు ఎలాంటి ఆధారాలు లేవని కావున ఎవరైనా నగదు తరలించే సమయంలో సరైన ఆధారాలు కలిగి ఉండాలని సూచించారు.

## బిఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తే....

### గౌరమ్మకు బదులు విస్కీ బాటిల్ పెట్టి బతుకమ్మ ఆడుతారా!?

### ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



**జగిత్యాల అక్టోబర్ 19 (ప్రజామంటలు):** పట్టణంలోని 22 వార్డ్ అరవింద్ నగర్ లో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. 50 మంది గ్రాడ్యుయేట్స్ యువకులు జీవన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు. జీవన్ రెడ్డి వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బిఆర్ఎస్ మళ్ళీ అధికారంలోకి వస్తే లిక్కర్ రాణి బతుకమ్మ మీద గౌరమ్మ బదులు విస్కీ బాటిల్ పెట్టి బతుకమ్మ ఆడుతాదని కవితనుద్దేశించి వ్య0గంగా మాట్లాడారు. ఎంపిగా కవితకు ముత్యంపేట, భోధన్ చక్కెర ఫ్యాక్టరీలు మూసివేయించిన ఘనత దక్కింది అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే పెద్దలకోసం జగిత్యాలలో సూపర్ స్పెషలిటీ వైద్య సేవలు అందుబాటులోకి తీసుకువస్తాను అన్నారు. జగిత్యాల మున్సిపల్లో అమలు చేస్తున్న మాదిరిగానే తెలంగాణాలో చిరు వ్యాపారలకు తై బజార్ పన్ను రద్దు చేయిస్తామన్నారు. రాహుల్ గాంధీ కాంగ్రెస్ పార్టీకి మార్గదర్శకుడు దేశ వ్యాప్తంగా హిందూ, ముస్లిం, క్రైస్తవ అన్ని మతాలను ఏకం చేయడంకోసం భారత్ జోడో యాత్ర చేపట్టిన మహానేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. రాహుల్ గాంధీని విమర్శించే హక్కు ఎమ్మెల్సీ కవితకు లేదన్నారు. కవిత ఎంపీగా ఉండి జగిత్యాలకు ఏం చేశావని జీవన్ రెడ్డి ఎమ్మెల్సీ కవితను ప్రశ్నించారు. జగిత్యాలలో నేను చేసిన అభివృద్ధిని చూసి మంత్రి కేటీఆర్ నన్ను అనుసరించి సిరిసిల్లలో అభివృద్ధి చేస్తున్నారు అన్నారు. జగిత్యాలలో జీవన్ రెడ్డి ఏం చేశారాని బిఆర్ఎస్ నాయకులు అంటున్నారు. కదా ఇక్కడ జరిగిన అభివృద్ధి సిద్ధిపేట, సిరిసిల్లలో జరిగిందా అని జీవన్ రెడ్డికి సవాల్ విసిరారు.

## నాడు నాటిన గిరిక తాళ్ల మొక్కలు

### నేడు గౌడన్నలకు ఉపాధి కల్పించాయి

### మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్



**వేములవాడ అక్టోబర్ 19 (ప్రజామంటలు):** వేములవాడ నియోజకవర్గం కోనరావుపేట మండలం సుద్దాల గ్రామంలో 2017 లో కరీంనగర్ పార్లమెంటు సభ్యుని హోదాలో బోయినపల్లి వినోద్ కుమార్ ప్రత్యేక చొరవతో గిరక తాటి చెట్లను నాటారు. అవి పెరిగి పెద్దవైనవి. గౌడన్నలు తాళ్ళను గీసి కళ్ళు అమ్ముతు ఉపాధి పొందుతున్నారు. గురువారం అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో కొనరావుపేట మండలంలో పర్యటించిన బోయినపల్లి వినోద్ కుమార్ తాను 2017లో సుద్దాల గ్రామంలో నాటిన గిరిక తాళ్ళను గుర్తుకు చేసుకుని తాళ్ళ వద్దకు వెళ్ళి గౌడన్నలతో మాట్లాడిన సందర్భంలో, వారు వినోద్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ.. తాను నాటిన గిరిక తాళ్ళ ద్వారా గౌడన్నలు ఉపాధి పొందడం సంతోషంగా ఉందని, ప్రతి సామాజిక వర్గాన్ని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు దేవలక్ష్మి శంకర్, శ్రీనివాస్, సంతోష్ ,రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు ప్రతాప్ రెడ్డి, బీ ఆర్ ఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు, యాదవ సంఘం యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు జక్కుల నాగరాజు యాదవ్, సాయి కృష్ణా, తదితరులు పాల్గొన్నారు.

# గౌరమ్మ తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవ ప్రతీక

### ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి వ్యాఖ్యలపై మండిపడ్డ జెడ్పి చైర్ పర్సన్ దావ వసంత

### హుందా రాజకీయాలు చేసే మీరు, ఈ స్థాయికి దిగడం సరికాదు

### అలాంటి గౌరమ్మ స్థానంలో విస్కీ బాటిల్ పెడతారు అంటారా?

### మహిళల ఆత్మగౌరవంకు ఇచ్చే గౌరవం ఇదేనా?

### బిడ్డ వయసున్న ఆడబిడ్డను లిక్కర్ క్వీన్ అనడానికి నోరేలా వచ్చింది?

### స్థాయిదిగి విమర్శలు చేయడం మీ స్థాయికి తగదు



**జగిత్యాల అక్టోబర్ 19 (ప్రజామంటలు):** సీనియర్ కాంగ్రెస్ నాయకులు,మాజీ మంత్రి, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కి వయసు మళ్లి, మతి గతి తప్పిందని జగిత్యాల జిల్లా పరిషత్ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ అన్నారు.జగిత్యాల బి.అర్.ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఎర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ....ఎమ్మెల్సీ కవితక్క పై పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి వ్య0గంగా వ్యాఖ్యలు చేయడం ఆయన స్థాయికి తగదన్నారు. స్థాయి దిగజార్చుకొని ఒక మహిళ ప్రజాప్రతినిధి పై చేసిన వ్యాఖ్యలు అయన దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం అని జెడ్పీ చైర్మెన్ దావ వసంతసురేష్ అన్నారు. తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతిక అయిన బతుకమ్మతో పాటు, ఆడవారి పవిత్రతకు ప్రతి రూపంగా ఉన్న గౌరమ్మ ను అవమానించేలా అయన వ్యాఖ్యలు చేయడం విచారకరం అని అన్నారు. బీఅర్ఎస్ హ్యాట్రిక్ ఛాన్స్ కొడుతోందనే ఆందోళనతో వయస్సు మీద పడ్డ జీవన్ రెడ్డి కి భయం పట్టుకుందని,దిమ్మ దిరిగి మైండ్ బ్లాంక్ అయ్యి తన స్థాయిని దిగజార్చుకొని మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాను రాను రాజు గుర్రం ఎదో అయ్యింది అన్న చందాన జీవన్ రెడ్డి వైఖరి ఉండడం విచారకరం అన్నారు. మీ బిడ్డ వయసున్న ఆడబిడ్డ, సహచర మహిళా ప్రజాప్రతినిధి కవితక్కను లిక్కర్ రాణి అని వ్య0గంగా మాట్లాడడం అయన రాజకీయ నైతికతకు,అయన వయసు, అనుభవంకు తగదన్నారు. గత ఎన్నికల్లో క్లిన్ బౌల్డ్ చేసిందనే భయం,ప్రస్తుతం గెలుస్తానా లేదా అనే ఆందోళన,కలవరమే అయనను సోయి తప్పేలా చేస్తున్నాయని,అందుకే ఇలాంటి మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. నిజామాబాద్ ఎంపీ అర్వింద్ కు తీసిపోని విధంగా అయన మాటలతో ఇద్దరు సంస్కార హీనులుగా మారరన్నారు. సమైక్యంధ్ర పాలనలో ఆనాటి సీఎం వై.ఎస్.అర్ కాళ్ళు ఒట్టుకుంటూ, పదవుల కోసం పెదవులు మూసుకొని కూర్చున్న మీరు కవితక్కను విమర్శించడం విడ్డురం అన్నారు. తెలంగాణ ఉద్యమంలో మీ కాంట్రీబ్యూషన్ ఏంటో చెప్పాలని జెడ్పి చైర్ పర్సన్ వసంత డిమాండ్ చేశారు. జీవన్ రెడ్డి ఇంట్లోని మహిళలు బతుకమ్మ మధ్యలో మందు బాటిల్ పెట్టి బతుకమ్మ ఆడుతున్నారా అని ప్రశ్నించారు. సోనియా ,రాహుల్ హెరాల్డ్ పత్రిక కు సంబంధించి నోటీస్ లు వచ్చాయాని, మరి సోనియా ని హెరాల్డ్ రాణి పిలవాలని భావిస్తున్నారా అని ప్రశ్నించారు. గౌరమ్మను అవమానించిన జీవన్ రెడ్డి పల్లెల్లో, వార్డుల్లోకి వచ్చినప్పుడు గడప, గడపలో మహిళా సోదరీమణులు నీలాదీయాలన్నారు. రైతు ఆత్మహత్యలు, కరెంట్ కోతలతో పాటు, స్కీమ్ లు కాకా, స్కామ్ లే మిగిలాయన్నారు. భేషరతుగా కవితక్కకు జీవన్ రెడ్డి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కవితక్క పై అవాకులు, చావకులు పేలితే వయసు కూడా విలువ ఇవ్వకుండా ఎదురు దాడికి దిగుతామని జెడ్పి చైర్ పర్సన్ దావ వసంత హెచ్చరించారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షులు గట్టు సతీష్, మున్సిపల్ చైర్ పర్సన్ గోలి శ్రీనివాస్, అర్బన్ మండల ఎంపిపి మూలాసపు లక్ష్మి, రాయికల్ ఏఎంసి చైర్ పర్సన్ మారంపెల్లి రాణి సాయి కుమార్, జగిత్యాల ప్యాక్స్ చైర్మన్ పత్తిరెడ్డి మహిపాల్ రెడ్డి, కౌన్సిలర్ లు సమిండ్ల వాణి శ్రీనివాస్, బద్దం లత జగన్, బాలే లత శంకర్, వొద్దినేని లత రాం మోహన్, సీనియర్ మహిళా నాయకురాలు వజ్రమ్మ, నాయకులు కొలగాని సత్యం, గంగారెడ్డి తదితరులున్నారు.

## మార్గదర్శకాలకు అనుగుణంగా స్ట్రాంగ్ రూం ఏర్పాట్లు

### (రామ కిష్టయ్య సంగన భట్ల)

**ధర్మపురి అక్టోబర్ 19 (ప్రజామంటలు):** శాసన సభ ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో స్ట్రాంగ్ రూం లను ఎన్నికల కమీషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారిణి, కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. ఎన్నికల ఏర్పాట్లలో భాగంగా గురువారం ధర్మపురి నియోజక వర్గము నకు సంబంధించి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేస్తున్న స్ట్రాంగ్ రూం, జగిత్యాల నియోజక వర్గము నకు సంబంధించిన వి.ఆర్.కే. కళాశాలలో ప్రతిపాదిత ఓట్ల లెక్కింపు కేంద్రం, మినీ స్టేడియంలో ఏర్పాటు చేస్తున్న స్ట్రాంగ్ రూం, ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. ఆయా స్ట్రాంగ్ రూంలలో అవసరమైన పనులు చేపట్టాలని, స్ట్రాంగ్ రూం ల ముందు సిసి కెమెరాలు, విద్యుత్ లైట్స్, తదితర ఏర్పాట్లు చేపట్టాలని తెలిపారు. అవసరమైన బారికేడింగ్ చేయించాలని అన్నారు. స్ట్రాంగ్ రూం లకు అవసరమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ



కార్యక్రమంలో ఎస్పీ సన్ ప్రీత్ సింగ్, అదనపు కలెక్టర్లు బి.ఎస్. లత, దివాకర, ఆర్డీవోలు నరసింహ మూర్తి, రాజేశ్వర్, పోలీసు, రెవిన్యూ, పంచాయతీ రాజ్, రోడ్లు భవనాల శాఖ ఇంజనీర్లు, మునిసిపల్ కమిషనర్ లు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# స్కందమాతగా అమ్మవారి దర్శనం





### (రామ కిష్టయ్య సంగన భట్ల)

**ధర్మపురి అక్టోబర్ 19 (ప్రజామంటలు):** ధర్మపురి క్షేత్రస్థ శ్రీ రామలింగేశ్వర ఆలయంలో నిర్వహిస్తున్న శరన్నవరాత్రి ఉత్సవ వేడుకలలో భాగంగా పంచమ దినాన గురు వారం శ్రీ శారదామాత స్కందమాత రూపధారిణియై ప్రత్యేక పూజలు అందుకున్నది. దుర్గామాత పంచమ స్వరూపం స్కందమాతగా ప్రసిద్ధి గాంచింది. స్కంద భగవానుడు కుమార, కార్తికేయ నామాలతో వ్యవహరింప బడతాడు. దేవాసుర సంగ్రామంలో ఈయన దేవ సేనాధిపతిగా నిలిచాడు. మయూర వాహనుడైన స్కంద భగవానుడు పురాణాలలో శక్తి ధరుడనీ, కుమారుడనీ పిలవ బడతాడు. స్కంద దేవుని జనని కావడం వల్లనే దుర్గామాత పంచమ స్వరూపం స్కంద మాతగా ఖ్యాతి నంది, ఉపాసించ బడుతుంది. ఈ నాడు పంచమ దినాన సాధకుని మనస్సు 'విశుద్ధ చక్రం'లో లయమై ఉంటుంది. స్కందదేవుడు బాల రూపంలో తల్లి ఒడిలో ఆసీనుడై ఉంటాడు. స్కందమాతృ స్వరూపిణికి చతుర్భుజాలుండి, ఈమె దక్షిణంగా ఉన్న పైకి లేచిన చేతిలో స్కంద బాలుడిని ఒడిలో కూర్చోబెట్టుకుని, ఎత్తుకుని ఉంటుంది. పైన ఉన్న కింది చేయి వర ముద్రలో ఉంటుంది. రెండు చేతుల్లో పద్మాలు, సంపూర్ణంగా శుభ్రవర్ణంలో రాజిల్లే తల్లి కమాలాసనంపై విరాజమానమై ఉంటుంది. అందుకే పద్మాసనా దేవి యని పిలువ బడుతుంది. నవరాత్రులలో పంచమ దినానికి ప్రత్యేకత ఉంది. పంచమిన సాధకుని విశుద్ధ మనస్సు చక్రంలో లయమై ఉండి, మనసు విశుద్ధ చైతన్యం వైపు పురోగమిస్తూ ఉంటుంది సాధకుని మనస్సు సమస్త, సాంసారిక లౌకిక మాయిక బంధనాల స్కంద మాతృ రూపంలో పరిపూర్ణమై ఉంటాయి. స్కందమాత ఉపాసన వల్ల సాధకుని కోరికెల్లా తీరుతాయి. పరమ శాంతి, సుఖా అనుభవం కలిగి, మోక్ష ద్వారాలు తెరుచు కుంటాయి.

### స్కంద మాతృమూర్తికి ప్రత్యేక పూజలు:

శుక్రవారం శారదా దేవి మందిరాన వేద పండితులు, ఋత్వికులచే మహా సంకల్పము, పృథ్వీ, కలశ, గణపతి పూజ, స్వస్తిః పుణ్యాహ వాచనము, ఋత్విక్ వరణం, అఖండ దీప స్థాపన, నవగ్రహ, వాస్తు, క్షేత్ర పాలక, యోగిని, అంకురా రోపణ, మాతృక, సర్వతోభద్ర మండల పూజలతో ప్రధాన కలశ స్థాపనలు జరిగినవి. ఇందులో భాగంగా సప్తశతీ పారాయణము, అమ్మ వారికి 'చతుషష్టి పూజ, శ్రీ చక్రమునకు కుంకుమార్చన, హారతి, మంత్ర పుష్పము, తీర్థప్రసాద వితరణలు జరిగినవి. కన్యకా సువాసిని పూజలు జరిగినవి. ఈ రోజు అమ్మ వారు "స్కందమాత రూపములలో పసుపు రంగు చీరలో మల్లెపూలు, బిల్వపత్రి దండలు దరించి భక్తులకు దర్శనం ఇచ్చినది. దేవస్థానం ఇఓ శ్రీనివాస్ మార్గదర్శకత్వంలో, పునరుద్ధరణ కమిటీ చైర్మన్ ఇందారపు రామయ్య, కమిటీ సభ్యులు శ్రీమతి గందె పద్మ శ్రీనివాస్, అక్కెనపెల్లి సురేందర్, చుక్క రవి, ఇనుగంటి రామా వెంకటేశ్వర్ రావు, గునిశెట్టి రవీందర్, వేముల నరేష్, పర్యవేక్షణలో, వేదపారాయణ దారులు బొజ్జ రమేష్ శర్మ, సిహెచ్. ముత్యాల శర్మ, పాలెపు ప్రవీణ్ శర్మ, ఉపప్రధాన అర్చకులు నేరళ్ళ శ్రీనివాసా చార్యులు, ముఖ్య అర్చకులు నంబి శ్రీనివాసాచార్యులు, అర్చకులు ద్యావళ్ళ విశ్వనాథ శర్మ, బొజ్జ సంతోష్ కుమార్, బొజ్జ సంపత్ కుమార్, బొజ్జ రాజ గోపాల్ శర్మ, ఋత్వికులు నంబి అరుణ్ కుమార్, పాలెపు సందీప్ శర్మ, ద్యావళ్ళ సాయి, అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు. సాయంత్రము 6.00 గం.లకు శ్రీ వేంకటేశ్వరస్వామి వార్ల ఊరేగింపు సేవ "అశ్వ వాహనం"పై పుర వీధుల గుండా నిర్వహించారు. అలాగే శ్రీనర్మదేశ్వర మందిరంలో ప్రతిష్ఠిత దుర్గామాతకు వేదవిదులు ఆధ్వర్యంలో, చండీ పారాయణం, చతుషష్టి పూజలు నిర్వహించగా, అశేష భక్తజనం పాల్గొన్నారు. టిటిడి కల్యాణ మండపంలో పూజలు గావించారు. దుర్గ గాయత్రి దేవాలయం, తిమ్మాపూర్ లో ప్రతిష్ఠిత దుర్గాదేవికి ప్రత్యేక పూజలు గావించారు.

## సమాజ సేవతోనే గుర్తింపు

### పొట్లకాయల వెంకటేశ్వర్లు జన్మదిన వేడుకలు



**సికింద్రాబాద్ అక్టోబర్ 19 (ప్రజామంటలు):** సమాజ సేవతోనే నలుగురిలో గుర్తింపు వస్తుందని, పరులకు చేసిన సేవలో ఉన్నంత తృప్తి మరేదాంట్లో ఉండదని పలువురు వక్తులు పేర్కొన్నారు. గురువారం ఆలిండియా ముదిరాజ్ సమాజ్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పొట్లకాయల వెంకటేశ్వర్లు జన్మదిన వేడుకలు నిజాంపేట లోని పాండురంగ ఆర్కే అపార్ట్ మెంట్ లో ఘనంగా జరిగాయి. ఈసందర్భంగా పలువురు ముదిరాజ్ నాయకులు, అపార్ట్ మెంట్ వాసులు వెంకటేశ్వర్లకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. కేకును కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో పద్మావతి, సాయి ప్రియ, వైష్ణవి, సంయుక్త, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

## డబ్బు, మద్యం ప్రవాహాన్ని అరికట్టండి

### ఎన్నికల నిర్వహణపై ఈసీ నిక్కచ్చిగా వ్యవహరించాలి

### కేంద్ర ఎన్నికల సంఘానికి సుప్రీం న్యాయవాదుల ఫిర్యాదు

**హైదరాబాద్,అక్టోబర్19 :** తెలంగాణ ఎన్నికల నిర్వహణపై కేంద్ర ఎన్నికల సంఘానికి సుప్రీంకోర్టు న్యాయవాదులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సుప్రీంకోర్టు న్యాయవాది జగన్ మాట్లాడుతూ.. తెలంగాణ ఎన్నికలకు సర్వం సిద్ధం అవుతున్న వేళ, కొన్ని విషయాల్లో కేంద్ర ఎన్నికల సంఘం నిక్కచ్చిగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేయడం జరిగింది అని ఆయన తెలిపారు. ముఖ్యంగా 2018లో పోటీ చేసిన అభ్యర్థుల ఆధాయాలు, ఈ ఐదేళ్లలో విపరీతంగా పెరిగి పోయాయని పేర్కొన్నారు. గత అఫిడవిట్, తాజాగా సమర్పించే అఫిడవిట్లను పోల్చి చూడాలి అని చెప్పామని ఆయన వెల్లడించారు. ఈ ఐదేళ్లలో ఆదాయం ఏ విధంగా పెరిగింది.. అక్రమ పద్ధతిలోనే, సరైన మార్గంలోనా అనే విషయాన్ని ముందే పరిశీలించాలి అని సుప్రీంకోర్టు లాయర్ జగన్ అన్నారు. చాలా మంది అభ్యర్థులు ఎన్నికల నియమావళి సరిగ్గా ఫాలో కావడం లేదు.. పైగా డబ్బులు, మద్యం పంచడం తెలంగాణలో నార్మల్ అయింది.. ఎన్నికలను ప్రహాసంగా మారుస్తున్నారు అని ఆయన ఆరోపించారు. దయచేసి డబ్బు, మద్యం ప్రవాహాన్ని అరికట్టి ఓటర్లను ప్రభావితం చేయకుండా చూడాల్సిన బాధ్యత ఎన్నికల కమిషన్ దే.. ప్రస్తుత సమయంలో ఎన్నికల అధికారుల నిఘా చాలా కీలకం.. కేంద్ర ఎన్నికల సంఘానికి ఇచ్చిన ఫిర్యాదులోని అంశాలు.. ఓట్ల కోసం ప్రకట నలు చేసే పత్రికలు, టీవీల్లోనే క్రిమినల్ కేసులపై కూడా ప్రకటనలు ఇవ్వాలి అని సుప్రీంకోర్టు న్యాయవాది జగన్ డిమాండ్ చేశారు.

prajamantalau daily pages (20-10)_times of varha main (13-2).qxd 10/20/2023 5:18 AM Page 7



# కాంగ్రెస్‌ను నమ్మితే మళ్లీ కరెంట్ కోతలు

**పాతపద్ధతిలోనే పంటలు ఎండబెట్టాల్సిందే**

**కాలిన ట్రాన్స్‌ఫార్మర్లు దర్శనమిస్తాయి : విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్ రెడ్డి హెచ్చరిక**



**సూర్యాపేట,అక్టోబర్19 :** కాంగ్రెస్ వస్తే కరెంట్ కష్టాలు ముమ్మాటికీ నిజం అవుతాయని, మళ్లీ కోతలు, వాతలు తప్పవని విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్ రెడ్డి హెచ్చరించారు. కాంగ్రెస్ మాటలు నమ్మితే నట్టేల మునగాల్సిందేనని హెచ్చరించారు. కల్లబొల్లి కబుర్లు చెప్తున్న కాంగ్రెస్‌ను నమ్మి ఓట్లేస్తే, వాళ్లు అధికారంలోని రాగానే కరెంటుపైనే పడతారని హెచ్చ రించారు. వ్యవసాయానికి మూడు గంటలే కరెంటు సరిపోతుందని కాంగ్రెస్ రాష్ట్ర నేతల మాటలే ఇందుకు ఉదాహరణ అన్నారు. అభివృద్ధిని ముందుకు తఈసుకుని వెళ్లే సత్తా ఉన్న నాయకుడు కెసిఆర్ మాత్రమేనని అన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ వ్యాఖ్యల్లో నిజం లేదన్నారు. దొరలంటూ హేళన చేయడం ఆయనకే చెల్లిందన్నారు. వాళ్లని నమ్మితే అధికారం కోసం కొట్టుకోవడం నిజం చేస్తారని అన్నారు. తెలంగాణ ప్రజలను ముంచిందెవరో ప్రజలు గమనించాలని విజ్ఞప్తి చేశారు. 50 ఏండ్లు మనల్ని రాచి రంపాన పెట్టిందెవరో.. న్యాయం కోసం పోరాటం చేస్తే తెలంగాణ బిడ్డలను కాల్చి చంపిందెవరో గుర్తుకు తెచ్చుకోవాలని సూచించారు. మళ్లీ అదే పార్టీకి ఓటేస్తే కరెంట్ బంద్ అవుతుందని, పరిశ్రమలు మూసివేసుకొనే పరిస్థితి వస్తుందని చెప్పారు. రాష్ట్రం మళ్లీ విపక్షాల చేతిలో పడితే కరెంట్ కోతల బాధలు తప్పవు.. పరిశ్రమలు బంద్ అవుతాయి. అన్ని ప్రాంతాల ప్రజలు ఇబ్బందులు పడతారని, కావున అంతా ఆలోచన చేసి బీఆర్ఎస్ పార్టీని మరోమారు ఆదరించాలని కోరారు. ఎన్నికల సమయంలో ఆపద మొక్కులు మొక్కేవాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రాంతంలో కరెంట్ ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోయి రైతులు ఏడ్చినా నాటి కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోలేదని మంత్రి విమర్శించారు. ఆనాడు పంట వేస్తే సగం పొలం ఎండిపోయేదని, మోటార్లు రెండుమూడు సార్లు కాలిపోయేవని గుర్తు చేశారు. ఈ రోజు కాళేశ్వరం ప్రాజెక్ట్ పూర్తిచేసుకున్నందున సాగునీటికి ఢోకా లేకుండా పోయిందని అన్నారు.. కెసిఆర్ ప్రాణాలకు తెగించి తెలంగాణ కోసం పోరాటం చేస్తుంటే దిక్కులేని స్థితిలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మంత్రులు, పదవుల కోసం నోరుమూసుకున్నారు. ఉమ్మడి ఎపిలో మనకు మంచినీళ్లు, కరెంటు లేని పరిస్థితులు కల్పిస్తే ఎన్నో ఇబ్బందులు పడ్డాం. ప్రజలు వలస పోయి బతకాల్సి వచ్చింది. పాలమూరు వంటి జిల్లాలు సగానికి సగం ఖాళీ అయ్యి బొంబాయి వంటి ప్రాంతానికి పోయి బతికారు. అసెంబ్లీలో నాటి సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డి తెలంగాణకు ఒక్క రూపాయి కూడా ఇవ్వను ఏం చేసుకుంటారో చేసుకోండి అని అహంకారానికి పరాకాష్టగా మాట్లాడినా ఒక్క కాంగ్రెస్ ఎమ్మెల్యే కూడా అట్లెట్ల అంటావని ప్రశ్నించలేదు. అలాంటి వారికి అధికారం అప్పగించకుండా జాగ్రత్త పడాలని అన్నారు.

# కేఎల్ రాహుల్ సూపర్ క్యాచ్



పూణేలో ఇండియా-బంగ్లాదేశ్ మధ్య మ్యాచ్ జరుగుతుంది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ ఎంచుకున్న బంగ్లా.. ఇండియాను ఫీల్డింగ్ కు ఆహ్వానించింది. ఈ క్రమంలో టీమిండియా వికెట్ కీపర్ కేఎల్ రాహుల్ ఓ స్టన్నింగ్ క్యాచ్ పట్టి అందరినీ ఆశ్చర్యపరిచాడు. ఫాస్ట్ బౌలర్ మహ్మద్ సిరాజ్ వేసిన బంతికి వికెట్ కీపర్ ఈ అద్భుత క్యాచ్ పట్టాడు. సిరాజ్ 24వ ఓవర్ తొలి బంతిని క్రాస్ సీమ్ నుండి లెగ్ సైడ్ వైపు వేశాడు. దానిని బంగ్లాదేశ్ బ్యాట్స్‌మెన్ మెహదీ హసన్ ఫ్లిక్ చేయడానికి ప్రయత్నించాడు. కానీ బంతి బ్యాట్ అంచుని తీసుకొని తిరిగి కీపర్ వైపు వెళ్లింది. బంతి రాహుల్ రేంజ్ కు దూరంగా ఉన్నప్పటికీ.. ఎడమవైపు లాంగ్ డైవ్ చేస్తూ క్యాచ్ పట్టాడు. రాహుల్ పట్టుకున్న ఈ క్యాచ్ వీడియోను ఐసీసీ షేర్ చేసింది. "కేఎల్ రాహుల్, యూ బ్యూటీ" అనే క్యాప్షన్‌తో వీడియో షేర్ చేసింది. అంతే కాకుండా.. వీడియో పై కూడా 'మీరు ఏమి పట్టుకున్నారు!' అని క్యాప్షన్ ఇచ్చారు. ఇదిలా ఉంటే.. మూడు హ్యాట్రిక్ విజయాలతో మంచి జోష్ మీదున్న రోహిత్ సేన.. నాలుగో విజయాన్ని నమోదు చేయాలని చూస్తోంది. ఈరోజు బంగ్లాదేశ్‌ను ఓడించి విజయం సాధించాలని టీమిండియా భావిస్తోంది. చెన్నైలో జరిగిన తొలి మ్యాచ్‌లో ఆస్ట్రేలియాపై 6 వికెట్ల తేడాతో, ఢిల్లీలో జరిగిన రెండో మ్యాచ్‌లో ఆఫ్ఘనిస్థాన్‌పై 8 వికెట్ల తేడాతో, అహ్మదాబాద్‌లో జరిగిన మూడో మ్యాచ్‌లో పాకిస్థాన్‌పై 7 వికెట్ల తేడాతో భారత్ విజయం సాధించింది. మూడు మ్యాచ్‌ల్లోనూ పరుగుల ఛేజింగ్‌లో విజయం సాధించిన భారత జట్టు.. బంగ్లాదేశ్‌పై కూడా ఛేజింగ్‌కు దిగనుంది.

# టీమిండియా టార్గెట్ 257



**256 పరుగుల వద్ద ముగిసిన బంగ్లా ఇన్నింగ్స్**

2023 ప్రపంచకప్‌లో భారత్-బంగ్లాదేశ్ మ్యాచ్ పూణెలోని మహారాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ స్టేడియంలో జరుగుతోంది. టాస్ గెలిచిన బంగ్లాదేశ్ ముందుగా బ్యాటింగ్ ఎంచుకుని, నిర్ణీత 50 ఓవర్లలో 256 పరుగులు చేసింది. దీంతో రోహిత్ సేనకు 257 పరుగుల టార్గెట్‌ను అందించింది. బంగ్లా బ్యాటర్లలో తన్జీద్ హసన్ 51, లిటన్ దాస్ 66 పరుగులతో ఆకట్టుకోగా, చివర్లో వచ్చిన మహ్మదుల్లా 46 పరుగులతో స్కోర్‌ను 250 దాటించడంలో సహాయపడ్డాడు. ఇక భారత బౌలర్లలో సిరాజ్, జడేజా తలో 2 వికెట్లు పడగొట్టగా.. బుమ్రా, శార్దూల్, కుల్దీప్ తలో వికెట్ పడగొట్టారు. 2023 వన్డే ప్రపంచకప్‌లో బంగ్లాదేశ్‌తో భారత్ ఈరోజు గురువారం, అక్టోబర్ 19న తలపడుతోంది. పూణెలోని మహారాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ స్టేడియంలో ఈ మ్యాచ్ జరుగుతోంది. టాస్ గెలిచిన బంగ్లాదేశ్ కెప్టెన్ తొలుత బ్యాటింగ్ ఎంచుకున్నాడు. దీంతో టీమిండియా ముందుగా బౌలింగ్ చేయనుంది. ఈరోజు జరిగే మ్యాచ్‌లో గెలవడం ద్వారా టీమ్ ఇండియా వరుసగా నాలుగో మ్యాచ్‌లో విజయం సాధించడంతోపాటు న్యూజిలాండ్‌ను కూడా అధిగమించి పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి చేరుకునే అవకాశం ఉంది. ఈరోజు టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ సెంచరీ చేస్తే.. వన్డే ప్రపంచకప్‌లో బంగ్లాదేశ్‌పై అతనికిది వరుసగా మూడో సెంచరీ అవుతుంది. రోహిత్ ఇంతకుముందు 2015 (మెల్‌బోర్న్)లో 137 పరుగులు, 2019 (బర్మింగ్‌హామ్)లో 104 పరుగులు చేశాడు. ఈ ప్రపంచకప్‌లో ఇరు జట్లకు ఇది నాలుగో మ్యాచ్. తొలి మూడు మ్యాచ్‌ల్లో భారత్ విజయం సాధించింది. భారత జట్టు తొలి మ్యాచ్‌లో ఆస్ట్రేలియాపై, రెండో మ్యాచ్‌లో ఆఫ్ఘనిస్థాన్‌పై, మూడో మ్యాచ్‌లో పాకిస్థాన్‌పై విజయం సాధించింది. ప్రస్తుతం రోహిత్ సేన ఖాతాలో 6 పాయింట్లతో పాయింట్ల పట్టికలో రెండో స్థానంలో ఉంది.మరోవైపు బంగ్లాదేశ్ మూడు మ్యాచ్‌ల్లో ఒక మ్యాచ్ మాత్రమే గెలిచింది. 2 మ్యాచ్‌ల్లో ఓడిపోయింది. ఆ జట్టు తన తొలి మ్యాచ్‌లో ఆఫ్ఘనిస్థాన్‌ను ఓడించింది. కాగా, ఇంగ్లండ్, న్యూజిలాండ్‌లపై బంగ్లా ఓడిపోయింది. ఓవరాల్ హెడ్-టు-హెడ్ గురించి మాట్లాడితే, భారత్, బంగ్లాదేశ్ మధ్య ఇప్పటివరకు మొత్తం 40 వన్డేలు జరిగాయి. భారత్ 31, బంగ్లాదేశ్ 8 గెలిచాయి. ఒక మ్యాచ్ అసంపూర్తిగా మిగిలిపోయింది.

భారత్: చివరి 5లో 4 గెలిచింది. కాగా ఒకదానిలో ఓటమి చవిచూసింది.

బంగ్లాదేశ్: గత 5 మ్యాచ్‌ల్లో 4 ఓడిన ఆ జట్టు ఒక్కటి మాత్రమే గెలిచింది.





ఇరు జట్లు:

బంగ్లాదేశ్ (ప్లేయింగ్ : లిట్టన్ దాస్, తాంజిద్ హసన్, నజ్ముల్ హొస్సేన్ శాంటో(కెప్టెన్), మెహిదీ హసన్ మిరాజ్, తౌహిద్ హృదయ్, ముష్ఫికర్ రహీమ్(కీపర్), మహ్మదుల్లా, నసుమ్ అహ్మద్, హసన్ మహమూద్, ముస్తాఫిజుర్ రహ్మాన్, షోరీఫుల్ ఇస్లాం.

భారత్ (ప్లేయింగ్ : రోహిత్ శర్మ(కెప్టెన్), శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లీ, శ్రేయాస్ అయ్యర్, కేఎల్ రాహుల్(కీపర్), హార్దిక్ పాండ్యా, రవీంద్ర జడేజా, శార్దూల్ ఠాకూర్, కుల్దీప్ యాదవ్, జస్ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్.

## ఢిల్లీ పోలీసులకు సుప్రీం నోటీసులు

**న్యూఢిల్లీ,అక్టోబర్19 :** ఢిల్లీ పోలీసులకు గురువారం సర్వోన్నత న్యాయస్థానం నోటీసులు జారీ చేసింది. ఉపా కేసులో అరెస్టయిన న్యూస్‌క్లిక్ వ్యవస్థాపకుడు ప్రబీర్ పుర్కాయస్థ, హెచ్ఆర్ హెడ్ అమిత్ చక్రవర్తి దాఖలు చేసిన పిటిషన్ విచారణ జరిపింది. ఈ సందర్భంగా పోలీసులకు నోటీసులు జారీ చేస్తూ విచారణను ఈ నెల 30వ తేదీకి వాయిదా వేసింది. పురకాయస్థ, అమిత్ చక్రవర్తి తరపు సీనియర్ న్యాయవాదులు కపిల్ సిబల్, దేవదత్ కామత్ సుప్రీంకోర్టుల పిటిషన్ దాఖలు చేశారు. ఇద్దరు జైలులో ఉన్నారని, సత్వరమే పిటిషన్‌పై విచారణ జరపాలని సుప్రీంకోర్టును కోరారు. పిటిషన్ జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా ధర్మాసనం విచారణ జరిపింది. ఈ నెల 30లోగా సమాధానం ఇవ్వాలని సుప్రీంకోర్టు పోలీసులకు జారీ నోటీసుల్లో ఆదేశించింది. కోర్టు ఇంతకుముందు కేసును 16న విచారించేందుకు అంగీకరించింది. ఢిల్లీ స్పెషల్ బ్రాంచ్ నమోదు చేసిన ఉపా కేసులో అరెస్ట్, రిమాండ్ సవాల్ చేస్తూ ఇద్దరు దాఖలు చేసిన పిటిషన్లను ఢిల్లీ హైకోర్టు తిరస్కరించింది. దీంతో ఇద్దరు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. న్యూస్‌క్లిక్ ఓ డిజిటల్ మీడియా ప్లాట్‌ఫారమ్. విదేశీ నిధుల నిధుల వ్యవహారంలో కేసు నమోదైన విషయం తెలిసిందే.

## ఇజ్రాయెల్-పాలస్తీనా యుద్ధంపై మోడీ తీరు ఆక్షేపణీయం

**న్యూఢిల్లీ,అక్టోబర్19 :** ఇజ్రాయెల్-పాలస్తీనా యుద్ధంపై ప్రభుత్వ తీరు పట్ల ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. గాజా ఆస్పత్రిపై దాడిలో పెద్దసంఖ్యలో ప్రజలు ప్రాణాలు కోల్పోవడం పట్ల ప్రధాని నరేంద్ర మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మరుసటి రోజు కాంగ్రెస్ సీనియర్ నేత కీలక వ్యాఖ్యలు చేశారు. ఇజ్రాయెల్-హమాస్ వార్‌పై కేంద్ర ప్రభుత్వం వైఖరి సరైంది కాదని, ఇది తీవ్రంగా నిరుత్సాహపరిచేలా ఉందని వ్యాఖ్యానించారు. ప్రతిదాడుల్లో మహిళలు, చిన్నారులు చిక్కుకుని నిస్తేజంగా మారితే దీనికి వ్యతిరేకంగా భారత్ తీవ్ర వైఖరి తీసుకోకుండా ఉండటం సరైంది కాదని అన్నారు. ఇజ్రాయెల్-పాలస్తీనా వ్యవహారంలో భారత ప్రభుత్వ వైఖరి నిరుత్సాహపరిచేలా ఉందని ఆక్షేపించారు. ఈ అంశంపై భారత్ వైఖరి తొలి నుంచీ భిన్నంగానే ఉందని అన్నారు. ఇజ్రాయెల్-హమాస్ యుద్ధంలో పౌరుల మరణాలు ఆందోళన రేకెత్తిస్తున్నాయని, దీనికి పాల్పడిన వారిని బాధ్యులను చేయాలని ప్రధాని మోదీ పేర్కొన్నారు. కాగా, భారత్ పాలస్తీనా వాదానికి మద్దతిస్తుందని, వారి హక్కుల కోసం వారి పక్షాన నిలిచిందని వేణుగోపాల్ గుర్తుచేశారు. భారత్ వైఖరి ప్రస్తుత యుద్ధానికి తెరదించే స్థాయిలో లేదని అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇజ్రాయెల్-పాలస్తీనా వ్యవహారంపై గతంలో మాదిరి భారత్ హుందాగా వ్యవహరించాలని అన్నారు. ఇజ్రాయెల్, పాలస్తీనా విధిగా అంతర్జాతీయ మానవతా చట్టాలకు కట్టుబడి ఉండాలని కేసీ వేణుగోపాల్ పేర్కొన్నారు.

## అమ్మాయిలు తమ లైంగిక కోరికలను నియంత్రించుకోవాలి : కల్‌కత్తా హైకోర్టు

**కోల్‌కతా,అక్టోబర్19 :** రెండు నిమిషాల సుఖానికి ప్రాధాన్యం ఇవ్వడం కన్నా.. కౌమారదశలో ఉన్న అమ్మాయిలు తమ లైంగిక కోరికలను నియంత్రించుకోవాలని కల్‌కత్తా హైకోర్టు తెలిపింది. కౌమారదశలో ఉన్న అబ్బాయిలు కూడా అమ్మాయిలు, మహిళల పట్ల హుందాగా వ్యవహరించాలని, వారి శరీర సౌష్టవాన్ని గౌరవించాలని హైకోర్టు అభిప్రాయపడింది. మైనర్ అమ్మాయిని రేప్ చేసిన కేసులో ఓ యువకుడిని నిర్దోషిగా ప్రకటిస్తూ ధర్మాసనం ఈ తీర్పును ఇచ్చింది. జస్టిస్ చిట్టా రంజన్ దాస్, పార్థసారథి సేన్‌లతో కూడిన ధర్మాసనం ఈ తీర్పును వెలువరించింది. 16 ఏళ్లు దాటిన అమ్మాయిలు, అబ్బాయిలు ఒకవేళ ఇష్టపూర్వకంగా లైంగిక చర్యలో పాల్గొంటే ఆ కేసులను నేరరహితం చేయాలని కోర్టు తెలిపింది. యవ్వన దశలో లైంగిక సంబంధాల ద్వారా కలిగే న్యాయపరమైన చిక్కులపై అవగాహన కల్పించేందుకు సమగ్రమైన లైంగిక విద్యను అందించాలని కోర్టు అభిప్రాయపడింది. లైంగికపరమైన కోర్కెలు, వాంఛాలకు చెందిన కారణాలను కోర్టు తన తీర్పులో సవివరంగా వెల్లడించింది. లైంగిక వాంఛలు కలడానికి మన శరీరంలోని పిట్యూటరీ గ్రంధి కీలకమైందని, అది టెస్టెస్టరోన్ లాంటి లైంగిక హార్మోన్లను రిలీజ్ చేస్తుందని, ఆ గ్రంధిని అదుపులో పెట్టడం మన చేతుల్లో ఉందని, ఆ గ్రంధి ఆటో మెటిక్‌గా హార్మోన్లను రిలీజ్ చేయదు అని, చూడడం, వినడం, చదవడం వంటి చర్యలతో మనలో లైంగిక తృష్ణ కలుగుతుందని కోర్టు తెలిపింది. అంటే మన స్వంత చర్యల వల్లే మనలో కోర్కెలు కలుగుతున్నాయని, అందుకే ఆ కోర్కెలను అదుపులో పెట్టుకోవాలని కోల్‌కతా హైకోర్టు తన తీర్పులో పేర్కొన్నది. యవ్వన దశలో ఉన్న అమ్మాయిలు, అబ్బాయిలు ఎలా ఉండాలన్న సూత్రాలను కూడా కోర్టు తన తీర్పులో వెల్లడించింది.

## షమీని బెంచ్‌కే పరిమితం చేయడం కఠిన నిర్ణయం

నిజాయతీగా చెప్పాలంటే మొహ్మద్ షమీ వంటి బౌలర్‌ను పక్కన పెట్టడం అత్యంత క్లిష్టమైన నిర్ణయం అని భారత్ బౌలింగ్ కోచ్ పరాస్ మాంబ్రే అన్నాడు. ప్రతి మ్యాచ్‌కు ముందు ఆటగాళ్లతో సంప్రదింపులు జరిపే నిర్ణయాలు తీసుకొంటామన్నాడు. ప్రపంచకప్ 2023 కోసం జట్టును ఎంపిక చేసినప్పుడే ప్రతి ఒక్కరికీ స్పష్టమైన సమాచారం ఇచ్చామని, పిచ్‌ను బట్టి తుది జట్టును ఎంపిక ఉంటుందని స్పష్టం చేశామని మాంబ్రే చెప్పారు. భారత గడ్డపై జరుగుతున్న ప్రపంచకప్‌లో టీమిండియా నేడు పుణె వేదికగా బంగ్లాదేశ్‌ను ఢీకొట్టేందుకు సిద్ధమైంది. అయితే తుది జట్టు ఎంపికపై మాత్రం ఇంకా సందిగ్ధత కొనసాగుతూనే ఉంది. ఈ నేపథ్యంలో భారత్ బౌలింగ్ కోచ్ స్పందించాడు. భారత్, బంగ్లాదేశ్ మ్యాచ్ జరిగే పుణె పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉంటుంది. దీంతో టీమిండియా బౌలింగ్ విభాగంలో ఎవరిని ఎంపిక చేసుకోవాలనే విషయంలో మేనేజ్మెంట్ తర్జనభర్జనలు పడుతోంది. శార్దూల్ ఠాకూర్ బదులుగా సీనియర్ పేసర్ మొహ్మద్ షమీని జట్టులోకి తీసుకోవాలనే డిమాండ్స్ సోషల్ మీడియాలో వచ్చాయి. ప్రపంచస్థాయి బౌలర్ షమీని గత మూడు మ్యాచుల్లోనూ బెంచ్‌కే పరిమితం చేయడంపై మాజీలు సహా ఫాన్స్ మండిపడుతున్నారు. ఈ నేపథ్యంలో భారత్ బౌలింగ్ కోచ్ పరాస్ మాంబ్రే వివరణ ఇచ్చాడు. "మొహ్మద్ షమీ వంటి బౌలర్‌ను పక్కన పెట్టడం క్లిష్టమైన నిర్ణయం. అయితే ప్రతి మ్యాచ్‌కు ముందు ఆటగాళ్లతో చర్చించాకే నిర్ణయాలు తీసుకుంటాం. ప్రపంచకప్ 2023 కోసం జట్టును ఎంపిక చేసినప్పుడే ప్రతి ఒక్కరికీ ఓ విషయం చెప్పాం. పిచ్‌ను బట్టి తుది జట్టును ఎంపిక చేసుకుంటామని క్లియర్ మెసేజ్ ఇచ్చాం. ఆర్ అశ్విన్ తొలి మ్యాచ్‌లో ఆడి.. తర్వాత రెండు మ్యాచులకూ జట్టులో లేదు. అలాంటి నిర్ణయం ఎందుకు తీసుకున్నామనేది అతడికి వివరించాం. కొన్నిసార్లు కొందరు స్టార్ ఆటగాళ్లకు కూడా తుది జట్టులో స్థానం దక్కకపోవచ్చు. మరికొన్నిసార్లు ప్రత్యామ్నాయ ఆటగాళ్లకు ఆడే అవకాశం రావచ్చు' అని పరాస్ మాంబ్రే తెలిపాడు. జస్ప్రీత్ బుమ్రా జట్టులోకి రావడంతో బౌలింగ్ విభాగం పటిష్ఠంగా మారింది. ప్రపంచంలోనే అత్యున్నత స్థాయి బౌలర్ల జాబితాలో అతడు ముందుంటాడు. మిడిల్ ఓవర్లలోనూ పరుగులను నియంత్రించి.. వికెట్లు తీయగలడు. ప్రపంచకప్‌కు ముందే పక్కాగా ప్రణాళికలు సిద్ధం చేసుకున్నాం. ఏ జట్టును తేలిగ్గా తీసుకోము. తొమ్మిది జట్లతో తొమ్మిది వేదికలపై ఆడుతున్న ఏకైక జట్టు భారత్. ప్రతి మ్యాచ్‌లోనూ సవాళ్లను ఎదుర్కోవాల్సి ఉంటుంది. పూర్తిస్థాయిలో సన్నద్ధంగా ఉన్నాం. బంగ్లాదేశ్ లేదా నెదర్లాండ్స్.. ఏ జట్టైనా గేమ్ ప్లాన్ ఒకేలా ఉంటుంది' అని భారత్ బౌలింగ్ కోచ్ చెప్పాడు.

## అస్సలు స్లెడ్జింగ్ చేయను: ముష్ఫికర్ రహీమ్

టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లిని తాను ఎప్పుడూ స్లెడ్జింగ్ చేయను అని బంగ్లాదేశ్ వికెట్ కీపర్ ముష్ఫికర్ రహీమ్ తెలిపాడు. స్లెడ్జింగ్ కోహ్లీలో మరింత ఉత్సాహాన్ని కలిగిస్తుందని, అప్పుడు విరాట్ ఇంకా దూకుడుగా ఆడతాడన్నాడు. స్లెడ్జింగ్ చేయకుండా వీలైనంత త్వరగా అతడిని వదిలించుకోవాలని తమ బౌలర్లకు చెప్తానని రహీమ్ చెప్పాడు. వన్డే ప్రపంచకప్ 2023లో భాగంగా గురువారం మధ్యాహ్నం భారత్, బంగ్లాదేశ్ జట్లు తలపడనున్నాయి. ఈ మ్యాచ్‌కు ముందు నిర్వహించిన మీడియా సమావేశంలో బంగ్లాదేశ్ కీపర్ ముష్ఫికర్ రహీమ్ పలు విషయాలపై స్పందించాడు. టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లిని స్లెడ్జ్ చేస్తారా? అని అడిగిన ప్రశ్నకు 'అమ్మో అక్కడుంది కింగ్ కోహ్లీ.. నేనెప్పుడూ అతడిని స్లెడ్జ్ చేయను' అని ముష్ఫికర్ రహీమ్ తెలిపాడు. అందుకు గల కారణాన్ని కూడా బంగ్లాదేశ్ వికెట్ కీపర్ వెల్లడించాడు. 'ప్రపంచ క్రికెట్‌లో కొంతమంది బ్యాటర్లు స్లెడ్జింగ్‌ను బాగా ఇష్టపడతారు.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL 2021/81092, PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com